సూర్య 18వ వసంతంలోకి ...

visit us @ http://epaper.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

ఆదివారం | 14 సెప్టెంబర్ 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 324

| పేజీలు 8+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం భాద్రపదం మాసం సప్తమి ఉ.8.53 వరకు, రోహిణి మ.1.16 వరకు, వర్జ్యం ఉ.7.18 నుంచి 8.02 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.28 నుంచి 5.17 వరకు

## నేనున్నా మీకోసం

**ధైర్య సాహసాలకు నిలయం మణిపూర్ : మోడీ**

- మణిపూర్ ప్రజలకు ప్రధాని మోడీ భరోసా
- 2 ఏళ్ల తర్వాత మణిపూర్‌లో ప్రధాని పర్యటన
- శాంతితో అభివృద్ధి సాధ్యం మవుతుందన్న ప్రధాని
- రూ.7 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు
- దేశంతో అనుసంధానం చేసే ప్రాజెక్టులు చేపడుతున్నామని ఉద్ఘాటన



6 లో



మణిపూర్ పేరులోనే మణి ఉందని అది దేశానికే మణి వంటిదని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారుధైర్యం, ధైర్యసాహసాలకు మణిపూర్ నిలయం అని ప్రధాని మోడీ అన్నారు. రెండు జాతుల మధ్య జరిగిన హింస తర్వాత రెండేళ్లకు మణిపూర్‌లో ప్రధాని మోడీ అడుగుపెట్టారు. ఉదయం ఇంఫాల్‌కు చేరుకున్న ప్రధాని.. అక్కడ నుంచి రోడ్డుమార్గంలో చరాచంద్‌పూర్ చేరుకున్నారు. అక్కడ నిర్వాసితులతో ముచ్చటించారు. చిన్నారులతో కాలక్షేపం చేశారు. అనంతరం జరిగిన సభలో మోడీ ప్రసంగించారు.

## శాంతి భద్రతలకే ప్రాధాన్యం

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ తనకు అత్యంత ప్రాధాన్యమైన అంశ మని.... ఈ విషయంలో రాజీ అనేది లేదని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. లా అండ్ ఆర్డర్ బాగుంటేనే పెట్టుబడులు వస్తాయి. ప్రజలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వస్తాయి. రాష్ట్ర గ్రోత్ రేట్ పెరుగ ుతుంది. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇదే నా విధానం అని సీఎం అన్నారు. జిల్లాల ఎస్పీల బదిలీ నేప థ్యంలో వారితో సీఎం సమావేశం నిర్వహించారు. శాంతి భద్రతలు సహా పలు అంశాలపై ఎస్పీలకు దిశా నిర్దేశం చేశారు. కొందరు ఎస్పీలు నేరుగా సమావేశానికి హాజరు కాగా... మరికొన్ని జిల్లాల ఎస్పీలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.



- పెట్టుబడులకు అదే కీలకం
- రాజకీయ ముసుగులో నేరాలను ఉపేక్షించకండి
- వివేకా హత్య, సింగయ్య మృతి కేస్ స్టడీలుగా చూడండి
- ఇన్వెస్టిగేషన్‌లో టెక్నాలజీతో బెస్ట్ రిజల్ట్
- రియాక్ట్, రీచ్, రెస్పాండ్, రిజల్ట్ విధానం పాటించండి
- ప్రజలతో ఫ్రెండ్లీగా... అసాంఘిక శక్తులు భయపడేలా పని చేయండి
- సోషల్ మీడియా సైకోలను కట్టడి చేయండి
- జిల్లా ఎస్పీలతో సమావేశంలో సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం


వివరాలు-2లో



6 లో

## వందే భారత్‌ను మించిన "నమో భారత్"

- దేశంలో అత్యంత వేగవంతమైన రైలుగా అవతరణ
- ఢిల్లీ-మీరట్ మార్గంలో గంటకు 160 కి.మీ వేగంతో ప్రయాణం



6 లో

## ఎస్ఐఆర్ నిర్వహణపై నిర్ణయం మాదే

- సుప్రీంకోర్టులో ఈసీ కౌంటర్ అఫిడవిట్
- మా అధికార పరిధికి విఘాతం కలిగించొద్దని వినతి

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## "త్రిశూల్"తో కొత్త రక్తం

- జనసేన సరికొత్త వ్యూహం
- నీతి, నిజాయితీ, నిబద్ధత కలిగిన వారికి ప్రాధాన్యత
- మూడు అంశాల ప్రాతిపదికన వ్యూహం ఖరారు
- దసరా నుంచి శ్రీకారం



2 లో

జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయడానికి ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఈ మేరకు సీనియర్ నేతలతో చర్చించారు. పలు అంశాలపై తర్జన భర్జనలు పడిన తరువాత నిర్ణయాలు తీసుకుంటున్నారు.

## గుంటూరు సమగ్రాభివృద్ధికి దృష్టి

- కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని వెల్లడి
- గుంటూరు ప్రభుత్వ మహిళా కళాశాల అభివృద్ధికి చర్యలు
- తరగతి గదుల అవసరాన్ని గుర్తించిన మంత్రి
- కోల్ ఇండియా సహకారంతో గదుల నిర్మాణానికి ప్రయత్నం

గుంటూరులో ఉన్న ప్రతి సమస్యను గుర్తించి ఒక్కొక్కటిగా పరిష్కరించడంతోపాటు అభివృద్ధి చేస్తూ వస్తున్నామని కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. శనివారం గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే నసీర్‌తో కలిసి స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను ఆయన సందర్శించారు.



3 లో

## ఉత్తరాంధ్రకు ఆయువు పట్టు భోగాపురం

- జూన్ 2026కు నిర్మాణం పూర్తి
- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



3 లో

భోగాపురంలో నిర్మాణ దశలో ఉన్న అంతర్జాతీయ విమానాశ్రయ పనులను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శనివారం నాడు పరిశీలించారు. భోగాపురం చేరుకున్న రామ్మోహన్ నాయుడుకు జి.ఎం.ఆర్ అధికారులు క్షేత్ర స్థాయిలో జరుగుతున్న నిర్మాణ పనుల వివరాలను వివరించారు.

## అంతా ఇంతే!





ఈ రైలు ఇంజన్ కూతతో
డబుల్ ఇంజన్
సర్కార్ పక్కా సార్

## సారథ్యం యాత్రకు విశేష స్పందన

- అక్టోబర్ 2 న రాష్ట్ర వ్యాప్తంగా ఖాదీ సంతలు
- విశాఖ స్టీల్ ప్లాంట్‌పై వామపక్ష పార్టీలు దుష్ప్రచారం
- ఎన్‌డిఏ సారథ్యంలోనే పోలవరం ప్రాజెక్టు పూర్తవుతుంది
- సారథ్యం ముగింపు సభకు సర్వం సిద్ధం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్

రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల నిర్వహించిన సారథ్యం యాత్రకు విశేష స్పందన లభించిందని, ఆది వారం విశాఖలో ఈ కార్యక్రమానికి ముగింపు పలుకుతూ భారీ బహిరంగ సభ నిర్వహిస్తు న్నామని, నేటి సభకు జిల్లా పార్టీ శ్రేణులు భారీగా తరలిరానున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ స్పష్టం చేశారు. శనివారం విశాఖలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ విశాఖ రైల్వే మైదానంలో నిర్వహించే ముగింపు సభ కు బీజేపీ జాతీయ అధ్యక్షులు జె పి నడ్డా ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని వివరించారు.



2 లో

## గుంటూరులో స్ట్రాంగ్ వాటర్ డ్రైన్స్

- కేంద్ర మంత్రి పెమ్మసాని వెల్లడి
- గుంటూరులో మరో అభివృద్ధి ప్రణాళికలు
- రూ.125 కోట్ల నిధులకు ప్రతిపాదనలు
- అమృత్ పథకం పనులపై సమీక్ష
- మంత్రి నారాయణతో కలిసి పెమ్మసాని ఎమ్మెల్యేల సమావేశం



3 లో

## తురకపాలెం మరణాలపై నివేదిక ఇవ్వండి

- అధికారులకు మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశం
- 109 బ్లడ్ కల్చర్ రిపోర్టుల్లో 4 శాతం మెలియోడోసిస్ కేసులు గుర్తించామన్న అధికారులు
- రాష్ట్ర సచివాలయంలో మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష



2 లో

తురకపాలెంలో మరణాలకు దారితీసిన కారణాలపై సమగ్ర నివేదికను వారంలోగా అందజేయాలని ఉన్నతాధికారులను రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. తురకపాలెంలో సీనియర్ వైద్యుల పర్యవేక్షణ కొనసాగుతూనే ఉండాలని సూచించారు. తురకపాలెంలో నమోదైన వరుస మరణాల గురించి జిల్లా అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో విఫలం చెందారన్నారు. ఎ.ఎన్.ఎం.లు క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లే సమయంలో జ్వరపీడితులు ఎక్కువగా ఉంటే ఆ సమాచారం జిల్లా అధికారుల ద్వారా రాష్ట్ర అధికారులకు వెంటనే అందే వ్యవస్థ (సర్వైలెన్స్) ను శాఖాపరంగా పటిష్టం చేయాలన్నారు.

అత్యంత సాహసోపేతమైన చర్య ఏమిటంటే, మీరే ఆలోచించడం. బిగ్గరగా.

- కోకో చానెల్




"నేను నా మోకాళ్లపై జీవించడం కంటే నా కాళ్లపై చనిపోవడమే మేలు."

- ఎమిలియానో జపాటా



"రాష్ట్రం చట్టవిరుద్ధంగా లేదా అవినీతిగా మారినప్పుడు శాసనోల్లంఘన పవిత్ర విధిగా మారుతుంది."

- మహాత్మా గాంధీ



# శాంతి భద్రతలకు ప్రాధాన్యం

● పెట్టుబడులకు అదే కీలకం ● రాజకీయ ముసుగులో నేరాలను ఉపేక్షించకండి ● వివేకా హత్య, సింగయ్య మృతి కేస్ స్టడీలుగా చూడండి ● ఇన్వెస్టిగేషన్‌లో టెక్నాలజీతో బెస్ట్ రిజల్ట్ ● రియాక్ట్, రీచ్, రెస్పాండ్, రిజల్ట్ విధానం పాటించండి ● ప్రజలతో ఫ్రెండ్లీగా... అసాంఘిక శక్తులు భయపడేలా పని చేయండి ● సోషల్ మీడియా సైకోలను కట్టడి చేయండి ● జిల్లా ఎస్పీలతో సమావేశంలో సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ తనకు అత్యంత ప్రాధాన్యమైన అంశమని.... ఈ విషయంలో రాజీ అనేది లేదని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. లా అండ్ ఆర్డర్ బాగుంటేనే పెట్టుబడులు వస్తాయి. ప్రజలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వస్తాయి. రాష్ట్ర గ్రోత్ రేట్ పెరుగ ుతుంది. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇదే నా విధానం అని సీఎం అన్నారు. జిల్లాల ఎస్పీల బదిలీ నేపథ్యంలో వారితో సీఎం సమావేశం నిర్వహించారు. శాంతి భద్రతలు సహా పలు అంశాలపై ఎస్పీలకు దిశా నిర్దేశం చేశారు. కొందరు ఎస్పీలు నేరుగా సమావేశానికి హాజరు కాగా... మరికొన్ని జిల్లాల ఎస్పీలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ "రాజకీయ ముసుగులో నేరాలను ఉపేక్షించకండి. నేరాల తీరు మారింది. కొత్త తరహా నేరాలు... కొత్త తరహా నేరస్తులు వచ్చారు. ఈ విషయంలో పోలీసులు కూడా అప్ డేట్ కావాలి. అప్పుడే శాంతి భద్రతలను పటిష్టంగా కొనసాగించగలం." అని సీఎం అన్నారు.

**ఫ్యాక్షన్‌ను అంతం చేశాం... రౌడీయిజాన్ని రూపుమాపాం**

"అన్ని కోణాల్లో ఆలోచించి మీకు ఎస్పీలుగా అవకాశం ఇచ్చాను. బెస్ట్ ఫెర్మామెన్స్‌తో ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి. తొలిసారి సీఎం అయినప్పటి నుంచి నా ఫోకస్ లా అండ్ ఆర్డర్ మీదే ఉండేది. ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజం, మత ఘర్షణలు వంటి వాటి విషయంలో చాలా కఠినంగా ఉండేవాడిని. ఫ్యాక్షన్ అణిచివేత కోసం మా పార్టీ ప్రజా ప్రతినిధులను కూడా అరెస్టు చేసిన సందర్భాలు రాయలసీమలో ఉన్నాయి. అంత కఠినంగా ఉండడం వల్లనే నాడు ఫ్యాక్షన్‌ను దూరం చేయగలిగాం. ఫ్యాక్షన్‌లో ప్రాణాలు కోల్పోయిన వారి పిల్లలను ఎన్టీఆర్ మెమోరియల్ స్కూల్‌లో చదివించాను. వారు మళ్లీ ఫ్యాక్షన్ వైపు వెళ్లకుండా చర్యలు తీసుకున్నాను. నాడు తెలంగాణలో నక్సల్ విషయంలో చాలా భయంకరమైన పరిస్థితులు ఉండేవి. తెలంగాణ పల్లెల నుంచి హైదరాబాద్ సరిహద్దు జిల్లాల వరకు నక్సలైట్లు ఉండేవాళ్లు. దీంతో చాలా మంది తెలంగాణ నేతలు ఎన్నికల సమయంలో తప్ప గ్రామాలకు వెళ్లే వాళ్లు కాదు. ఒకసారి పోలీస్ స్టేషన్ పేల్చివేస్తే పోలీసులు వెళ్లడానికి భయపడ్డారు. నేను స్వయంగా వెళ్లి పోలీసుల్లో స్థైర్యం నింపాను. తరువాత గ్రేహౌండ్స్ వంటి విభాగాలను తెచ్చాం. దీంతో నక్సలిజాన్ని అణిచి వేశాం. నాడు ఉప ప్రధానిగా ఉన్న అద్వానీని ఆహ్వానించి ఈ కార్యక్రమాలు వివరించాను.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**కఠినంగా ఉన్నాను కాబట్టే నాపై అలిపిరిలో దాడి చేశారు**

"నాడు చాలా కఠినంగా ఉన్నాను కాబట్టే అలిపిరిలో నాపై దాడి చేశారు. నాపై దాడి సమయంలో ముందు అది ప్రమాదం అనుకున్నాను. కానీ బాంబు దాడి అని అక్కడకు వచ్చిన ఎస్పీ చెప్పారు. నాతో ఆసుపత్రికి ఎందుకు వచ్చారు..? వెంటనే ఆ ఏరియాను బ్లాక్ చేసి సెర్చ్ ఆపరేషన్ చేయండని ఆదేశించాను. ఇంకా ఏమైనా క్లైమోర్ మైన్లు ఉంటే తొలగించాలని... వేరే వాళ్లకు వాటితో ప్రమాదం వాటిల్లకుండా చూడాలని పోలీసులకు చెప్పాను. దొరికిపోతాం అనే భయం ఉంటే నేరాలు తగ్గించవచ్చు. బెజవాడలో రౌడీ వ్యవహారాలు ఎక్కువగా ఉండేవి. సమర్థులైన అధికారులతో ఇక్కడ రౌడీయిజం లేకుండా చేశాం. నాడు కఠినంగా వ్యవహరించడం వల్లనే హైదరాబాద్‌కు పెట్టుబడులు వచ్చాయి. నేడు బ్రాండ్ అయ్యింది. మనం తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తులో అనేక మార్పులకు కారణం అవుతాయి." అని చంద్రబాబు అన్నారు.

**రాజకీయ ముసుగులో చేసే నేరాలను కట్టడి చేయండి**

"ఒకప్పుడు రాజకీయ నాయకులు అవసరానికి రౌడీలను, క్రిమినల్స్‌ను వాడుకునే వాళ్లు. అయితే నేడు రాజకీయాల ముసుగులో నేరాలు చేస్తున్నారు. పాలిటిక్స్‌ను క్రిమినలైజ్ చేశారు. వివేకా హత్య విషయంలో ఏం జరిగిందో ప్రతి పోలీసు అధికారి స్టడీ చేయాలి. ఒక దారుణ హత్యను గుండె పోటు అన్నారు... తరువాత హత్య అన్నారు... తరవాత నాపై నెట్టారు... సీబీఐ కావాలి అన్నారు...తర్వాత వద్దు అన్నారు... ఇలా ఒక్కటి కాదు... దేశంలో మరే కేసులోనూ ఇన్ని మలుపులు ఉండవు. పోలీసు అధికారులకు ఇదొక పెద్ద కేస్ స్టడీ. ఇదొక్కటే కాదు... మొన్న మన ప్రభుత్వంలో సింగయ్య మృతి ఉదంతాన్ని గమనించే ఉంటారు. వాళ్ల కారు కింద పడి వాళ్ల కార్యకర్త చనిపోతే కూడా పట్టించుకోలేదు. దాన్ని దాచి పెట్టారు. రెండు రోజుల తరువాత వీడియో బయటపడకపోతే ఘటన ఎలా జరిగిందో కూడా తెలిసేది కాదు. ఈ విష యంలో పోలీసు అధికారులు తప్పుడు ప్రచారాన్ని నమ్మారు. చివరికి విషయం బయటపడ్డాక... కార్యకర్తపై కారు ఎక్కించిన పార్టీ నేతలే బాధిత కుటుంబంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడించారు. అంబులెన్స్ లో ఏదో జరిగిందని చెప్పే ప్రయత్నం చేశారు. అంటే వాళ్ల క్రిమినల్ పాలిటిక్స్ ఎలా ఉంటాయో మీరు అర్థం చేసుకోవాలి. అలా ంటి వాళ్లు ఉన్న రోజుల్లో మనం ప్రభుత్వాలు నడుపుతు న్నామనేది మీరంతా గుర్తుంచుకోవాలి." అని ముఖ్యమంత్రి వివరించారు. "నేడు నేరాల తీరు మారింది. అంటే మీ దర్యాప్తు తీరు కూడా మారాలి. టెక్నాలజీని 100 శాతం ఉపయోగించుకోండి. ఇన్వెస్టిగేషన్‌లో టెక్నాలజీతో బెస్ట్ రిజల్ట్ ఇస్తుంది. సీసీ టీవీలు లేకపోతే పాస్టర్ ప్రవీణ్ మృతిని ప్రభుత్వానికి చుట్టేవాళ్లు. ప్రవీణ్ మృతి విషయంలో వాస్తవాలను టెక్నాలజీతో స్పష్టంగా చెప్పగలిగాం. లేకుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలకు ఎంత నష్టం జరిగిదో... ఎన్ని గొడవలు జరిగేవో ఆలోచించండి. ప్రజలతో ఫ్రెండ్లీగా... అసాంఘీక శక్తులు భయపడేలా పని చేయండి. సోషల్ మీడియా సైకోలను కట్టడి చేయండి. మహిళల వ్యక్తిత్వ హననం చేసే వాళ్లను ఉపేక్షించకండి. సోషల్ మీడియా ఫేక్ ప్రచారాలు, సైబర్ క్రైం, క్రిమినల్ పాలిటిక్స్ బిగ్ ఛాలెంజ్ గా మారాయి. ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండాలి... క్రిమినల్స్ కు భయం ఉండాలి. తప్పు చేస్తే దొరు కుతాం అనే ఆలోచన వస్తే నేరాలు తగ్గుతాయి. ప్రజా ప్రతినిధులతో సామరస్యంగా, సమన్వయంతో పని చేయండి. తప్పు చేస్తే మాత్రం ఏ పార్టీ వాళ్లను అయినా శిక్షించండి. ఈ విషయంలో రాజీలేదు. మా ఎమ్మెల్యేలు, మంత్రులు చెప్పే దానిలో మంచి ఉంటే పాటించండి. తప్పు ఉంటే చేయమని చెప్పను. మా పార్టీ వాళ్లు చెప్పరు. ఇది కూటమి విధానం." అని సీఎం అన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది రియాక్ట్ రీచ్, రెస్పాండ్, రిజల్ట్ అనే విధానంలో పనిచేయాలని ముఖ్యమంత్రి సూచించారు. "ఏదైనా తీవ్రమైన ఘటన జరిగిన వెంటనే కిందిస్థాయి సిబ్బందిపై వదిలేయకుండా వెంటనే రియాక్ట్ అవ్వండి. అవసరమైన మేరకు క్రైమ్ స్పాట్ కు రీచ్ అయ్యి.. సాక్ష్యాధారాల సేకరణ, దర్యాప్తులో అవసరమైన చర్యలు చేపట్టండి. మీడియాతో పాటు సామాజిక మాధ్యమాల్లో ఉద్దేశపూర్వకంగా లేక సమాచార లోపంతో జరిగే ప్రచారంపై వెంటనే రెస్పాండ్ అవ్వండి. ముఖ్యంగా ఫేక్ ప్రచారాలని తేలితే కఠిన చర్యలకు వెనుకాడకండి. వ్యక్తిగత సమస్యలతో ప్రభుత్వ సహాయం కోసం వచ్చే వారిపట్ల సానుభూతితో పాటు మానవీయకోణంలో రెస్పాండ్ అవ్వండి. అదే సమయంలో ప్రతీ కేసులో త్వరగా రిజల్ట్ వచ్చేలా దర్యాప్తును పూర్తి చేయండి. పై స్థాయి నుంచి స్టేషన్ హౌస్ ఆఫీసర్ వరకూ రియాక్ట్ , రీచ్, రెస్పాండ్ , రిజల్ట్ విధానాలను అవలంబిస్తే మనది...బెస్ట్ పోలీసింగ్ అవుతుంది' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. "అనేక సమస్యలను దాటుకుని నేడు రాష్ట్రాన్ని గాడిన పెట్టాం. సంక్షేమం, అభివృద్ధిని పట్టాలు ఎక్కించాం. చెప్పిన హామీలు అన్నీ అమలు చేస్తున్నాం. అయితే ఈ సమయంలో రాజకీయ ముసుగులో కొందరు అలజడులు చేయాలని చూస్తున్నారు. ఇలాంటి వారిని ఉపేక్షించేది లేదు. ప్రతిపక్షాలు పర్యటనలు చేసుకోవచ్చు... కార్యక్రమాలు నిర్వహించుకోవచ్చు. నేను వాటికి వ్యతిరేకం కాదు. అయితే చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తామంటే అంగీకరించేది లేదు. ఈ విషయంలో జిల్లా అధికారులు కూడా స్పష్టంగా ఉండాలి. నేడు దేశం వేగంగా అభివృద్ధి చెందుతోంది. 2029లో ఎన్డీఏ మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. మోదీ 4వ సారి ప్రధాని అవుతారు. 2047 నాటికి దేశం ప్రపంచంలో నెంబర్ 1 అవుతుంది అనడంలో సందేహం లేదు. అయితే ఈ సమయంలో వచ్చే ప్రతి అవకాశాన్ని మనం అందిపుచ్చుకోవాలి అనేదే నా తపన, ఆలోచన. దీనికి అవసరమైన సహకారం అధికార యంత్రాంగం అందించాలి. రాష్ట్రం బాగుంటే మనం అంతా బాగుంటాం. ఈ క్రమంలో అత్యంత ముఖ్యమైనది లా అండ్ ఆర్డర్. అందుకే సుదీర్ఘ కసరత్తు తరువాత అన్ని అంశాలు చూసి మీకు అవకాశం ఇచ్చాను. ప్రూవ్ చేసుకోండి. బెస్ట్ ఫెర్ఫామెన్స్ చూపించండి. ఆల్ ది బెస్ట్.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

## టీటీడీ బోర్డు సభ్యుల ప్రమాణ స్వీకారం




తిరుమల, మేజర్ న్యూస్, సెప్టెంబర్ 13 : టీటీడీ బోర్డు ఎక్స్ అఫిషియో సభ్యుడిగా దేవాదాయశాఖ సెక్రటరీ హరి జవహర్ లాల్, బోర్డు సభ్యులుగా సుదర్శన్ వేణు శనివారం శ్రీవారి ఆలయంలో ప్రమాణస్వీకారం చేశారు. టీటీడీ అదనపు ఈవో సి. హెచ్.వెంకయ్య చౌదరి వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అదనపు ఈవో అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో భాస్కర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## న్యూ రాజరాజేశ్వరిపేటలో మంత్రి నారాయణ పర్యటన



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్, సెప్టెంబర్ 13 : విజయవాడలోని రాజరాజేశ్వరి పేటలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ పర్యటించారు. స్థానిక పాఠశాలలో ఏర్పాటు చేసిన డయేరియా మెడికల్ క్యాంప్,కొత్త ప్రభుత్వాసుపత్రిలో బాధితులను ఆయన పరామర్శించారు. బాధితులందరినీ ఒక్కొక్కరిగా పలకరించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈఎన్సి ప్రభాకర్ డీఎహెచ్వో సుహాసినీ కమిషనర్ ధ్యాన చంద్రతో తాజా పరిస్థితిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి నారాయణ మాట్లాడుతూ ప్రధానంగా డయేరియా కు మూలం ఎక్కడ అనే దానిపై దృష్టి పెట్టామని తెలిపారు. ఈ సాయంత్రం లేదా రేపు ఉదయానికి నీటి పరీక్షల రిపోర్ట్స్ పూర్తిస్థాయిలో అందుతాయి అన్నారు. రిపోర్ట్స్ ఆధారంగా వేగవంతంగా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. డయేరియా తాగునీటి వల్ల వచ్చిందా లేక ఫుడ్ పాయిజన్ అయిందా అనేది స్పష్టత రావాల్సి ఉందన్నారు. ఇప్పటికే 15 వేల వాటర్ క్యాన్ల ద్వారా మంచినీరు సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు 150 మంది వైద్యం తీసుకుని ఇంటికి వెళ్లిపోయారన్నారు. డయేరియా వల్ల ఎలాంటి మరాణాలు సంభవించలేదని తెలిపారు. ప్రజలు ఎవ్వరు వదంతులను నమ్మవద్దని సూచించారు.

## సారథ్యం యాత్రకు విశేష స్పందన



(సూర్య ఉత్తరాంధ్రప్రత్యేక ప్రతినిధి) : రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల నిర్వహించిన సారథ్యం యాత్రకు విశేష స్పందన లభించిందని, ఆది వారం విశాఖలో ఈ కార్యక్రమానికి ముగింపు పలుకుతూ భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, నేటి సభకు జిల్లా పార్టీ శ్రేణులు భారీగా తరలిరానున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ స్పష్టం చేశారు. శనివారం విశాఖలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ విశాఖ రైల్వే మైదానంలో నిర్వహించే ముగింపు సభ కు బీజేపీ జాతీయ అధ్యక్షులు జె పి నడ్డా ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని వివరించారు. సారథ్యం బహిరంగ సభ లో విశాఖ లోని బీజేపీ ప్రతి కార్యకర్త ను భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. కడప నుంచి సారథ్యం యాత్ర ప్రారంభించామన్నారు. ప్రధాని మోడీని స్ఫూర్తిగా తీసుకుని బీజేపీ ప్రతి కార్యకర్త పని చేయాలని యాత్ర ద్వారా పిలుపునిచ్చామన్నారు. సారథ్యం యాత్రలో వైతాలికులను గుర్తించి వారిని స్మరించుకున్నామన్నారు. యాత్రలో చాయ్ పై చర్చ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం పథకాలు పూర్తి స్థాయిలో ప్రజలకు అందుతున్నాయని వివరించారు. అక్టోబర్ 2తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఖాధీ సంతలను నిర్వహిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. జిఎస్‌టి శ్లాబు రేట్ల తగ్గింపు నిర్ణయం సాహసోతనిర్ణయమన్నారు. ఈ కారణంగా అనేక రకాల వస్తువుల ధరలు భారీగా తగ్గనున్నాయన్నారు. నెక్ట్స్ జనరేషన్ జిఎస్‌టి సాహసోపేతమైన నిర్ణయయని కొనియాడారు. ఈనెల 17న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ విశాఖ లో పర్యటించనున్నారని మాధవ్ తెలిపారు. అనంతపురంలో నిర్వహించిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ విజయ వంతమైందన్నారు. దీన్ని బట్టి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ విధానాలు, నిర్ణయాలు ప్రజలను ఏ విధంగా మెప్పించాయో అర్థం చేసుకోవచ్చన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ వ్యవహారానికి సంబంధించి వామపక్షాలు, ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు అర్ధరహితమన్నారు. ఉనికిని కాపాడుకోవడానికే వారు లేని పోని రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. స్టీల్ ప్లాంట్ కు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించడంతో పురోభివృద్ధి చెందుతుందన్నారు. ప్రైవేటీకరణను ఒక భూతంలా చూపించే ప్రయత్నం జరుగుతుందని దుయ్యబట్టారు. ప్రైవేటీకరణ అనేది అన్ని దేశాల్లోనే జరుగుతోందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను సెయిల్ లో విలినయం చేయాలని మొదట కోరింది బీజేపీ పార్టీయే అన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ లో ఏదో జరిగిపోతుందని అపోహలు సృష్టిస్తున్నారు. ఎన్ డి ఏ సారాధ్యంలో పోలవరం ప్రాజెక్టు పూర్తవుతుందని, ప్రాజెక్ట్ పనులు సరవేగంగా జరుగుతున్నాయన్నారు. వైసీపీ ప్రభుత్వం మైనారిటీల నిధులను దారిమళ్లించిందన్నారు. అమరావతి రాజధాని నిర్మాణం శరవేగంగా జరుగుతోందని మాధవ్ స్పష్టం చేశారు. సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు పరశురామ రాజు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మట్ట ప్రసాద్, నాగోతు రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# "త్రిశూల్"తో కొత్తరక్తం

● జనసేన సరికొత్త వ్యూహం ● నీతి, నిజాయితీ, నిబద్ధత కలిగిన వారికి ప్రాధాన్యత ● మూడు అంశాల ప్రాతిపదికన వ్యూహం ఖరారు ● దసరా నుంచి శ్రీకారం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయడానికి ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఈ మేరకు సీనియర్ నేతలతో చర్చించారు. పలు అంశాలపై తర్జన భర్జనలు పడిన తరువాత నిర్ణయాలు తీసుకుంటున్నారు. తాజాగా విశాఖపట్నంలో జరిగిన జనసేన కార్యకర్తల సమావేశంలో " త్రిశూల్." అనే కొత్త వ్యూహాన్ని ప్రకటించారు. ఈ వ్యూహం పార్టీని బలోపేతం చేయడానికి ప్రవేశపెడుతున్నట్లు అప్పట్లోనే పవన్ కళ్యాణ్ చెప్పారు. ఈ కార్యక్రమ విధి విధానాలను ప్రకటించారు.

**త్రిశూల్ లో మూడు అంశాలను పవన్ ప్రతిపాదించారు :** ఈ కార్యాచరణ ద్వారా పార్టీకి పదేళ్లపాటు గట్టి పునాదులు ఏర్పరచాలని పవన్ భావిస్తున్నారు. నీతి, నిజాయితీ, నిబద్ధతతో ప్రజా సమస్యలపై పోరాడే తత్వం ఉన్న యువతను పార్టీలోకి రప్పించేలా త్రిశూల్ వ్యూహాన్ని రూపొందిస్తున్నారు. పార్టీ లోకి వచ్చే యువతను బలమైన నాయకులుగా తీర్చి దిద్దటమే దీని వ్యూహం. దీనికోసం అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నట్లు తెలిసింది.. ఇప్పటికీ రాజకీయంలో అనుభవం కలిగిన నేతల సూచనలను పవన్ కళ్యాణ్ తీసుకున్నట్లు తెలుస్తోంది. దసరా పండగ నుంచి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నారు. మూడు రూపాల్లో పార్టీ కార్యకర్తలను బలమైన, సమర్థవంతమైన నేతలుగా తయారు చేయాలన్నది ముఖ్య ఉద్దేశం. దీనికి సంబంధించి ఐఐటీ మద్రాస్ నిపు ణులతో సంప్రదింపులు జరిపి ఒక నిర్ణయానికి వచ్చినట్లు జనసేన నాయకులు చెబుతున్నారు. వచ్చే ఏడాదిలోగా కార్యకర్తలను నియమించుకుని.. వారికి శిక్షణ ఇచ్చి పార్టీకి వినియోగించనున్నారు.పార్టీలో కొనసాగే ప్రతి కార్యకర్త సైద్ధాంతిక విలువలకు కట్టుబడి ఉండాలని త్రిశూల్ సూచిస్తోంది. ముఖ్యంగా జనసేన పార్టీకి సంబంధించిన సిద్ధాంతాలపై యువతకు ముందుగా శిక్షణ ఇస్తారు. ప్రజల సమస్యలు, పార్టీ అంశాలపై చర్చిస్తారు. వారిలో సేవా తత్పరతను కలిగి ఉండే భావనను అలవర్చుతారు. ఐఐటి నిపుణులు దీనికి విధివిధానాలను రూపొందించారు. ఈ విధానంతో జనసేన ఒక బలమైన రాజకీయ పార్టీగా ప్రజల్లో ముద్ర వేయాలనేది దీని భావన. బలమైన ఆకాంక్షను కూడా పెంచుతారు. తద్వారా పార్టీ తరఫున ప్రజల మధ్యకు వెళ్లేందుకు వారిలో స్ఫూర్తిని రగిలిస్తారు. నాయకత్వ లక్షణాలు: తొలుత సైద్ధాంతిక పునాదులు బలోపేతం చేయడం ద్వారా యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించేలా చేస్తారు. బలమైన నాయకుల స్థాయిని గుర్తించి పార్టీలో ఉన్న కీలకమైన పదవులు అప్పగించేలా ప్లాన్ రూపొందిస్తున్నారు. త్రిశూల్ వ్యూహం లో భాగంగా రెండు దశల్లో శిక్షణ ఇవ్వాలని కూడా నిర్ణయించారు. ఆ తరువాత రిని పార్టీలో ప్రధాన కార్యదర్శులుగా నియమించే దిశగా ఆలోచన చేస్తున్నారు.

వీరికి కీలక బాధ్యతలను కూడా అప్పగిస్తారు. ఇలా మూడు రూపాల్లో బలమైన శిక్షణను ఇచ్చి.. మెరికల్లాంటి నాయకులను రూపొందించేందుకు పవన్ కల్యాణ్ ప్లాన్ చేస్తున్నారు. అంతేకాదు త్రిసూల్ వ్యూహాన్ని వినియోగించి వచ్చే స్థానిక ఎన్నికల్లో ప్రజాసేవ, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే యువతను మేల్కొలిపి ఎన్నికల్లో పోటీ చేసేలా తయారు చేయాలని కూడా పవన్ కళ్యాణ్ భావిస్తున్నారు.

# తురకపాలెం మరణాలపై వారంలోగా నివేదిక ఇవ్వండి

● అధికారులకు మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశం ● 109 బ్లడ్ కల్చర్ రిపోర్టుల్లో 4 శాతం మెలియోడోసిస్ కేసులు గుర్తించామన్న అధికారులు ● రాష్ట్ర సచివాలయంలో మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తురకపాలెంలో మరణాలకు దారితీసిన కారణాలపై సమగ్ర నివేదికను వారంలోగా అందజేయాలని ఉన్నతాధికారులను రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. తురకపాలెంలో సీనియర్ వైద్యుల పర్యవేక్షణ కొనసాగుతూనే ఉండాలని సూచించారు. తురకపాలెంలో నమోదైన వరుస మరణాల గురించి జిల్లా అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో విఫలం చెందారన్నారు. ఎ.ఎన్.ఎం.లు క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లే సమయంలో జ్వరపీడితులు ఎక్కువగా ఉంటే ఆ సమాచారం జిల్లా అధికారుల ద్వారా రాష్ట్ర అధికారులకు వెంటనే అందే వ్యవస్థ (సర్వైలెన్స్) ను శాఖాపరంగా పటిష్టం చేయాలన్నారు. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం మధ్యాహ్నం గుంటూరు రూరల్ మండలం తురకపాలెంలో మరణాలకు దారితీసిన కారణాలు, స్థానికుల నుంచి సేకరించిన రక్త నమూనాలు, వాటి ఫలితాల గురించి రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ రఘునందన్, ఇతర అధికారులు మంత్రి సత్యకుమార్ యాదవ్ కు వివరించారు.

**1501 మందికి 42 రకాల పరీక్షలు :** తురకపాలెంలో 2018 మంది 18 ఏళ్లు పైబడిన వారున్నారు. వీరిలో 1,501 మంది స్థానికంగా ఉన్నారు. మిగిలినవారు లేరు. ఉన్న 1501 మందికి 42 రకాల పరీక్షలు చేశాం. 1,501లో 109 మంది జ్వర పీడితుల నుంచి వైద్య శిబిరాల ద్వారా రక్త నమూనాలు సేకరించాం. బ్లడ్ కల్చర్ పరీక్ష ద్వారా కేవలం 4% మందిలో 'మెలియోడోసిస్' ఉన్నట్లు గుర్తించారు. వీరిలో ఒకరు మరణించగా ముగ్గురు కోలుకున్నారు' అని మంత్రికి అధికారులు వివరించారు. మట్టి నమూనాల పరీక్షల ఫలితాలు ఇంకా అందాల్సి ఉందని వెల్లడించారు.

**కొలెస్ట్రాల్ సమస్య అధికంగా ఉంది :** 1,501 మందిలో 7% మందికి మధుమేహం ఉంది. కిడ్నీకి సంబంధించిన ఆర్ఎఫ్ టి (రీనల్ ఫంక్షన్ టెస్టు) చేయగా 6% మందిలో యూరియా, సీరమ్ క్రియాటినిన్, లివర్ ఫంక్షన్ టెస్టు (బిలిరుబిన్) చేయగా... 10% మందిలో సమస్య ఉన్నట్లు తేలింది. లిపిడ్ ప్రొఫైల్ టెస్టు (కొలెస్ట్రాల్) లో దాదాపు 59% మందిలో తెల్లరక్తకణాల పరీక్షలో 13% మోతాదుకు మించి సమస్య ఉంది. ఏదో ఒక ఇన్ఫెక్షన్ (లింఫోసైటిస్) 14% మందిలో ఉన్నట్లు నిర్ధారణ జరిగింది. ఎర్ర రక్తకణాల(ఆర్‌బిసి) సమస్య 22% మందిలో ఉంది. రక్తహీనత(ఎనీమియా) సమస్య దాదాపు 48% మందిలో ఉంది. వీరిలో 66% మంది మహిళలు ఉన్నారు' అని మంత్రికి అధికారులు వివరించారు.

**మరణాల నమోదు ఎప్పటికప్పుడు జరిగేలా యాప్‌లో ప్రత్యేక ఆప్షన్**

తురకపాలెం ఘటన అనుభవంతో క్షేత్రస్థాయిలో ఉండే ఎ.ఎన్.ఎం.లు, ఆశాలు యాప్ లో ఏరోజుకారోజు సదరు గ్రామాల్లో సంభవించిన మరణాల గురించి నమోదుచేస్తారు. నిర్దిష్ట సంఖ్య కంటే మరణాల నమోదు ఎక్కువగా జరిగితే వెంటనే అలెర్ట్ మెసేజ్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి అలాగే రాష్ట్ర అధికారులకు ఏకకాలంలో వచ్చేలా వ్యవస్థను పటిష్టం చేస్తున్నాం. దీనివల్ల సకాలంలో సంబంధిత ప్రాంతాల్లోని పరిస్థితులపై అప్రమత్తమై వెంటనే సత్వర చర్యలు తీసుకోవడానికి వీలవుతుంది' అని అధికారులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తురకపాలెంలో మరణాలకు దారితీసిన కారణాలపై సిఫార్సులతో ఇచ్చే నివేదికలో అక్కడ పర్యటించిన వైద్య బృందాల అభిప్రాయాలు, చేసిన సిఫార్సులు ఉండాలన్నారు. అలాగే మరణాలకు సంబంధించిన కేస్ షీట్ల నిశిత పరిశీలనలో గమనించిన పూర్తి వివరాల్ని నివేదికలో పొందుపర్చాలన్నారు.

**కొత్తరెడ్డిపాలెంలోని పరిస్థితులపైనా అధ్యయనం చేయాలి? :** తురకపాలెం మాదిరిగానే సమీపంలో ఉన్న కొత్తరెడ్డిపాలెం గ్రామస్తులకు కూడా పరీక్షలు చేయాలన్నారు. ఇక్కడి సామాజిక, ఆర్థిక పరిస్థితులు ఇంచుమించు తురకపాలెం మాదిరిగానే ఉన్నాయని చెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రజారోగ్య శాఖ సంచాలకులు డాక్టర్ పద్మావతి, గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంటు డాక్టర్ రమణ, వైద్య కళాశాల ప్రిన్సిపల్ సుందరాచారి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో భారీగా ఐపీఎస్‌ల బదిలీ

ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్, సెప్టెంబర్ 13 : రాష్ట్రంలో పలువురు ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. 14 జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ శనివారం ఆదేశాలు జారీ చేశారు. ఏడు జిల్లాలకు ఎస్పీలుగా కొత్త అధికారులను నియమించారు. అలాగే మరో ఏడు జిల్లాలకు ఇతర జిల్లాల ఎస్పీలను బదిలీ చేశారు. అదే విధంగా 12 జిల్లాల్లో ఉన్న వారినే ఎస్పీలుగా కొనసాగిస్తున్నట్లు సీఎస్ జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.


బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ: రాహుల్ మీనా
బాపట్ల జిల్లా ఎస్పీ: ఉమామహేశ్వర్
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఎస్పీ: అజితా వేజెండ్ల
తిరుపతి జిల్లా ఎస్పీ: సుబ్బారాయుడు
అన్నమయ్య జిల్లా ఎస్పీ: ధీరజ్ కునుగిలి.
వైఎస్ఆర్ కడప జిల్లా ఎస్పీ: నచికేత్
నంద్యాల జిల్లా ఎస్పీ: సునీల్ షెరాన్

వీరంతా ఈ జిల్లాలకు కొత్త ఎస్పీలుగా నియమితులయ్యారు. 7 జిల్లాలకు ఎస్పీలుగా కొత్త అధికారులు, మరో 7 జిల్లాలకు ఇతర జిల్లాల నుంచి బదిలీ, 12 జిల్లాల ఉన్నవారినే ఎస్పీలుగా కొనసాగించిన ప్రభుత్వం.

యథాతథంగా శ్రీకాకుళం, పార్వతీపురం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, అనంతపురం, కర్నూలు జిల్లాల ఎస్పీలను కొనసాగనున్నారు.

## ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించే వారి ఉచ్చులో పడవద్దు

ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : రాష్ట్రంలో అభివృద్ధి దిశగా... సంక్షేమ ఫలాలు అందిస్తూ సుపరిపాలన సాగిస్తున్న ఈ తరుణంలో ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించే విధంగా కుట్రలు మొదలయ్యాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శనివారం అన్నారు.ఇలాంటి కుట్రలకు పాల్పడే వారి పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు.. సామాజిక మాధ్యమాల ముసుగులోనో, యూట్యూబ్ ఛానెళ్ల పేరుతోనో, మరో మార్గంలోనో కులాల మధ్య, మతాల మధ్య చిచ్చుపెడుతున్నారాన్నారు. ఇలాంటి కుయుక్తులతో సమాజంలో అశాంతి, అభద్రత కలిగించే వ్యక్తుల నైజాన్ని పదేళ్లుగా చూస్తున్నాం. వారి ఉచ్చులో పడి, ఆవేశాలకు లోనై, ఘర్షణ వాతావరణానికి తావీయవద్దు. అలా ఆవేశాలు ప్రదర్శిస్తే కుట్రదారులు ఆశించిన ప్రయోజనాలు నెరవేరుతాయి అన్నారు. ఇటీవల మచిలీపట్నంలో చోటు చేసుకున్న ఘటనలు ఇందుకు ఉదాహరణ. ఒక యూట్యూబ్ ఛానెల్ లో ఒక వ్యక్తి అభ్యంతరకర భాష ఉపయోగించి మాట్లాడాడు. అతను ఆ విధంగా మాట్లాడేలా సిద్ధం చేసి, ప్రచారం చేయడం వెనక ఉన్న కుత్సిత ఆలోచనను పసిగట్టాలి. దానిపై చట్ట ప్రకారం కేసులుపెట్టి ముందుకు వెళ్ళాలి. తొందరపడి మరో మార్గంలో వెళ్ళి ఘర్షణపడటం ద్వారా సమస్య జటిలం అవుతుంది. ప్రజల మధ్య సామరస్య వాతావరణం చెడగొట్టి రెచ్చగొట్టే నాయకులు బయటకు వస్తారు. కులాలు, మతాల మధ్య విభేదాలు తీసుకువచ్చే విధంగా ప్రవర్తించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఫిర్యాదు చేయాలి.



"ప్రజలు తమ భ్రమలను నాశనం చేసుకోవాలని కోరుకోరు కాబట్టి వారు సత్యాన్ని వినడానికి ఇష్టపడరు."
ఫ్రెడరిక్ నీట్షే



"సత్యం మిమ్మల్ని విడిపిస్తుంది, కానీ మొదట అది మిమ్మల్ని చికాకుపెడుతుంది."
గ్లోరియా స్టీనెమ్



"మీరు అన్ని ప్రజలను కొంత సమయం, మరియు కొంతమందిని అన్ని సమయం మోసం చేయవచ్చు, కానీ మీరు అన్ని ప్రజలను అన్ని వేళలా మోసం చేయలేరు."
అబ్రహం లింకన్

# గుంటూరు సమగ్రాభివృద్ధికి కృషి

● కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని వెల్లడి ● గుంటూరు ప్రభుత్వ మహిళా కళాశాల అభివృద్ధికి చర్యలు
● తరగతి గదుల అవసరాన్ని గుర్తించిన మంత్రి ● కోల్ ఇండియా సహకారంతో గదుల నిర్మాణానికి ప్రయత్నం



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ గుంటూరులో ఉన్న ప్రతి సమస్యను గుర్తించి ఒక్కొక్కటిగా పరిష్కరించడంతోపాటు అభివృద్ధి చేస్తూ వస్తున్నామని కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. శనివారం గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే నసీర్ తో కలిసి స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఉన్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్నింటిని ఆయన స్వయంగా పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ. గుంటూరులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ఇంకొన్ని సీఎస్ నిధుల ద్వారా చేస్తున్నామన్నారు..అందులో భాగంగా ప్రభుత్వ మహిళ డిగ్రీ కాలేజ్ కళాశాలలో ఎక్కువమంది పేద విద్యార్థునులు చదువుకుంటున్నారని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు సమకూర్చేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. విద్యలో ప్రతిభను కనబరుస్తున్న విద్యార్థులు ఎంతోమంది ఈ కళాశాలలో చదువుకోవటం ఆనందంగా ఉందన్నారు. ఈ కాలేజీలో ఎంతో మంది అనుభవజ్ఞులు, నిపుణులైన లెక్చరర్లు ఉన్నారని ఆయన చెప్పారు. సుమారు 2,500 మంది విద్యార్థునులు ఇక్కడ చదువుకుంటున్నారన్నారు. ఈ కాలేజీలో, 26 కోర్సులు ఉన్నాయి. అయితే అందుబాటులో ఉన్న క్లాసులే కాకుండా మొత్తం కలిపి 45 క్లాస్ రూములు అవసరం ఉందని మంత్రి చెప్పారు.ఒక 12 క్లాసు రూమ్ లో జింటు భవనం 10,000 స్క్వేర్ ఫీట్ లో రెండున్నర కోట్లతో నిర్మించే విధంగా సిఎస్ఆర్ నిధులతో కోల్ ఇండియా సంస్థ సహకారంతో ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నామని మంత్రి చెప్పారు.నిధుల సమీకరణ జరిగిన తర్వాత కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్మాణాలు చేపడతామని చెప్పారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూదాదాపు వంద సంవత్సరాల చరిత్ర గలిగిన ఈ కాలేజ్ భవనాన్ని కొందరు పట్టించుకోని కారణంగా శిథిలావస్థకు చేరిందన్నారు.అలాంటి కాలేజీని తిరిగి నిర్మించేందుకు మంత్రి చంద్రశేఖర్ ప్రయత్నాలు చేయటం హర్షించదగ్గ పరిణామం అని చెప్పారు. సిఎస్ఆర్ నిధులతో నిర్మాణానికి ఆయన తీసుకున్న నిర్ణయం చెప్పుకో దగిందన్నారు. అలాగే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో ఇంటర్మీడియట్ కళాశాలలో టాయిలెట్ నిర్మాణం కూడా చేపట్టడం జరిగిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్ , జిఎంసి కమిషనర్ పులి శ్రీనివాసులు , డిప్యూటీ మేయర్ షేక్ సజీలా , కాలేజ్ ప్రిన్సిపల్ జ్యోత్స్న , కార్పొరేటర్ పోతురాజు సమత.తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్‌పై మంత్రి నారాయణ సమీక్ష



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్, సెప్టెంబర్ 13 గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పై రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం మున్సిపల్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. కుంచన పల్లిలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన సమావేశం నిర్వహించారు. హాజరైన పెమ్మసాని, ఎమ్మెల్యేలు గల్లా మాధవి,నసీర్ అహ్మద్, రామాంజనేయులు, పబ్లిక్ హెల్త్ ఈ ఎన్ సీ ప్రభాకర్,సీఆర్డీయే ఈ ఎన్ సీ గోపాల కృష్ణా రెడ్డి, జీఎంసీ కమిషనర్ శ్రీనివాసులు, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రధాన చర్చ కొనసాగింది. గుంటూరులో 120 కోట్ల విలువైన రోడ్లు,డ్రైనేజీల పనులకు వెంటనే టెండర్లు పిలవాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. నగరంలో పలు ప్రాంతాల్లో పీపీపీ విధానంలో అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. మున్సిపల్ కార్పోరేషన్ పరిధి ఉన్న మూడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు.

# ఉత్తరాంధ్రకు ఆయువుపట్టు భోగాపురం విమానాశ్రయం

● కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ● జూన్ 2026కు నిర్మాణం పూర్తి



సూర్య ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి : భోగాపురంలో నిర్మాణ దశలో ఉన్న అంతర్జాతీయ విమానాశ్రయ పనులను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శనివారం నాడు పరిశీలించారు. భోగాపురం చేరుకున్న రామ్మోహన్ నాయుడుకు జి.ఎం.ఆర్ అధికారులు క్షేత్ర స్థాయి లో జరుగుతున్న నిర్మాణ పనుల వివరాలను వివరించారు. ఈ సందర్భంగా విమానాశ్రయాన్ని అంతటినీ కలియతిరిగి పనులన్నీ సక్రమంగా సాగుతున్నాయి అన్న సంతృప్తిని రామ్మోహన్ నాయుడు వ్యక్తపరిచారు. అనంతరం నిర్మాణం దశను పూర్తి చేసుకున్న రన్ వే ను సైతం పరిశీలించారు. ముందుగా నిర్ణయించుకున్న డి.పి.ఆర్ మేరకు నిర్మాణాలు సక్రమం గా జరుగుతున్నాయని, దేశంలోనే మిన్నగా భోగాపురం ఎయిర్ పోర్ట్ నిలుస్తుంది అన్న ఆశాభావాన్ని రామ్మోహన్ నాయుడు వ్యక్తం చేశారు. తర్వాత విమానాశ్రయ నిర్మాణ పనులు చేపడుతున్న జిఎంఆర్ అధికారులతో సమీక్ష సమావేశంలో రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా పనులు ఎక్కడ వరకు జరుగుతున్నాయి.. ఏ దశలో ఉన్నాయి.. అన్న విషయాలను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు జిఎంఆర్ అధికారులు వివరించారు. ఈ సందర్భంగా తనకున్న సందేహాలను సైతం సమీక్షలో చెప్పి వాటి నుంచి వివరణ తీసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన రామ్మోహన్ నాయుడు జూన్ 2026 నాటికల్లా విమానాశ్రయ నిర్మాణ పనులు పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధమవుతాము అన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. గడిచిన 14 నెలలుగా నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయని.. ఇప్పటికే ఏడుసార్లు ప్రత్యేకంగా ఈ విమానాశ్రయ నిర్మాణ పనులపై క్షేత్రస్థాయి సమీక్ష నిర్వహించానని తెలిపారు.ఢిల్లీ లో నుంచి కూడా రెండు దఫాలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేశానని తెలిపారు. నిర్మాణం పనులు, రన్ వే, టెర్మినల్ బిల్డింగ్ తదితర అంశాలను శరవేగంగా పూర్తి చేసుకొని 86% ప్రోగ్రెస్ తో భోగాపురం వెళుతుందని స్పష్టం చేశారు. వాస్తవానికి ఈ సంవత్సరం సెప్టెంబర్ 10వ తారీఖు కి 79 శాతానికి నిర్మాణ పనులు పూర్తి అవ్వాల్సి ఉండగా ఆ టార్గెట్ కు ముందుగానే నిర్మాణ పనులు ముందుకు వెళ్తూ ఉన్నాయని స్పష్టం చేశారు. వర్షాకాలంలో ఎదురవుతున్న ఇబ్బందులను జిఎంఆర్ సంస్థ ముందుగానే గుర్తించి అందుకు తగ్గట్టుగానే పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. టెర్మినల్ బిల్డింగ్ 79% పనులు పూర్తి చేసుకుందని, యాక్సిస్ రోడ్స్ 68% పనులు పూర్తి చేసుకున్నాయని తెలిపారు.



వీటన్నింటిని ముందుగా నిర్ణయించిన షెడ్యుల్ కన్నా ముందుగానే పూర్తి పటిష్టతతో పూర్తి చేసే దిశగా వెళ్తున్నామని తెలిపారు. విశాఖ పట్నం నుండి విమానాశ్రయం ను తీసుకుపోతున్నామన్న ఆందోళన ఎవ్వరికి అవసరం లేదని, స్పష్టమైన కార్యాచరణతో మునుపటికంటే వేగంగా, భోగాపురం విమానాశ్రయానికి చేరుకునే ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇందుకోసం ముందుగానే ఏడు పాయింట్లను ఎంచుకున్నామని, ఆ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ తగ్గించడం, రోడ్డు విస్తరణ చెయ్యడం వంటి అంశాల ద్వారా మరింత వేగంగా భోగాపురం కు చేరుకునే అవకాశం ఉందని తెలిపారు.విమానాశ్రయానికి రోడ్ కనెక్టివిటిని సైతం పెంచుతున్నామని స్పష్టం చేశారు. ట్రాఫిక్ డైవర్షన్ రోడ్ ఎక్స్టెన్షన్ ద్వారా విశాఖపట్నం నుంచి సైతం సులభంగా విమానాశ్రయానికి చేరుకునేలా భీమిలి, తాళ్లవలస, పరదేశి పాలెం, ఆనంద పురం, వేపగుంట, వివిధ పాయింట్ల దగ్గర రోడ్డు విస్తరణ, ట్రాఫిక్ తగ్గింపు అంశాలపై దృష్టి సారించామని తెలిపారు. విశాఖపట్నం వాసులు తమ నుంచి ఎయిర్ పోర్ట్ ను దూరంగా తీసుకుపోతున్నారు నా అనుమానం అవసరం లేదని ఈ ఏడు పాయింట్లు క్లియర్ చేయడం ద్వారా మరింత చేరువ అవుతారని అన్నారు. అలాగే విశాఖపట్నం సిటీ నుండి హైవేకు మెట్రో కారిడార్ నిర్మాణం చెయ్యడం చంద్రబాబు దూర దృష్టి కి నిదర్శనం అని అన్నారు. అది కూడా పూర్తయితే మరింత త్వరగా భోగాపురం కు చేరుకునే అవకాశం ఉందని తెలిపారు. వీటితోపాటు భువనేశ్వర్ నుండి విశాఖపట్నం వరకు ఆరు లైన్ల బీచ్ కారిడార్ కోసం కూడా శరవేగంగా స్పష్టమైన డిపిఆర్ తో ముందుకు వెళుతున్నామని అది పూర్తయితే మరిన్ని బహుళ ప్రయోజనాలు చేరువవుతాయని స్పష్టం చేశారు. వీలున్నంత తీరానికి దగ్గరగా బీచ్ కారిడార్ నిర్మాణం అవుతుందని.. దీనికి డిపిఆర్ కూడా ఆల్రెడీ ప్రిపేర్ అయిందని స్పష్టం చేశారు. భోగాపురం ఎయిర్పోర్ట్ మూడు జిల్లాలకు వినియోగంతో పాటు ఉత్తరాంధ్రకు ఆయువుపట్టుగా నిలుస్తుందని తెలిపిన రామ్మోహన్ నాయుడు.. దేశంలోనే ఎంత అందమైన ఏర్పాటు తాను ఎక్కడ చూడలేదని ఆనందం వ్యక్తం చేశారు. చాలా చక్కగా నిర్మాణం జరుగుతోందని రామ్మోహన్ నాయుడు తన సంతృప్తిని వ్యక్తం చేశారు. జిఎంఆర్ సంస్థ కూడా స్థానికంగా చెందిన జిఎంఆర్ కు చెందినది కావడంతో మరింత ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపడుతున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా పూర్తిస్థాయి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. స్థానికంగా డ్రైనేజీ, కనెక్టివిటీ రోడ్ల విషయంలో ఫిర్యాదులు అందాయని స్థానిక నాయకత్వం అధికారులకు ఈ సమస్యపై ఇప్పటికే అవగాహన ఉందని.. వీలైనంత వేగంగా వాటిని కూడా పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. గతంలో సంవత్సరానికి 36 లక్షల కనెక్టివిటీ తో విశాఖపట్నం ఎయిర్పోర్ట్ ఉండేదని.. కానీ భోగాపురం ఎయిర్పోర్ట్ మొదటి దశ నిర్మాణం పూర్తి అయితే 60 లక్షల కనెక్టివిటీ ఒక సంవత్సరానికి సాధిస్తుందని స్పష్టం చేశారు కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన 2024 జూన్ నాటికి నెలకు రెండు లక్షల 30 వేల మంది విశాఖపట్నం ఎయిర్పోర్ట్ నుంచి వివిధ ప్రాంతాలకు ప్రజలు వెళ్ళేవారని.. తానూ కేంద్ర మంత్రిగా భాధ్యతలు తీసుకున్న తరువాత తీసుకున్న ప్రత్యేక చొరవతో ప్రస్తుతం నెలకు రెండు లక్షల డబ్బై వేలమంది ప్రయాణాలు సాగిస్తున్నారని తెలిపారు. తాను ప్రత్యేకంగా చొరవ తీసుకుని శాభారిమలై కొచ్చికి ఒక సర్వీసును, అదేవిధంగా తెలుగు రాష్ట్రాలకు చెందిన ఇరువురు గవర్నర్లు కంభంపాటి, అశోక్ గజపతిల సూచనల మేరకు.. భువనేశ్వర్, గోవా లకు సైతం సర్వీసులను ఏర్పాటు చెయ్యడం జరిగిందని అన్నారు. భోగాపురం తాను కేంద్ర మంత్రిగా భాధ్యతలు తీసుకునే సమయానికి కేవలం ఇరవై ఎనిమిది శాతం మాత్రమే పనుల పురోగతి ఉందని, ప్రస్తుతం ఎనభై ఆరు శాతం కు చేరుకుందని తెలిపారు. ఈ డిసెంబర్ కు వ్యాలిడేషన్ ఫ్లైట్ ను రన్ చెయ్యడం జరుగుతుందని స్పష్టం చేశారు. మూల పేట లో పోర్టు, భోగాపురం లో ఎయిర్ పోర్ట్, విశాఖపట్నం లో ఐటి విప్లవం ద్వారా భవిష్యత్ లో ఉత్తరాంధ్ర మరింత వృద్ధి సాధిస్తుందని స్పష్టం చేసిన రామ్మోహన్ నాయుడు.. నారా లోకేష్ ప్రత్యేక చొరవతో అభివృద్ధి మరింత వేగంగా సాగుతోందని స్పష్టం చేశారు. నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారి విషయం లో సైతం నారా లోకేష్ చూపించిన తెగువ ప్రసంశనీయం అని, దాదాపు నలభై ఎనిమిది గంటలకు పైగా ఇదే అంశం పై పూర్తిగా సమీక్షను నిర్వహించి.. యాత్రికుల సమస్యను ఒడ్డుకు చేర్చారని తెలిపారు. వారికి సురక్షితంగా విమాన ప్రయాణాన్ని ఏర్పాటు చేసి క్షేమంగా చేర్చడంలో కేంద్ర మంత్రిగా తన పూర్తి తోడ్పాటును అందించానని తెలిపారు. గతంలో కూడా ఇదే తరహాలో దేశ, విదేశాల్లో యాత్రికులు, తెలుగువాళ్ళు చిక్కుకున్న సమయంలో కూడా ఇదే తరహా స్ఫూర్తిని టిడిపి సర్కారు చూపించిందని స్పష్టం చేశారు. అనంతపురం లో జరిగిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమం ఘన విజయం సాధించిందని, ఇది కూడా జీర్ణించుకోలేని వైసిపి నేతలు.. యధావిధిగా తమపై విషం చిమ్ముతున్నారని ఎద్దేవా చేశారు. బూతులు, రెచ్చగొట్టే మాటల ద్వారా పెట్టుబడిదారులు సైతం భయపడే పరిస్థితికి రాష్ట్రం చేరుకుందని, వారి భయాలను తొలగించే పనిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టారని తెలిపారు.

## ఒకే రోజు కలెక్టర్లుగా భార్యాభర్తలు



అమరావతి :-ఇది చాలా అరుదైన దృశ్యం..! బహుశా ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇలాంటి దృశ్యం ఎప్పుడూ కనిపించలేదేమో...? సాధారంగా ఐఏఎస్కు ఎంపిక కావడమే ఒక గొప్ప. ఐఏఎస్ సాధించడానికి ఎంతో మంది ఎన్నో ప్రయత్నాలు చేసి విఫలం అవుతారు...చాలా కొద్ది మంది మాత్రమే సక్సెస్ అవుతారు. అలా విజయం సాధించిన వారికి కలెక్టర్గా పనిచేసే అవకాశం రావడం..వారి జీవితంలో మరిచిపోలేని రోజు. ఒక జిల్లాకు కలెక్టర్గా పనిచేయడం ఐఏఎస్ సాధించిన వారికో గొప్పగౌరవం. అయితే..ఇప్పుడు ఇలా ఐఏఎస్ సాధించి వివిధ హోదాలో పనిచేసిన ఇద్దరు ఐఏఎస్ భార్యాభర్తలు..ఒకే రోజు ఇద్దరూ కలెక్టర్లుగా ప్రమాణస్వీకారం చేయడం మరింత అరుదైన దృశ్యమే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కానీ...విభజిత ఆంధ్రప్రదేశ్లో కానీ..ఇటువంటి దృశ్యాలు ఎప్పుడూ కానరాలేదు. భార్యాభర్తలు ఐఏఎస్లు అయి కలెక్టర్లుగా కొందరు పనిచేసి ఉండవచ్చు. కానీ..ఒకే రోజు భార్యాభర్తలు ఇద్దరూ వేర్వేరు జిల్లాలకు కలెక్టర్లుగా పదవీస్వీకారం చేయడం మాత్రం చాలా అరుదైన సంఘటనే. అటువంటి సంఘటనే ఈరోజు జరిగింది. నెల్లూరు జిల్లా కలెక్టర్గా హిమాన్సుశుక్లా ఈరోజు పదవీబాధ్యతలు చేపట్టగా ఆయన సతీమణి కృతికాశుక్లా ఈరోజే పల్నాడు జిల్లా కలెక్టర్గా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇద్దరూ ఒకే రోజు కలెక్టర్లుగా బాధ్యతలు చేపట్టడం వారి కుటుంబంతోపాటు, బంధువులను స్నేహితులతో 2013 బ్యాచ్కు చెందిన ఈ భార్యాభర్తలు ఒకరు ఉత్తరప్రదేశ్కు చెందిన వారు కాగా మరొకరు హర్యానాకు చెందిన వారు. వీరు రాష్ట్రంలో జాయింట్ కలెక్టర్లుగా, కలెక్లర్లుగా, హెచ్ఓడిలుగా, ఇంకా ఇతర శాఖలకు అధిపతులుగా పనిచేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లా కలెక్టర్లుగా యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని భావించడంతో వీరిద్దరికీ ఒకేసారి కలెక్టర్లుగా పనిచేసే అరుదైన అవకాశం లభించింది. తమకు వచ్చిన అవకాశంతో పేదలకు సేవచేస్తామని, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తామని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తమపై పెట్టిన బాధ్యతలకు న్యాయం చేస్తామని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. కాగా రాజకీయంగా సున్నితమైన నెల్లూరు జిల్లాలో హిమాన్షు శుక్లా పని కత్తిమీదసాములాంటిదే. అయితే..వివిధ హోదాల్లో పనిచేసిన ఆయన ఇక్కడ కూడా విజయవంతం అవుతాడనడంలో ఎటువంటి సందేహం లేదు. ఫ్యాక్షన్ రాజకీయాలకు నిలయమైన పల్నాడు జిల్లాలో ఆయన భార్య కృతికాశుక్లాకు పలు ఛాలెంజ్లు ఎదురుకానున్నాయి. జిల్లా మొత్తం టిడిపి ఎమ్మెల్యేలే ఉన్న ఈ జిల్లాలో కలెక్టర్గా పనిచేయడం సవాల్తో కూడుకున్నదే. ఏది ఏమైనా..దంపతులు ఇద్దరూ..ఒకేసారి కలెక్టర్లుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన వైనం..మీడియాలో హైలెట్ అవుతోంది.

# సమాచార పౌర సంబంధాల అధికారివారి కార్యాలయంచే జారీ చేయబడింది

పత్రికా ప్రకటన గుంటూరు 13, సెప్టెంబర్ 2025 :- శనివారం ఉదయం కలెక్టర్ కార్యాలయం లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ గా ఏ. తమీమ్ అన్సారియా ప్రభుత్వ బాధ్యతలు స్వీకరించారు . ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన బదిలీల్లో తమీమ్ అన్సారియ గుంటూరు జిల్లా కలెక్టర్ గా నియమింపబడ్డారు .జిల్లా కలెక్టర్ ప్రభుత్వ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ గుంటూరు జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. నాకు గుంటూరు జిల్లా కలెక్టర్ గా అవకాశమిచ్చిన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నా అన్నారు . ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక పిజిఆర్ఎస్ ద్వారా ప్రజల సమస్యలను పూర్తిగా పరిష్కరించి ,సమర్థవంతంగా పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు .అదేవిధంగా ఎక్కువ ఫీల్డ్ విజిట్స్ కు ప్రయారిటీ ఇచ్చి ఫీల్డ్ కు వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకొని అర్థం చేసుకొని సమర్థవంతంగా పరిష్కరించడానికి ప్రయత్నిస్తానన్నారు .ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు . అదేవిధంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు కృషి చేస్తానన్నారు. అర్హులైన ప్రజలకు అందేలా ప్రజలు పూర్తిగా సంతృప్తి చెందేలా సమర్థవంతంగా అమలు చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులకు వేగవంతంగా పూర్తిచేయడం జిల్లా స్వర్ణాంధ్ర విజన్ యాక్షన్ ప్లాన్ ప్రకారం జిడిపిని పెంచడానికి ప్రత్యేక శ్రద్ధ చేపట్టటం జరుగుతుందన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఎన్జీవోలు, మీడియా ప్రతినిధులు మీ అందరి సలహా సహకారంతో కలిసేటట్టుగా పనిచేసే గుంటూరు జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడానికి మనస్ఫూర్తిగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహ ,జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ కే ఖాజావలి. గుంటూరు రెవిన్యూ డివిజనల్ అధికారి కె శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో పూర్ణచంద్రరావు, జిల్లా పరిషత్ సీఈవో జ్యోతి బసు, పి డి ఆర్ డి ఏ విజయలక్ష్మి, డిఇఓ ఈ రేణుక, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి, జి జి హెచ్ సూపర్డెంట్ డాక్టర్ ఎస్ ఎస్ వి రమణ, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి మురళీధర్, డిపిఓ నాగ సాయికుమార్, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దుర్గాబాయి, పిడి మెప్మా విజయలక్ష్మి, పి డి ఐ సి డి ఎస్ ప్రసూన, డి డి హార్టికల్చర్ రవీంద్రబాబు, కలెక్టర్ కార్యాలయం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## 18 ఏళ్లుగా న్యాయం కోసం పోరాడుతున్నాం

● సీబీఐ కూడా న్యాయం చేయలేకపోయింది
● ఆయేషా మీరా తల్లి ఆవేదన ● 19 న సి.బి.ఐ కోర్టుకు రావాలని నోటీసులు ● విచారణలో తీవ్ర జాప్యం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి విజయవాడ సీబీఐ కోర్టులో ఈ నెల 19న విచారణకు రావాలని నోటీసులు అందాయని ఆయేషా మీరా తల్లి షంషాద్ బేగం తెలిపారు. తెనాలిలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. 18 ఏళ్లుగా న్యాయం కోసం పోరాడుతున్నా.. విచారణలో తీవ్ర జాప్యం జరుగుతోందన్నారు. ఈ కేసులో సత్యంబాబు నిర్దోషి అని తాము నమ్ముతున్నట్లు చెప్పారు. మళ్లీ సత్యంబాబుపై కేసు పెట్టి తమను అభిప్రాయం అడగటమేంటని ప్రశ్నించారు."కేసు విచారణ ముగిసిందని జూన్లోనే సీబీఐ సీల్డ్ కవర్ నివేదికను హైకోర్టుకు ఇచ్చింది. రిపోర్టు కాపీలను మాకు ఇవ్వకుండా కేసు గురించి అభిప్రాయం చెప్పాలంటే ఎలా? స్వయం ప్రతిపత్తి సంస్థ అయిన సీబీఐ కూడా మా బిడ్డకు న్యాయం చేయలేకపోయింది. మత సంప్రదాయాలను పక్కనపెట్టి ఆయేషా మీరా రీ పోస్టుమార్టానికి సహకరించాం.ఆయేషా మీరా హత్యకు గురయ్యారు. ఈ కేసులో సత్యంబాబును 2008 ఆగస్టులో అరెస్టు చేశారు. విజయవాడ మహిళా సెషన్స్ కోర్టు అతడికి జీవితఖైదు విధించగా, 2017 మార్చి 31న హైకోర్టు ఈ కేసును కొట్టివేసి సత్యంబాబు నిర్దోషి అని తీర్పు ఇచ్చింది. దీనిపై ఆయేషా కేసు విషయంలో ప్రభుత్వానికి కూడా బాధ్యత ఉంది. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, హోం మంత్రి, డీజీపీ స్పందించాలి" అని షంషాద్ బేగం తెలిపారు.2007 డిసెంబరు 27న రాత్రి ఇబ్రహీంపట్నంలోని మహిళల వసతిగృహంలో ఆయేషా మీరా హత్యకు గురయ్యారు. ఈ కేసులో సత్యంబాబును 2008 ఆగస్టులో అరెస్టు చేశారు. విజయవాడ మహిళా సెషన్స్ కోర్టు అతడికి జీవితఖైదు విధించగా, 2017 మార్చి 31న హైకోర్టు ఈ కేసును కొట్టివేసి సత్యంబాబు నిర్దోషి అని తీర్పు ఇచ్చింది. దీనిపై ఆయేషా తల్లిదండ్రులు హైకోర్టును ఆశ్రయించగా కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించారు. 2018లో పునఃదర్యాప్తు బాధ్యతలు తీసుకున్న సీబీఐ మూడునెలల క్రితం నివేదికను హైకోర్టుకు సమర్పించింది. నివేదికను తమకు ఇవ్వాలంటూ ఆయేషా మీరా తల్లిదండ్రులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ విషయాన్ని దిగువ కోర్టులో తేల్చుకోవాలన్న హైకోర్టు సూచన మేరకు విజయవాడలోని సీబీఐ న్యాయస్థానంలో పిటిషన్ వేసినా వారికి ఇంతవరకు నివేదిక ఇవ్వలేదు.

# వైసీపీ నేతల మాటల్లో విశ్వసనీయత లేదు

● అమరావతి విషయంలో అందితే జుట్టు, అందకపోతే కాళ్ళు ● అధికారంలో ఉన్నప్పుడు తప్పుడు ప్రచారం ● ఇప్పుడేమో అమరావతే రాజధాని ఉంటుందంటున్నారు. ● వైసీపీ నేతల మాటల్లో విశ్వసనీయత లేదు. ● శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు అమరావతి రాజధానిపై తప్పుడు ప్రచారం చేసి, ఇప్పుడేమో అమరావతే రాజధానిగా ఉంటుందనడం వైసీపీ నేతల నక్కజిత్తులను తెలియజేస్తోందని శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ తెలిపారు. అప్పుడేమో అమరావతిని భ్రమరావతి అన్నారు. ఇప్పుడు అమరావతే రాజధానిగా ఉంటుందని నక్క వినయాలు ప్రదర్శిస్తున్నారు. దీన్ని బట్టి మోసానికి ప్రతిరూపం జగన్ అని అనిపిస్తోంది. వైసీపీ నాయకుల మాటలకు విశ్వసనీయత లేదు, మాట మారుస్తారు, మడమ తిప్పుతారు. నక్క జిత్తులను ప్రదర్శిస్తారని మంగళగిరి పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆయనింకా మాట్లాడుతూ..వైసీపీ నాయకుడు సజ్జల రామకృష్ణారెడ్డి ఇటీవల అమరావతి రాజధాని మీద కొత్త భాష్యం చెప్పారన్నారు. అసలు సజ్జల అర్హత ఏమిటి? గతంలో తాడేపల్లి గుమస్తాగా పేరుపొందాడు. ఇప్పుడు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. అమరావతే రాజధానిగా ఉంటుందంటున్నారు. 2019 లో జగన్ మాట్లాడిన మాటలను మరోసారి సజ్జల చెప్పారు. 2019లో జగన్ కు అమరావతే రాజధాని గా ఉంచాలని ఆలోచించాడని 2024 లో విశాఖపట్నం రాజధానిగా ఉంటుందని, అక్కడ నుంచి పరిపాలన సాగించాలని అనుకున్నాడని అన్నారు. అయితే ప్రస్తుతం మళ్లీ , 2029 ఎన్నికల తర్వాత అమరావతి నుంచే పరిపాలన సాగిస్తారని చెప్పారు. ఇలా ఇన్ని రకాలుగా మాట్లాడారు. సజ్జల ఈ వేటు న్యూస్ కాంక్లేవ్ కార్యక్రమంలో నాలుక మడతేసే మాటలు మాట్లాడారు. వీటన్నింటిని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. విధానపరమైన విధానాలు ప్రకటించే హక్కు సజ్జలకు లేదు. ఒకవేళ మాట్లాడాలంటే జగన్ మాట్లాడాలి. జగన్, సజ్జల లు మోసానికి ప్రతిరూపం.సజ్జల ప్రజల్ని మరోసారి మోసం చేయడానికి సిద్ధమయ్యారని ఆయన ప్రకటన ద్వారా తెలుస్తోంది. 2014-19 కాలంలో అసెంబ్లీ లో రాజధాని నిర్ణయం జరుగుతున్నప్పుడు రాజదానికి సంబంధించి జగన్ మాట్లాడుతూ.. అసలే రాష్ట్రం చిన్నదైంది. ప్రాంతాలమధ్య చిచ్చు పెట్టదలచుకోలేదు. రాజధానిని గుంటూరు-విజయవాడ మధ్య ఎక్కడైనా పెట్టండి.. కనీసం 30 వేల ఎకరాలకు తగ్గకుండా చూడండి అన్నారు. వైసీపీ సంపూర్ణంగా మద్దతిస్తోందని చెప్పారు. 2019 ఎన్నికలకు వెళ్తున్నప్పుడు అమరావతి ప్రాంతంపై జగన్ కు ప్రేమ ఉంది. ఇల్లు కట్టుకున్నారు. వైసీపీ పార్టీ ఆఫీస్ కూడా ఇక్కడే ఉంది. చంద్రబాబుకు ఈ ప్రాంతవాసులపై ప్రేమలేదు. అందుకే ఆయన ఈ ప్రాంతంలో ఇల్లు కూడా కట్టుకోలేదని టీడీపీ అధికారంలోకి వస్తే రాజధాని అమరావతిలో లేకుండా వేరే చోటికి మార్చేస్తారని దుష్ప్రచారం చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన 3 నెలల్లో జీఎన్ రావు, బోస్టన్ కమిటీ, ఇలా రకరకాల కమిటీలు వేశారు.ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా కొత్త ఆలోచనతో ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టే ఆలోచనతో మూడు రాజధానులంటూ కొత్త ఆలోచనను తెరపైకి తీసుకొచ్చారు. ప్రస్తుతమేమో రాజధాని అమరావతే అంటున్నారు. ప్రజలు ఈ మాటల్లోని గూఢార్థాన్ని అర్థం చేసుకోవాలి. సజ్జల ఓ జిత్తులమారి నక్క అని ప్రజలు గ్రహించాలి. కొత్తగా బిల్డింగులు కట్టాల్సిన పనిలేదు, పరిపాలనకు ఉన్న బిల్డింగులు సరిపోతాయంటున్నారు. 2014-19 మధ్య రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి ని చూడకుండానే రాజధానికి ఒక్క ఇటుక కూడా వేయలేదని మాట్లాడారు. ఆ తర్వాత మీరేమైనా కట్టారా? ఒక్క ఇటుకైనా పెట్టారా? రాజధానికి సరిపోతాయన్నప్పుడు చంద్రబాబు సెక్రటేరియేట్ కట్టారు. రుషి కొండకు గుండు కొట్టి కొన్ని వందల కోట్లు ఖర్చుచేశారు. ఏ ముఖం పెట్టుకొని మళ్లీ అమరావతి రాజధాని అంటున్నారు. ఉన్న బిల్డింగులు సరిపోతాయన్న అసత్య ప్రచారాలు చేస్తున్నారు. మొన్నటి వరకు రాజదాని మునిగిపోతుందన్నారు. ఇప్పుడు అమరావతి రాజధానిగా ఉంటుందంటున్నారు. ఇలా మీరు అనేక దుష్ప్రచారాలు చేశారు. అమరావతి రాజధాని నిర్మాణాలకు సరైన ప్రాంతం కాదని బొత్స సత్యనారాయణ గతంలో దొంగ సర్టిఫికెట్లు కూడా సృష్టించడం జరిగింది. ఒక నాయకుడేమో అమరావతి స్మశానమని, తమ్మినేని సీతారామయ్య అమరావతి ప్రాంతం ఎడారి అన్నారు. భజన కొట్టే వేశ్యల రాజధాని అని ఇంకొక నాయకుడు మాట్లాడారు. 2014-19లో ఇన్ సైడర్ ట్రేడింగ్ జరిగిందని కూడా మాట్లాడారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ 5 ఏళ్లలో ఈ విషయాలను నిరూపించలేకపోయారు. జగన్ కు ఈ ప్రాంతపై ద్వేషం ఉంది., పగ ఉంది. కోపంఉంది. అందుకే మూడు ముక్కల ఆట ఆడారు. మూడు రాజధానులు చేస్తామన్న మీరు ఇప్పుడు మాట మార్చారెందుకు? జగన్ అమరావతి అందరికి అనువైన ప్రాంతమని ఒప్పుకోలేదా? సా జగన్ మీ మాటలు నమ్మేదెలా? మీ మాటల్లో విశ్వసనీయత ఏదీ మాట తప్పం, మడమ తిప్పం అని చెప్పి మాట తప్పారు. మడమ తిప్పారు. ఎన్నికలకు ముందు సంపూర్ణ మద్యపాన నిషేదం విధిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన వైసీపీ మద్యం కుంభకోణాలకు పాల్పడింది. కుంభకోణానికి పాల్పడినవారు రాష్ట్రమంతా ఉన్నారని రుజువౌతోంది.గతంలో జగన్ సీపీఎస్ రద్దు చేస్తామని అధికారంలోకి వచ్చి మాట మార్చారు. జగన్ జనం ముందుకు వచ్చి అమరావతిపై మాట్లాడాలి. మూడు ప్రాంతాల్లో బహిరంగ సభలు పెట్టి ప్రజలకు క్షమాపణ చెప్పాలి. 2014లో అమరావతిపై పూర్తి మద్దతు ఇచ్చి ... అధికారంలోకి వచ్చిన మూడు నెలలోనే మాట మార్చారు.అమరావతిపై అంత ప్రేమ ఉంటే 2019-24 మధ్య ఒక్క బిల్డింగ్ కూడా కట్టలేదే? రిషికొండకు గుండు కొట్టి.. వందల కోట్లు ప్యాలెస్ కు తగలేశారు. నాడు అమరావతి భవనాలు కట్టడానికి పనికి రాదని, రాజధాని నీటితో మునిగిపోతుందని విష ప్రచారం చేసి నేడు అమరావతే రాజధాని ఉంటుందని అంటున్నారు. గతంలో మీ పార్టీ నాయకులు అమరావతి రైతులను తీవ్రంగా అవమానించారు. అడుగడుగునా చిత్రహింసలు పెట్టారు.

## భారత సంస్కృతి పయనమెటు?

భారతదేశం అనే దేశం వేల సంవత్సరాల నుండి ఒకే ఒక ప్రత్యేకతను కాపాడుకుంటూ వచ్చింది. అది కుటుంబ వ్యవస్థ. కుటుంబం అనేది కేవలం ఒక సాంఘిక వ్యవస్థ మాత్రమే కాదు, ఒక ఆధ్యాత్మిక విలువల కేంద్రం, ఒక ఆర్థిక భరోసా వ్యవస్థ, ఒక నైతిక బలం. తల్లిదండ్రులు, పిల్లలు, బంధువులు బీ అందరూ కలిసి జీవించే సమాజం మనకు శక్తిని ఇచ్చింది. ఆధునికత, శాస్త్ర సాంకేతికత, గ్లోబలైజేషన్ వచ్చినప్పటికీ భారతీయ కుటుంబ వ్యవస్థలోని విలువలు ఇంకా ప్రాముఖ్యత కలిగి ఉన్నాయి. కానీ ఈ వేగంగా మారుతున్న సమాజంలో కొత్త సవాళ్లు కూడా వస్తున్నాయి. వాటిలో కొన్ని మన విలువలను కదిలిస్తున్నాయి.

కేరళలో కొంతమంది వ్యక్తులు భార్యల మార్పిడి అనే ఆచారాన్ని అనుసరిస్తూ ఉండటం వెలుగులోకి వచ్చింది. ఈ వ్యవహారంలో ఒక జంట మధ్య విభేదాలు తలెత్తి, పోలీసు వద్ద ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన సమాజ దృష్టిని ఆకర్షించింది. ఫిర్యాదు ప్రకారం, భార్యల మార్పిడి అనే అంశం అక్కడ ఒక వర్గంలో జరుగుతోందని, అది వారి వ్యక్తిగత సంబంధాలను, కుటుంబాన్ని పూర్తిగా దెబ్బతీసిందని వివరించారు. ఈ కేసు బయటకు రావడంతో మామూలు ప్రజలలోనే కాదు, సామాజిక శాస్త్రవేత్తలు, మానసిక శాస్త్ర నిపుణులు, న్యాయవేత్తలు కూడా చర్చ ప్రారంభించారు. ఇలాంటి ఘటన ఒక్క కేరళలోనే కాకుండా, అప్పుడప్పుడు దేశంలోని ఇతర ప్రాంతాల్లో కూడా బయటపడుతుంది. కానీ మన సమాజం ఇంకా సంప్రదాయ కుటుంబ విలువల మీద నిలబడి ఉన్నందున, ఇది పెద్ద ఎత్తున విస్తరించలేకపోయింది. అయినప్పటికీ, ఈ ఒక్క సంఘటనే సమాజానికి ఒక హెచ్చరికలా నిలుస్తోంది. ఎందుకంటే ఒకవైపు మనం ఆధునికతను అంగీకరిస్తున్నాము, మరోవైపు ఆ ఆధునికత పేరుతో కొన్ని సంస్కృతులు మన మూలాలను కదిలిస్తున్నాయి. భార్యల మార్పిడి వంటి సంస్కృతులు పాశ్చాత్య దేశాల్లో ఎక్కువగా చర్చించబడతా యి. అక్కడి సమాజాలు వ్యక్తిగత స్వేచ్ఛ, శారీరక సంబంధాలపై స్వాతంత్ర్యాన్ని ఎక్కువగా ప్రోత్సహిస్తాయి. కానీ భారతదేశంలో వివాహం అనేది కేవలం ఇద్దరి వ్యక్తుల మధ్య ఒప్పందం కాదు. అది ఒక పవిత్రమైన బంధం, కుటుంబాల మధ్య నమ్మకం, సమాజంలో గౌరవానికి ప్రతీక. ఇలాంటి సందర్భంలో భార్యల మార్పిడి అనే ఆచారం కేవలం వ్యక్తులకే కాదు, మొత్తం కుటుంబ వ్యవస్థకు ఒక సవాలు. కేరళ ఘటనలో ఫిర్యాదు చేసిన వ్యక్తి ప్రకారం, మొదట్లో "అంగీకారం" ఉన్నట్టుగా చూపించినా, క్రమంగా అది మానసిక ఒత్తిడి, బలవంతం, అవమానం వైపు దారితీసింది. ఇలాంటి సంబంధాలు నిలబడవు, చివరికి విభేదాలు, మానసిక క్షోభ, పోలీసు కేసులు తప్పవు. ఈ సంఘటన ఒక స్పష్టమైన పాఠాన్ని నేర్పుతుంది . వ్యక్తి గత స్వేచ్ఛ పేరుతో మనం సంప్రదాయ వ్యవస్థలను ధ్వంసం చేస్తే, చివరికి సమాజానికి నష్టం జరుగుతుంది. ఇంకా ఒక ముఖ్యమైన అంశం పిల్లల విషయం. ఒక కుటుంబంలో తల్లిదండ్రులు స్థిరంగా, నమ్మకంగా, పరస్పరం గౌరవంతో ఉండకపోతే పిల్లల పెంపకం ఎలాంటి మలుపు తిరుగుతుంది? పిల్లలు చిన్న వయసులోనే గందరగోళంలో పడతారు. తల్లిదండ్రుల మధ్య నమ్మకం లేకపోవడం పిల్లలకు అసురక్షిత భావన కలిగిస్తుంది. వారి మానసిక వికాసం దెబ్బతింటుంది. కాబట్టి ఇలాంటి సంస్కృతులు కేవలం ఇద్దరు పెద్దల మధ్య "ఒప్పందం"గా కనిపించినా, అది మొత్తం ఒక తరం భవిష్య త్తును ప్రభావితం చేస్తుంది. మన సమాజం ఇలాంటి ఘటనల ద్వారా ఆలోచించాలి. మనం ఆధునికతను అంగీకరించకూడదా? ఖచ్చితంగా అంగీకరించాలి. కానీ ఆధునికత అంటే మన విలువలను ధ్వంసం చేయడం కాదు. ఆధునికత అంటే సమాన హక్కులు, లింగ సమానత్వం, విద్య, ఆరోగ్యం, అవకాశాలు అందరికీ అందించడం. కానీ ఆధునికత పేరుతో వివాహం అనే పవిత్ర బంధాన్ని కేవలం శారీరక సంబంధాలకే పరిమితం చేస్తే, అది మన సంస్కృతికి తగదు.

ఇలాంటి భార్యల మార్పిడి లేదా "స్వాపింగ్" వంటి సంస్కృతులు ఎందుకు పుడతాయి అన్న ప్రశ్న సమాజానికి అత్యంత కీలకం. ఒకవైపు ఆధునికత పెరుగుతూ ఉంది, మరోవైపు సంబంధాల విలువ తగ్గుతూ ఉంది. కొన్ని వర్గాలు వివాహాన్ని ఒక పవిత్ర బంధంగా కాకుండా, కేవలం వ్యక్తిగత కోరికల తీరుగా మాత్రమే చూడడం మొదలుపెడుతున్నాయి. ఇది పాశ్చాత్య సమాజాల ప్రభావం, ఇంటర్నెట్ ద్వారా అందుబాటులోకి వచ్చే సమాచార వాతావరణం, శారీరక సంబంధాలపై సులభమైన అవగాహన. భారతదేశంలో సాంప్రదాయంగా వివాహం కేవలం ఇద్దరు వ్యక్తుల మధ్య ఒప్పందం కాదు. అది కుటుంబాల మధ్య బంధం. కాబట్టి అందులో నమ్మకం, విశ్వాసం, గౌరవం అనేవి కేవలం ఒకరి కోసం కాదు, రెండు కుటుంబాల గౌరవం కోసం. కానీ ఆధునికత పేరుతో స్వేచ్ఛను తప్పుగా అర్థం చేసుకోవడం జరుగుతోంది. స్వేచ్ఛ అంటే నియమాలు లేకుండా నడవడం కాదు. స్వేచ్ఛ అంటే బాధ్యతతో కూడిన ఎంపికలు చేయగలగడం. ఈ బాధ్యత లేకుండా తీసుకునే నిర్ణయాలు చివరికి సమాజానికి హాని చేస్తాయి. ఇలాంటి సంస్కృతులు సమాజంపై ప్రభావం చూపే విధానం చాలా లోతైనది. మొదటగా, వివాహం అనే సంస్థపై నమ్మకం దెబ్బతింటుంది. ఒక సంబంధంలో ఒక మూడో వ్యక్తి లేదా అనేక వ్యక్తులు ప్రవేశిస్తే, అది కేవలం శారీరక స్థాయిలోనే కాదు, మానసిక స్థాయిలో కూడా నమ్మకాన్ని ఛిద్రం చేస్తుంది. ఈ విధంగా సంబంధాల పవిత్రత క్రమంగా కనుమరుగవుతుంది. ఫలితంగా విడాకుల రేట్లు పెరుగుతాయి, దాంపత్య జీవితం అస్థిరంగా మారుతుంది. రెండవది, ఇలాంటి సంస్కృతులు వ్యక్తుల మానసిక ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేస్తాయి. మొదట్లో ఉత్సాహంగా అనిపించే ఈ తరహా "ప్రయోగాలు" క్రమంగా అసూయ, అనుమానం, నిరాశ, నిందలు, ఆత్మహత్యాసంకల్పాలు వంటి తీవ్రమైన పరిణామాలకు దారితీస్తాయి. ఎందుకంటే మనసు, సంబంధం అనే అంశాలు కేవలం శారీరక కోరికలతో నడవవు. అందులో గౌరవం, విశ్వాసం, ప్రేమ అన్నివి మిళితమై ఉండాలి. ఇవి లేకపోతే మనసు శూన్యంగా మారుతుంది. మూడవది, చట్టపరంగా కూడా ఇలాంటి సంస్కృతులు సమస్యలను సృష్టిస్తాయి. భారతీయ న్యాయవ్యవస్థలో వివాహం, వ్యభిచారం, లైంగిక సంబంధాలపై స్పష్టమైన నిబంధనలు ఉన్నాయి. స్వాపింగ్, కోలివింగ్ వంటి ఆచారాలు స్వచ్ఛందంగానే ఉన్నా, చిన్న తప్పుబాటు కూడా పోలీసు కేసులకు దారి తీస్తుంది. బలవంతం, మానసిక ఒత్తిడి, మోసం వంటివి ఉంటే చట్టం వాటిని శిక్షార్హంగా చూస్తుంది. కాబట్టి వ్యక్తిగతంగా "ఒప్పందం" చేసుకున్నా, అది సామాజికంగా, చట్టపరంగా ఎప్పుడూ స్థిరంగా నిలబడదు. నాలుగవది, సమాజంలో విలువల బలహీనతకు ఇది కారణం అవుతుంది. ఒక సమాజం నిలబడేది నమ్మకం, బాధ్యత, నైతికతల మీద. కానీ ఇవి క్రమంగా కూలిపోతే, సమాజం వ్యక్తిగత కోరికల వలలో చిక్కుకుంటుంది. ఫలితంగా దోపిడీలు, నేరాలు, అవమానాలు, కుటుంబ విభేదాలు పెరుగుతాయి. చివరికి ఒక సమాజం తన మూలాలను కోల్పోతుంది. ఐదవది, ఇలాంటి సంస్కృతులు తరచూ సాంకేతికత వల్ల పెరుగుతాయి. సోషల్ మీడియా, వెబ్సైట్లు, ఆన్లైన్ కమ్యూనిటీలు ఇలాంటి ఆలోచనలకు వేదికగా మారుతున్నాయి. మన సమాజం ఇంకా ఈ కొత్త ఆన్లైన్ ప్రపంచానికి పూర్తిగా సిద్ధం కాలేదు. ఆరవది, మానసిక శాస్త్ర దృష్టిలో కూడా ఒక వ్యక్తి ఇలాంటి సంస్కృతిలో ఎక్కువకాలం సంతోషంగా ఉండలేడు. ఎందుకంటే మనుషుల మనసు శాశ్వతమైన బంధాన్ని, స్థిరమైన ప్రేమను కోరుకుంటుంది. అది అందకపోతే అసంతృప్తి పెరుగుతుంది. ఈ అసంతృప్తి చివరికి నేరాలకు, మానసిక వ్యాధులకు, విభేదాలకు దారి తీస్తుంది. భారతీయ కుటుంబ వ్యవస్థలో పిల్లల పెంపకం అత్యంత కీలకమైన అంశం. పిల్లలు తల్లిదండ్రులను చూసి నేర్చుకుంటారు. తల్లిదండ్రులు ఎలా జీవిస్తే, పిల్లలు కూడా అదే మార్గాన్ని అనుసరిస్తారు. కాబట్టి ఒక కుటుంబంలో తల్లిదండ్రులు అనైతిక సంస్కృతులను అంగీకరిస్తే, పిల్లలు సంబంధాల విలువను కోల్పోతారు. వారు ప్రేమ, నమ్మకం, బాధ్యతల కంటే కేవలం స్వార్థ కోరికలను మాత్రమే ప్రాముఖ్యత ఇస్తారు. ఇది సమాజానికి అత్యంత ప్రమాదకర దిశ. పిల్లలు సరైన వాతావరణంలో పెరిగితేనే మంచివారవుతారు. ఒక స్థిరమైన కుటుంబం, ప్రేమతో కూడిన తల్లిదండ్రులు, విలువలను నేర్పించే వాతావరణం పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుతుంది. కానీ ఇలాంటి అసాంప్రదాయ సంస్కృతులు కుటుంబాన్ని విరగగొడితే, పిల్లలు తల్లిదండ్రుల మధ్య విభేదాలను, అనుమానాలను, అస్థిరతను చూసి పెరుగుతారు. దీని వల్ల వారిలో మానసిక సమస్యలు, ఆత్మవిశ్వాస లోపం, సమాజంపై నమ్మకం కోల్పోవడం జరుగుతుంది. భారతీయ సమాజానికి పరిష్కారం ఒక్కటేవిలువల ఆధారంగా పిల్లల పెంపకం. మన సంస్కృతి, మన ఆచారాలు, మన తాత్వికత అన్ని కూడా వైవాహిక బంధాల మీదే ఆధారపడి ఉన్నాయి. ఉపనిషత్తులనుంచి గాంధీజీ వరకూ అందరూ "కుటుంబం సమాజానికి పునాది" అని చెప్పారు. కాబట్టి ప్రతి కుటుంబం తనలోని విలువలను కాపాడుకోవాలి. విద్యా వ్యవస్థలో కూడా నైతిక బోధన, జీవన విలువల పాఠాలు ఉండాలి. మీడియా కూడా ఈ అంశంలో బాధ్యతగా వ్యవహరించాలి. భారతదేశం సమాజాన్ని బలపరచుకోవాలంటే, ఇలాంటి సంస్కృతులను నిరోధించే చట్టాలు, అవగాహన కార్యక్రమాలు, కుటుంబ సలహా కేంద్రాలు ఏర్పాటు చేయాలి. వివాహం పవిత్రతను కాపాడే విధంగా సామాజిక ప్రచారాలు జరగాలి. యువతలో సంబంధాల విలువ, విశ్వాసం, పరస్పర గౌరవం అనే అంశాలను బలపరచాలి.

# పొంచి ఉన్న కుంపట్లు .. తస్మాత్ భారత్!

- ప్రపంచ వేదికపై ఎదుగుతున్న శక్తిగా భారతావని
- నేడు ఈ స్థాయికి చేరుకోవటానికి స్వీయ శక్తులను పెంచుకోవటమే కారణం
- అస్థిరంగా ప్రబలుతున్న మన పొరుగు దేశాల పరిస్థితులు
- భారత వ్యతిరేక భావజాలం మీద నిలబడ్డ దేశం పాకిస్థాన్
- ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్న దేశమని బహిరంగ విదితం


తేజస్విని
హైదరాబాద్


**భారతదేశం ఈరోజు ప్రపంచ వేదికపై ఒక ఎదుగుతున్న శక్తిగా నిలుస్తోంది. శతాబ్దాలుగా వలస పాలనతో బలహీనపడినప్పటికీ, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత క్రమంగా స్వీయ శక్తులను పెంచుకుంటూ నేటి స్థాయికి చేరుకుంది. ఆర్థిక వృద్ధి, సాంకేతికతలో ముందడుగు, రక్షణలో బలపడటం, అంతరిక్షంలో ప్రగతి, జనాభా శక్తి వంటి అనేక అంశాలు భారతదేశాన్ని ప్రపంచంలో ఒక కీలక దేశంగా నిలబె ట్టాయి. అయితే, ఈ ఎదుగుదల పయనం అంత సులభమైనది కాదు. ముఖ్యంగా, భారతదేశం చుట్టూ ఉన్న పొరుగు దేశాల పరిస్థితులు అస్థిరంగా ఉండటం, అవి ఎప్పటికప్పుడు భారత ప్రయాణాన్ని ఆపడానికి లేదా దెబ్బతీయడానికి ఉపయోగపడే కేంద్రాలుగా మారటం ఒక పెద్ద సవాలుగా నిలుస్తోంది.**

**పాకిస్తాన్ :** పాకిస్తాన్ పుట్టుక నుండే భారత వ్యతిరేక భావజాలం మీద నిలబడ్డ దేశం. 1947లో విభజన సమయంలోనే దాని మూలాలు ద్వేషంలో నాటబడ్డాయి. భారతదేశం బహుళ మత, బహుళ భాషా సమాజం మీద దేశాన్ని నిర్మించుకో వాలని నిర్ణయించుకున్నప్పుడు, పాకిస్తాన్ ముస్లిం గుర్తింపుపై ఆధారపడి ఒకే మత రాష్ట్రంగా పుట్టింది. ఈ పుట్టుక స్వయంగా అస్థిరతకు కారణమైంది. ఎందుకంటే ఒకే మతాన్ని ఆధారంగా చేసుకుని దేశాన్ని నడపాలంటే అది ఎప్పటికీ స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా ఉండదు. ఈ బలహీన పునాది మీద ఏర్పడిన పాకిస్తాన్ చరిత్ర అంతా క్రమంగా సైనిక పాలనలతో, మతాధారిత రాజకీయాలతో, తీవ్రవాదంతో నిండిపోయింది.



భారతదేశంతో పోలిస్తే పాకిస్తాన్ లోక్తంత్రాన్ని స్థిరంగా నడపలేకపోయింది. కేవలం కొద్ది దశాబ్దాల్లోనే సైన్యం అక్కడి అసలు పాలక శక్తిగా మారింది. ఎన్నిసా ర్లు ఎన్నికలు జరిగినా, ఎన్ని పౌర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినా చివరకు తుది మాట ఎప్పుడూ సైన్యానిదే. ఎందుకంటే ఆ దేశం పుట్టుక నుండే "భారత వ్యతిరేకత" అనే జాతీయతను సృష్టించుకుంది. ప్రజలకు సంక్షేమం, ఆర్థికాభివృద్ధి, సామాజిక సంస్కరణల కన్నా ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చింది భారతపై ద్వేషానికి. పాకిస్తాన్ సైన్యం ఈ భావాన్ని ఉపయోగించి తాను శక్తిని కేంద్రీకరించుకుంది.

పాకిస్తాన్ తన జాతీయ అజెండాలో "కాశ్మీర్" ను కేంద్రంగా పెట్టుకుంది. కాశ్మీర్ లేకపోతే పాకిస్తాన్ జాతీయత నశించిపోతుందని భావించింది. అందుకే 1947 తర్వాత జరిగిన యుద్ధం నుంచి 1999లోని కార్గిల్ యుద్ధం వరకు, ప్రతి దశలో పాకిస్తాన్ కాశ్మీర్ సమస్యను మతపరమైన, రాజకీయపరమైన అంశంగా ఉపయోగించుకుంది. అంతేకాకుండా ఉగ్రవాదాన్ని ఒక సాధనంగా ఎంచుకుంది. 1980లలో ఆఫ్ఘనిస్తాన్లో అమెరికా మద్దతుతో సృష్టించుకున్న జిహాదీ నెట్వర్క్ ను భారతదేశంపై మళ్లించడం ద్వారా పాకిస్తాన్ ఐఎస్ఐ కొత్త వ్యూహాన్ని నిర్మించింది. లష్కరే తోయిబా, జైష్-ఇ-మొహమ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ వంటి అనేక సంస్థలు పాకిస్తాన్ భూభాగం నుండే నడపబడ్డాయి. ఇవన్నీ భారత నగరాలపై దాడులు చేయడానికి, కాశ్మీర్లో కల్లోలం రేపడానికి ఉపయోగించబడ్డాయి.

ముంబయి 26/11 దాడులు పాకిస్తాన్ వ్యూహానికి స్పష్టమైన ఉదాహరణ. ప్రపంచానికి ఆ దాడి చూపించింది పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ఏ స్థాయిలో పెంచిం దో. అయినప్పటికీ, అమెరికా తన వ్యూహాత్మక ప్రయోజనాల కోసం పాకిస్తాన్పై కఠినంగా వ్యవహరించలేదు. ఎందుకంటే శీతల యుద్ధ కాలం నుండి అఫ్ఘాన్ యుద్ధం వరకు, పాకిస్తాన్ అమెరికాకు ఒక జియోపాలిటికల్ మిత్రుడిగా ఉపయోగపడింది. ఈ కారణంగా పాకిస్తాన్ ఎప్పుడూ "డబుల్ గేమ్" ఆడగలిగింది. ఒక వైపు అమెరికాకు తాను ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటున్నామంటూ చూపించేది, మరోవైపు అదేఉగ్రవాదులను భారతదేశంపై దాడి చేయడానికి పంపేది.

ఇటీవలి సంవత్సరాల్లో పాకిస్తాన్ ఆర్థిక సంక్షోభం స్పష్టంగా బయటపడింది. డాల ర్లు లేక ఇంధనం దిగుమతి చేయలేని స్థితి, ద్రవ్యోల్బణం 40 శాతం దాటడం, పౌరులపై పన్నుల భారముతో కల్లోలాలు రావడం %-% ఇవన్నీ పాకిస్తాన్ ఆర్థిక బలహీనతకు సూచికలు. అయినప్పటికీ, సైన్యం మాత్రం తన ఖర్చులు తగ్గించుకోలేదు. ఎందుకంటే వారి కోసం "భారత్ వ్యతిరేకత' 'నే పెద్ద పెట్టుబడి. ఉగ్రవాద నెట్వర్కులను నడపడం, అణు సామర్థ్యాన్ని పెంచుకోవడం, సైనిక వ్యయాలు పెంచుకోవడం %-% ఇవన్నీ ఆర్థికంగా కుంగిపోయిన దేశంలో కూడా కొనసాగుతూనే ఉన్నాయి.

పాకిస్తాన్ అణు సామర్థ్యం కూడా ప్రపంచానికి ఒక భయాందోళన. 1970 లలో జుల్ఫికార్ అలీ భుట్టో "మేము గడ్డి తిన్నా సరే అణు బాంబ్ తయారు చేస్తాం" అన్న మాట నిజం చేశారు. అబ్దుల్ ఖదీర్ ఖాన్ నెట్వర్క్ ద్వారా పాకిస్తాన్ అణు సాంకేతికతను అభివృద్ధి చేసుకుంది. కానీ ఈ సామర్థ్యం ఉగ్రవాదుల చెంతకు వెళ్ళిపోతుందేమో అన్న భయం ఎప్పుడూ ఉంది. భారత్కు ఇది ఒక పెద్ద భద్రతా సవాలు. పాకిస్తాన్ అణు బెదిరింపులను వాడి అనేకసార్లు భారత్ను అంతర్జాతీయంగా ఒత్తిడిలో పెట్టడానికి ప్రయత్నించింది. అమెరికా డీప్ స్టేట్ పాకిస్తాన్ను వదలలేకపోయింది. శీతల యుద్ధం సమయంలో సోవియట్ యూనియన్ను ఎదుర్కోవడానికి, అఫ్ఘాన్ యుద్ధంలో తాలిబన్లను తయారు చేయడానికి, తర్వాతి కాలంలో మధ్య ఆసియాలో ప్రభావం సాధించడానికి పాకిస్తాన్ అమెరికా చేతికి బాగా పట్టింది. ఈ కారణంగా పాకిస్తాన్ తన ద్వంద్వ ఆటను కొనసాగించగలిగింది. కానీ ఇప్పుడు అమెరికా వ్యూహం కొంత మారింది. చైనా పెరుగుదల అమెరికాకు పెద్ద సమస్యగా మారింది. ఈ నేపథ్యంలో భారత్ అమెరికాకు సహజ మిత్రుడిగా కనిపిస్తోంది. అయినప్పటికీ, అమెరికా పూర్తిగా పాకిస్తాన్ను విడిచిపెట్టలేదు. అఫ్ఘాన్ భూభాగం, ముస్లిం ప్రపంచం, చైనా-పాక్ బంధం వంటి అంశాలు అమెరికాను పాకిస్తాన్పై కొంత జాగ్రత్తగా ఉంచుతున్నాయి.

ఈ మొత్తం పరిస్థితుల్లో భారత్ ఏ విధంగా వ్యవహరించాలి అనేది ప్రధాన ప్రశ్న. మొదటగా, పాకిస్తాన్ను అంతర్జాతీయ వేదికలపై ఒంటరిని చేయడం చాలా అవసరం. ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్న దేశమని బహిరంగంగా నిరూపించడం, ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ వంటి వేదికలపై ఒత్తిడి పెంచడం భారత్ విజయవంతంగా చేసింది. రెండవది, సర్జికల్ స్ట్రైక్స్, బాలా కోట్ ఎయిర్ స్ట్రైక్స్ వంటి చర్యల ద్వారా భారత్ స్పష్టంగా చెప్పింది - ఇకపై ఉగ్రవాద దాడులను సహించబోదు. ఈ ధోరణి పాకిస్తాన్ను కొంత వెనక్కి తగ్గేలా చేసింది. మూడవది, భారత్ తన అంతర్గత భద్రతను బలపరచుకోవాలి. సరిహద్దు రక్షణ, సైబర్ భద్రత, ఇంటెలిజెన్స్ శక్తి %-% ఇవన్నీ పెంచుకోవాలి. భవిష్యత్తులో పాకిస్తాన్ మరింత బలహీనంగా మారే అవకాశం ఉంది. ఆర్థికంగా కుంగిపోతున్న పాకిస్తాన్ ఎక్కువగా చైనాపై ఆధారపడే ప్రమాదం ఉంది. ఇది భారత్కు మరో సవాలు. ఎందుకంటే చైనా-పాక్ కలయిక దక్షిణాసియాలో భారత్ను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తుంది. ఈ పరిస్థితుల్లో భారత్ ఒకవైపు తన శక్తిని పెంచుకుంటూ, మరోవైపు అంతర్జాతీయ మద్దతును సాధిస్తూ ముందుకు వెళ్లాలి.

**బంగ్లాదేశ్ :** బంగ్లాదేశ్ చరిత్ర భారతదేశంతో విడదీయరాని బంధం కలిగినది. 1971లో పాకిస్తాన్ నుండి విడిపోయి కొత్త దేశంగా అవతరించడం వెనుక ప్రధాన కారణం ఆ దేశం ప్రజలపై జరిగిన అణచివేత, హింస. పాకిస్తాన్ తూర్పు ప్రాంతంలోని బంగ్లాదేశ్ ప్రజలు భాషా, సాంస్కృతిక, ఆర్థికంగా నిర్లక్ష్యం చేయబడ్డారు. చివరకు భారతదేశం నేరుగా జోక్యం చేసుకోవడం, పాకిస్తాన్ సైన్యాన్ని ఓడించడం ద్వారా బంగ్లాదేశ్ స్వతంత్ర దేశంగా మారింది. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ ఎప్పటికీ భారతదేశానికి కృతజ్ఞతా భావంతో ఉండాలి అన్న భావన సహజమే. కానీ వాస్తవ రాజకీయాలు అంత సులభంగా ఉండవు.

బంగ్లాదేశ్ ఒకవైపు ఆర్థికంగా గణనీయమైన పురోగతి సాధించింది. రెడీమేడ్ గార్మెంట్స్ పరిశ్రమ, శ్రామికుల రిమిటెన్సులు, వ్యవసాయ రంగం అభివృద్ధి - ఇవన్నీ కలిపి దేశానికి స్థిరమైన ఆదాయం ఇచ్చాయి. దాదాపు 30 కోట్ల డాలర్ల ఎగుమతులు, ప్రపంచంలోని అనేక దేశాలకు బంగ్లాదేశ్ కార్మికులు పంపే డబ్బు ఆర్థిక వ్యవస్థకు ఊపిరిగా మారాయి. దీనివల్ల బంగ్లాదేశ్ దక్షిణాసియాలో ఒక వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా పరిగణించబడుతోంది. అయినప్పటికీ, ఈ విజయాల వెనుక లోతైన రాజకీయ అస్థిరత ఉంది. షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోవడం భారత్ కి పెద్ద దెబ్బ .ఇప్పుడు అక్కడ రాజకీయ అస్థిరత నెలకొని ఉంది. తూర్పు రాష్ట్రాల భద్రత, ఆర్థిక సంబంధాలు, గంగా నదీ నీటి పంచకం, ముస్లింలతో సంబంధాల సమతుల్యం - ఇవన్నీ బంగ్లాదేశ్తో అనుబంధమైన అంశాలు. షేక్ హసీనా నేతృత్వంలో భారత్-బంగ్లాదేశ్ సంబంధాలు గత దశాబ్దంలో గణనీయంగా మెరుగుపడ్డాయి. కానీ ఆమె ప్రభుత్వం కూలిపోవడం తో ప్రమాద శాతం పెరిగింది. శరణార్థుల సమస్య కూడా ఒక ప్రధాన అంశం. రోహింగ్యాల సమస్య బంగ్లాదేశ్లో భారీ భారంగా మారింది. లక్షలాది రోహింగ్యాలు మయన్మార్ నుంచి పారిపోయి బంగ్లాదేశ్లో శిబిరాలలో ఉంటున్నారు. ఈ పరిస్థితి అక్కడి సామాజిక-ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తోంది. ఈ అస్థిరత భారత సరిహద్దులకు కూడా వ్యాపించవచ్చు. మయన్మార్, బంగ్లాదేశ్, భారత్ త్రైకోణంలో ఈ సమస్యను పరిష్కరించకపోతే అది కొత్త సంక్షోభంగా మారుతుంది. బంగ్లాదేశ్లో ఇస్లామిక్ మౌలికవాద శక్తులు మళ్లీ మోకరిల్లే అవకాశం ఉంది. గతంలో జమాత్-ఇ-ఇస్లామీ, హుజీ వంటి సంస్థలు అక్కడ పాతుకుపోయాయి. ఇవి మళ్లీ బలపడితే భారత్ భద్రతకు నేరుగా సవాలు. ఎందుకంటే తూర్పు సరిహద్దుల ద్వారా ఉగ్రవాదులు చొరబడే అవకాశాలు ఎక్కువ. షేక్ హసీనా వీటిని అణచివేయడంలో కఠినంగా వ్యవహరించినా, భవిష్యత్తులో రాజకీయ మార్పులు వస్తే ఇవి మళ్లీ బలపడే ప్రమాదం ఉంది. ఈ మొత్తం పరిస్థితిని చూస్తే బంగ్లాదేశ్ ఒకవైపు ఆర్థిక పురోగతిని చూపుతున్నప్పటికీ, మరోవైపు రాజకీయ అస్థిరత మరియు విదేశీ శక్తుల జోక్యం దాని భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చుతున్నాయి. భారత్ కోసం ఈ దేశం స్థిరంగా ఉండటం అత్యవసరం. లేకపోతే, పాకిస్తాన్ మరియు చైనా మాదిరిగా బంగ్లాదేశ్ కూడా భారత్ వ్యతిరేక వేదికగా మారిపోవచ్చు. భారత్ తన వ్యూహంలో బంగ్లాదేశ్ను స్నేహపూర్వకంగా ఉంచుకోవడమే కాకుండా, అక్కడి ప్రజలతో సంబంధాలను బలపరచుకోవాలి. ప్రజాస్వామ్య స్థిరత్వం, ఆర్థిక సహకారం, సాంస్కృతిక బంధాలు అన్నీ కలిపి బంగ్లాదేశ్ను భారత సన్నిహిత మిత్రుడిగా ఉంచగలవు. అదే సమయంలో, చైనా మరియు ఇతర శక్తుల జోక్యాన్ని ఎదుర్కొనేందుకు వ్యూహాత్మక పెట్టుబడులు, మౌలిక వసతుల అభివృద్ధి, రక్షణ సహకారం కూడా పెంచుకోవాలి.

**శ్రీలంక :** శ్రీలంక దక్షిణాసియాలోని ఒక చిన్నదైనా అత్యంత వ్యూహాత్మక ప్రాధాన్యం కలిగిన దేశం. హిందూ మహాసముద్రం మధ్యభాగంలో ఉన్న ఈ దీవి దేశం ఎప్పటికప్పుడు అంతర్జాతీయ శక్తుల దృష్టిని ఆకర్షిస్తూనే ఉంది. భారతదేశానికి ఇది కేవలం పొరుగు దేశం మాత్రమే కాదు, భద్రతా దృష్ట్యా ఒక ప్రధాన అంశం. ఎందుకంటే శ్రీలంక సముద్రతీరాలు భారత దక్షిణానికి అత్యంత సమీపంగా ఉన్నాయి. ఆర్థికంగా, సాంస్కృతికంగా, చారిత్రకంగా కూడా భారత్తో విడదీయరాని బంధం కలిగిన ఈ దేశం, గత కొన్ని దశాబ్దాల్లో ఎదుర్కొన్న సవాళ్లు భారత్కు నేరుగా ప్రభావం చూపించాయి. ఆర్థిక అప్పుల వలలో శ్రీలంక చిక్కుకుంది . గత దశాబ్దంలో చైనా అక్కడ విస్తృతంగా మౌలిక వసతుల ప్రాజెక్టులు ప్రారంభించింది. హంబంటోటా పోర్ట్, కొలంబో పోర్ట్ సిటీ, రహదారులు, విమానాశ్రయాలు %-% ఇవన్నీ చైనా అప్పుల మీద నిర్మించబడ్డాయి. మొదట్లో ఇవి అభివృద్ధి సంకేతాల్లా కనిపించాయి. కానీ క్రమంగా ఆ అప్పులు చెల్లించలేని స్థితి వచ్చింది. చివరకు శ్రీలంక హంబంటోటా పోర్టును 99 సంవత్సరాల పాటు చైనాకు లీజ్ ఇవ్వాల్సి వచ్చింది. ఇది చైనా "అప్పుల ఉచ్చు దౌత్యం"కు ఒక క్లాసిక్ ఉదాహరణగా నిలిచింది. ఈ అప్పుల వలలో చిక్కుకోవడం వల్ల శ్రీలంక ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింది. విదేశీ మారక నిల్వలు కరువయ్యాయి. ఇంధన దిగుమతులు నిలిచిపోయాయి. విద్యుత్ కొరతలు, ఆహార కొంతలు, ధరల పెరుగుదల వల్ల ప్రజలు వీధుల్లోకి వచ్చారు. 2022లో గోటబయ రాజపక్స ప్రభుత్వాన్ని కూలదోసిన నిరసనలు శ్రీలంక చరిత్రలో అరుదైన సంఘటన. ప్రజలు అధ్యక్ష భవనాన్ని స్వాధీనం చేసుకుని, అధికారులపై కోపం వ్యక్తం చేశారు. ఈ స్థితి ఒక చిన్న దేశం ఎలా అంతర్జాతీయ వ్యూహాల బారిన పడుతుందో చూపించింది.

శ్రీలంక పరిస్థితులను ఉపయోగించుకోవడానికి చైనా మాత్రమే కాదు, అమెరికా మరియు ఇతర పాశ్చాత్య శక్తులు కూడా ప్రయత్నించాయి. అమెరికా వ్యూహాత్మకంగా శ్రీలంకను తన ఇండో-పసిఫిక్ ప్రణాళికలో భాగం చేసుకోవాలని చూస్తోంది. భారత మహాసముద్రంలో సముద్ర మార్గాల భద్రత కోసం శ్రీలంక కీలకం. అందుకే అమెరికా అక్కడ మానవహక్కులు, ప్రజాస్వామ్యం పేరిట జోక్యం చేసుకోవాలని చూస్తుంది. చైనా మాత్రం మౌ లిక వసతుల పెట్టుబడుల ద్వారా తన స్థావరాన్ని బలపరుస్తోంది. ఈ రెండు శక్తుల మధ్య పోరాటంలో శ్రీలంక ఒక బోర్డు మీద గుత్తికాయలా మారింది.

భారతదేశానికి శ్రీలంక స్థిరత్వం అత్యంత కీలకం. చరిత్రాత్మకంగా భారత్ ఎప్పుడూ శ్రీలంకతో సాంస్కృతిక సంబంధాలను కొనసాగించింది. బౌద్ధం భారతదేశం నుంచి శ్రీలంకకు వ్యాప్తి చెందింది. తమిళ-సింహాళీ సంబంధాలు దశాబ్దాలుగా కొనసాగుతున్నాయి. ఆర్థిక పరంగా కూడా భారత్ శ్రీలంకకు పెద్ద మిత్రుడు. ఇంధనం, ఆహారం, ఔషధాల సంక్షోభంలో భారత్ ఇచ్చిన సహాయం శ్రీలంకను కాపాడింది. కానీ ఈ సహాయం ఇచ్చి నప్పటికీ, చైనా ప్రభావం అక్కడ తగ్గలేదు. ఎందుకంటే రాజకీయంగా శ్రీ లంక నాయకులు "ఇండియా కార్డ్" మరియు "చైనా కార్డ్"ను తమ ప్రయోజనాలకు అనుగుణంగా ఉపయోగించుకుంటారు.

శ్రీలంకలోని రాజకీయ అస్థిరత భారత్కు ఎప్పటికప్పుడు కొత్త సమస్యలను సృష్టిస్తుంది. ఒక ప్రభుత్వ కాలంలో భారత్తో అనుకూల సంబంధాలు ఉంటాయి, మరొక ప్రభుత్వంలో చైనాకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. ఉదాహరణకు, మహింద రాజపక్స కాలంలో చైనా ప్రభావం గరిష్ఠ స్థాయిలో ఉండగా, మైత్రిపాల సిరిసేన కాలంలో కొంత భారత్ వైపు మొగ్గు చూపారు. ఈ తరహా మార్పులు భారత్కు అనిశ్చితిని పెంచుతాయి. భవిష్యత్తులో శ్రీలంకలో రెండు ప్రధాన సవాళ్లు కొనసాగుతాయి. ఒకటి ఆర్థికంగా పూర్తి గా కోలుకోవడం. అప్పుల వల నుంచి బయటపడకపోతే శ్రీలంక ఎప్పటికీ స్వతంత్ర ఆర్థిక వ్యవస్థను నిర్మించుకోలేదు. రెండవది జాతి సమస్యను పరిష్కరించడం. తమిళులకు సరైన హక్కులు ఇవ్వకపోతే, అసంతృప్తి మళ్లీ హింసాకారకమవుతుంది. ఈ రెండు అంశాలు భారత ప్రయోజనాలకు నేరుగా సంబంధించినవి. భారత్ వ్యూహం స్పష్టంగా ఉండాలి. ఒకవైపు శ్రీ లంక ప్రజలకు ఎప్పటికప్పుడు సహాయం అందించాలి, మరోవైపు రాజకీయంగా ఎవరైతే అధికారంలో ఉన్నారో వారితో బలమైన సంబంధాలు కలిగి ఉండాలి. చైనాను ఎదుర్కోవడానికి కేవలం పోటీగా మౌలిక వసతుల ప్రాజెక్టులు చేయడం సరిపోదు. ప్రజాస్థాయిలో సాంస్కృతిక, విద్యా, ఆరోగ్య రంగాలలో సహాయం చేయడం ద్వారా భారత ప్రభావం పెరగాలి.

**మయన్మార్ ,ఆఫ్ఘనిస్తాన్ ,నేపాల్,మాల్దీవులు :** మయన్మార్ ఎప్పటి నుండో సైనిక పాలన, జాతి యుద్ధాలు, శరణార్థుల సమస్యలతో వణికిపోతూ వస్తోంది. చైనా అక్కడ సైనికంగా, ఆర్థికంగా బలమైన పట్టు సాధించడం వల్ల భారత్కు ఈశాన్య సరిహద్దుల్లో నిరంతరం సవాళ్లు వస్తున్నాయి. మయన్మార్లోని తిరుగుబాటు గ్రూపులు భారత భూభాగంలో కూడా ప్రభావం చూపే ప్రయత్నాలు చేయడం కొత్త విషయం కాదు. మాల్దీవులు చిన్న దేశం అయినప్పటికీ, ఇండో-పసిఫిక్ వ్యూహంలో దాని ప్రాధాన్యం అమోఘం. ఇటీవలి కాలంలో అక్కడ చైనా మద్దతు పొందిన శక్తులు అధికారంలోకి రావడం, భారత వ్యతిరేక ప్రచారం మొదలుపెట్టడం కొత్త ఆందోళనలను కలిగించింది. సముద్ర మార్గాల భద్రతకు మాల్దీవులు కీలకం కావడం వల్ల భారత్ అక్కడ స్థిరత్వం కోరుకుంటోంది.

**ఆఫ్ఘనిస్తాన్ విషయానికి వస్తే,** అమెరికా వెనక్కి వెళ్లిన తర్వాత తాలిబన్ మళ్లీ అధికారం చేపట్టింది. ఈ పరిణామం పాక్కు మరింత బలం ఇచ్చింది. తాలిబన్-పాక్-చైనా త్రైకోణం కలిసి భారత్ను ఒత్తిడిలో పెట్టడానికి ప్రయత్నిస్తోంది. మాదకద్రవ్యాల వ్యాపారం, ఉగ్రవాదం, అంతర్జాతీయ కుట్రలు ఇవన్నీ ఆఫ్ఘాన్ భూమి నుండే నడుస్తున్నాయి.

నేపాల్ ఎప్పటి నుండో భారత్కు సన్నిహిత సంబంధాలు కలిగిన దేశం. కానీ ఇటీవలి కాలంలో చైనా అక్కడ ఎక్కువగా జోక్యం చేసుకోవడం, రాజకీయంగా విభజనలు సృష్టించడం, యువతలో భారత వ్యతిరేక భావాలను పెంచడం ఆందోళనకరం. నేపాల్ రాజకీయ అస్థిరత కూడా భారత ప్రయోజనాలకు సవాలు.

**ప్రతివ్యూహాలు :** భారత్ ఎదుగుతున్న శక్తి, ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్న దేశం. కానీ ఈ ఎదుగుదలకు అడ్డంకులు అనేకం. పొరుగు దేశాల అస్థిరత, చైనా-అమెరికా వంటి గ్లోబల్ శక్తుల ఆటలు, పాకిస్తాన్ ఉగ్రవాద నెట్వర్కు, మధ్యప్రాచ్య దోపిడీ వల, ఇవన్నీ కలిసి భారత్ను నెమ్మదింపజేయాలని, దారితప్పించాలని చూస్తున్నాయి. భారత్ ఎప్పుడూ కష్టాలను అధిగమించి మరింత బలంగా ముందుకు సాగింది. ఈ సారి కూడా అదే చేయాలి. మొదటగా, పొరుగు దేశాల అస్థిరతను మనం కేవలం సమస్యగా కాక, ఒక వ్యూహాత్మక వాస్తవంగా స్వీకరించాలి. పాకిస్తాన్లో సైన్యం ఆధిపత్యం ఎప్పటికీ ముగియదు, బంగ్లాదేశ్లో రాజకీయ సంక్షోభాలు ఆగవు, శ్రీలంక చైనా అప్పుల బారినుండి బయటపడటం కష్టం, మయన్మార్లో సైనిక-జాతి యుద్ధాలు కొనసాగే అవకాశముంది, ఆఫ్ఘనిస్తాన్ తాలిబన్ వల్ల ఎప్పటికీ స్థిరంగా ఉండదు, మాల్దీవుల్లో రాజకీయంగా చైనా-ఇండియా కార్డు ఆడుతూనే ఉంటారు, నేపాల్ ఎప్పటికీ రెండు వైపులా బలహీనపడే అవకాశం ఉంది. కాబట్టి భారత్ వీరందరినీ ఒక్కసారిగా మార్చేస్తామనుకోకుండా, ఒక్కో పరిస్థితిని వ్యూహాత్మకంగా ఎదుర్కోవాలి. ఆర్థికంగా సహా యం, సాంస్కృతికంగా అనుబంధం, భద్రతా పరంగా మృదుత్వం-కఠినత్వం కలిపిన విధానం -ఈ మూడూ సమన్వయంగా ఉండాలి. రెండవది, చైనా-అమెరికా పోటీని మనకు ముప్పుగా కాక, అవకాశంగా మార్చుకోవాలి. చైనా ఎక్కడా మౌలిక వసతులు నిర్మిస్తే, భారత్ అక్కడ మానవ సంబంధాలను, సాఫ్ట్ పవర్ను బలోపేతం చేయాలి. అమెరికా ప్రజాస్వామ్యం పేరిట జోక్యం చేసుకోవాలని చూస్తే, భారత్ స్థిరత్వం పేరుతో సమాధాన మార్గాలను సూచించాలి. మనం ఎప్పుడూ ఒక శక్తి వెనుక నిలబడకుండా, స్వతంత్రంగా ఆలోచించే శక్తిగా ఉండాలి. ప్రపంచం కూడా భారత్ను కేవలం మరో మిత్ర దేశంగా కాక, ఒక సమతుల్య శక్తిగా గౌరవించాలి.

మూడవది, పాకిస్తాన్ ఉగ్రవాద సమస్యను భారత్ కఠినంగా, కానీ తెలివిగా ఎదుర్కోవాలి. సైనిక శక్తి వాడటం ఒక్కటే పరిష్కారం కాదు. అంతర్జాతీయ వేదికల్లో పాకిస్తాన్ను ఒంటరిని చేయడం, ఆ దేశంలోనూ ప్రజాస్వామ్య వర్గాలతో సంబంధాలు పెంచడం, ఉగ్రవాదానికి నిధులు, ఆయుధాలు, సిద్ధాంతాలు అందించే కేంద్రాలను ధ్వంసం చేయడం - ఇవన్నీ సమన్వయంతో చేయాలి. దీని కోసం సైబర్ యుద్ధం, ఆర్థిక ఒత్తిడి, దౌత్య వ్యూహం అన్నీ కలిపి వాడాలి. నాలుగవది, భారత్ తన సొంత శక్తిని అంతర్గతంగా బలపరచుకోవాలి. ఏ గ్లోబల్ కుట్ర మనల్ని ఆపలేదనుకోవాలంటే, మన ఆర్థిక వ్యవస్థ, సాంకేతిక ప్రగతి, రక్షణ శక్తి, విద్యా వ్యవస్థ, జాతీయ ఐక్యత %-% ఇవన్నీ అచంచలంగా ఉండాలి. ఒకవైపు అణ్వస్త్ర శక్తి, అంతరిక్ష శక్తి, సముద్ర శక్తి పెంచుకోవాలి. మరోవైపు డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, విద్యా సంస్కరణల ద్వారా యువతను శక్తివంతం చేయాలి. అంతర్గత బలం లేకుంటే బాహ్య శత్రువులపై గెలవడం అసాధ్యం.

ఐదవది, భారత్ తన దౌత్యాన్ని మరింత దూకుడుగా, ఆత్మవిశ్వాసంగా వినియోగించాలి. బ్రిక్స్ ,క్వాడ్ ,జి20,ఎస్ సిఒబీ వంటి వేదికల్లో సమతుల్యం చూపుతూ,అంతర్జాతీయంగా నాయకత్వం వహిస్తూ, భారత్ ఒక కొత్త దిశను చూపించాలి. వలసవాద చరిత్ర, వనరుల దోపిడీ, గ్లోబల్ అసమానతలతో బాధపడుతున్న దేశాలకు భారత్ ఒక ప్రత్యామ్నాయం కావాలి. అలా చేస్తే, చైనా-అమెరికా పోటీలో మనం మధ్యలో నలిగిపోకుండా, మధ్యలోనే ఒక కొత్త శక్తిగా అవతరిస్తాం.

భారత్ తన ఎదుగుదలకు అడ్డుగోడలుగా నిలిచే సవాళ్లను బలహీనతలుగా కాక, అవకాశాలుగా చూడాలి. పొరుగు దేశాల అస్థిరత మన సరిహద్దు భద్రతను అప్రమత్తంగా ఉంచుతుంది. చైనా-అమెరికా పోటీ మన దౌత్యాన్ని పదునుపెడుతుంది. పాకిస్తాన్ ఉగ్రవాదం మన సైనిక శక్తిని మెరుగుపరచుతుంది. ఈ దారిలో ముందుకు సాగుతూ, 2047 నాటికి వికసిత భారత్ లక్ష్యం సాధ్యమవుతుంది. భారత్ గతంలో ఎన్నో దాడులను ఎదుర్కొని నిలిచింది. వలస పాలనను ఓడించి స్వాతంత్ర్యం సాధించింది. ఇప్పుడు కొత్త తరహా యుద్ధం ఎదురవుతోంది %-% ఆర్థిక, సైబర్, దౌత్య, మానసిక యుద్ధం. ఈ యుద్ధంలో కూడా భారత్ విజయం సాధిస్తే, 21వ శతాబ్దం నిజంగా భారత శతాబ్దం అవుతుంది. ఈ విశ్వాసమే మనకు శక్తి, ఈ దిశలోనే మనం పోరాడాలి.


**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎటిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి**

**మెయిల్ : suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ఐదేళ్ల కిందట షేర్ ధర 1 రూపాయి

## ఇప్పుడు రూ.98.. బంపర్ రిటర్న్!



స్టాక్ మార్కెట్లో ంా బండ్ గురించి ఎటువంటి ఖచ్చితమైన సమాచారం ఉండదు. మార్కెట్ ట్రెండ్ ఎలా ఉంటుంది..? పెట్టుబడిదారులు లాభాలు ఆర్జిస్తారా ? ఇదంతా చాలావరకు ప్రపంచ ఉద్రిక్తతలు, ప్రాథమిక అంశాలపై ఆధారపడి ఉంటుంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ గురించి సమీకరణాలు కూడా మార్కెట్లో హెచ్చు తగ్గులకు కారణమవుతాయి. ఇటీవలి కాలంలో ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలపై సుంకాలు విధించాలని ట్రంప్ నిర్ణయం తీసుకున్న తర్వాత మార్కెట్లో సంచలనం నెలకొంది. అయితే ఈలోగా మార్కెట్ ద్వారా ప్రతికూలంగా ప్రభావితం కాని కొన్ని స్టాక్‌లు ఉన్నాయి. అవి 60 రోజులుగా నిరంతరం నడుస్తున్నాయి. అలాంటి ఒక స్టాక్ గురించి చెప్పుకుందాం. అది వాటా కాదు కానీ దాని పెట్టుబడిదారులకు ఒక సహాయకుడిగా మారింది. ఎందుకంటే అది పెట్టుబడిదారుల జేబులను నింపింది. ఇది 5 సంవత్సరాలలో దాదాపు 9,000 శాతం బంపర్ రాబడిని ఇచ్చింది.

గత ట్రేడింగ్ రోజు గురించి పరిశీలిస్తే.. స్టాక్ మార్కెట్ పెరుగుదలను చూసింది. మార్కెట్ ప్రధాన సూచిక సెన్సెక్స్ 355.97 పాయింట్ల లాభంతో 81,904.70 వద్ద ముగిసింది. ఇంతలో అనేక పెద్ద, చిన్న కంపెనీలలో కూడా ర్యాలీ కనిపించింది. మనం మాట్లాడుతున్న స్టాక్ కూడా దాదాపు 2 శాతం పెరిగి రూ.98.73 వద్ద ముగిసింది. ఈ స్టాక్ వరుసగా 60 రోజులుగా పెరుగుదలను చూస్తోంది.

అది ఏ స్టాక్?

5 సంవత్సరాలలో పెట్టుబడిదారులకు బంపర్ రాబడిని ఇచ్చిన స్టాక్ పేరు 'కొల్లాబ్ ప్లాట్‌ఫామ్ లిమిటెడ్'. మార్కెట్ గందరగోళం మధ్య ఈ కంపెనీ షేర్లు పెట్టుబడిదారులకు గొప్ప ఆసక్తిని కలిగించాయి. ఐదు సంవత్సరాల క్రితం దాని షేర్ల ధర దాదాపు రూ.1 ఉండగా, గత శుక్రవారం వరకు 8,957.80 శాతం పెరుగుదలతో రూ.98.73 వద్ద ముగిసింది. ఈ కంపెనీ తన పెట్టుబడిదారులను నిరాశపరచలేదు. ఇది 5 సంవత్సరాలలో వారికి మల్టీబ్యాగర్ వడ్డీని ఇచ్చింది.

## టాటా మోటార్స్ భారీ ఆఫర్‌తో పండుగ ఉత్సాహం ప్రారంభం



భారతదేశంలో నెంబర్ వన్ కమర్షియల్ వాహన తయారీదారైన టాటా మోటార్స్, ఈ పండుగ సీజన్‌ను మరింత ప్రత్యేకంగా మార్చేందుకు తమ చిన్న కమర్షియల్ వాహనాలు మరియు పికప్స్ పై 'ఈ త్యోహార్ పే ఉమ్మీద్' పేరిట భారీ బోనంజా ప్రకటించింది. కంపెనీ ఇటీవల ప్రకటించిన పూర్తి జీఎస్టీ మినహాయింపుతో పాటు, ఇప్పుడు బుకింగ్ చేసిన ప్రతి ఖాతాదారికి 32-అంగుళాల ఎల్ఈడీ టీవీ ఉచితంగా ఇవ్వడంతో పాటు ₹65,000 వరకు అదనపు లాభాలు కలిపి ఇస్తోంది. ఈ ఆఫర్ 22 సెప్టెంబర్ 2025 వరకు బుకింగ్ చేసుకున్న వారికి మాత్రమే అందుబాటులో ఉంటుంది, మరియు వాహన డెలివరీ 30 సెప్టెంబర్ 2025 లోపల పూర్తవ్వాలి. తాజాగా విడుదలైన ఏస్ ప్రో వాహనం కేవలం ₹3.67 లక్షల ప్రారంభ ధరకు లభిస్తోంది, దీనివల్ల చిన్న వ్యాపారాలు తక్కువ పెట్టుబడితో తమ వ్యాపారాన్ని ప్రారంభించడానికి లేదా విస్తరించడానికి గొప్ప అవకాశంగా మారుతోంది. ఇతర మోడల్స్ అయిన ఏస్, ఇంట్రా, యోధా వాహనాలు కూడా తగ్గించిన ధరల్లో అందుబాటులో ఉన్నాయి. కస్టమర్లు తమకు నచ్చిన వాహన మోడల్ ధరను టాటా మోటార్స్ అధికార డీలర్ల వద్ద నిర్ధారించుకుని వెంటనే బుకింగ్ చేసుకోవాలి.

## రిలాక్సో ఫుట్వేర్ పండుగకోసం స్టైలిష్ కలెక్షన్ విడుదల




భారతదేశంలో అగ్రగామిగా నిలిచిన రిలాక్సో ఫుట్వేర్ లిమిటెడ్, రాబోయే పండుగ సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని స్పార్క్స్, ఫ్లైట్, బహామాస్ బ్రాండ్లలో స్టైలిష్ మరియు నూతన ఫుట్వేర్ శ్రేణిని హైదరాబాద్‌లోని రిటైలర్ మీట్‌లో సెప్టెంబర్ 9న విడుదల చేసింది. ఈ కలెక్షన్‌లో యువత మరియు ఫ్యాషన్‌ప్రియుల అభిరుచులకు అనుగుణంగా స్నీకర్లు, స్లైడ్స్, ఫ్లాగ్స్, ఫ్యాషన్ సాండల్స్ వంటి రకరకాల డిజైన్లు ఉన్నాయి. 245కి పైగా ప్రముఖ ట్రేడ్ భాగస్వాములు ఈ ఈవెంట్‌కు హాజరై, రిలాక్సో యొక్క కొత్త డిజైన్లను ఉత్సాహంగా అభినందించారు. ముఖ్యంగా స్పార్క్స్ బ్రాండ్‌లో 50కి పైగా తాజా డిజైన్లు ఆటో ఫీలింగ్ టెక్నాలజీ, స్పెషలైజ్డ్ ఆపరేటింగ్ వంటి నూతనతలతో విన్యాసంగా రూపొందించబడ్డాయి. రిలాక్సో డైరెక్టర్ గౌరవ్ కుమార్ దువా మాట్లాడుతూ, ఫ్లైట్, స్పార్క్స్, బహామాస్ బ్రాండ్లలో నాణ్యత, సౌలభ్యం, స్టైల్ను మిళితం చేసిన ఉత్పత్తులు వినియోగదారులకు అందించడమే తమ లక్ష్యమన్నారు. రీటైల్, డీ2సి వెబ్‌సైట్, ఈ-కామర్స్, మోడర్న్ ట్రేడ్ వంటి మార్గాలలో విస్తరిస్తూ, రిలాక్సో ఒక పూర్తి స్థాయి లైఫ్ స్టైల్ బ్రాండ్‌గా మారుతోంది.

## అమెజాన్‌లో దీప్తి ప్రయాణం - ఇంజినీరింగ్‌కు కొత్త నిర్వచనం




ప్రతీ ఏడాది ఇంజినీర్ల దినోత్సవం మనకు సాంకేతికతను ఆధారంగా తీసుకుని ప్రపంచాన్ని రూపుదిద్దే వారిని గుర్తుచేస్తుంది. అమెజాన్‌లో ఇంజినీర్లు వినియోగదారుల అవసరాలను అర్థం చేసుకొని సాంకేతిక పరిష్కారాల ద్వారా సులభతరం చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈ సందర్భంగా అమెజాన్‌లో బిజినెస్ ఇంటెలిజెన్స్ ఇంజినీరుగా పని చేస్తున్న దీప్తి ప్రత్తి కథను తెలియజేస్తున్నాం. ఆంధ్రప్రదేశ్‌లోని చిరాల అనే చిన్న పట్టణంలో పుట్టిన ఆమె, వీఎన్ఐటీ నాగపూర్ లో బీటెక్, తరువాత ఐఐటీ బొంబాయ్‌లో మాస్టర్స్ పూర్తి చేశారు. ఆ సమయంలో ఆమెకు 'లింబ్ గర్డిల్ మస్కులర్ డిస్ట్రోఫీ' అనే అరుదైన కండరాల వ్యాధి గుర్తించబడింది. ఇది ఆమె జీవితాన్ని పూర్తిగా మార్చింది.తన లక్ష్యాలను వదిలిపెట్టకుండా, ఆమె కుటుంబం, స్నేహితుల మద్దతుతో ముందుకు సాగింది. కోవిడ్ సమయంలో వచ్చిన రిమోట్ వర్క్ అవకాశాలు ఆమెకు అనుభవాన్ని పెంపొందించేందుకు దోహదం చేశాయి. అమెజాన్‌లో ఉద్యోగం ప్రారంభించిన తరువాత, అక్కడ ఉన్న ర్యాంపులు, హ్యాండ్‌రైల్స్, హైట్ అడ్జస్టబుల్ డెస్కులు వంటి సౌకర్యాలు ఆమెకు సహాయంగా నిలిచాయి. క్రమంగా హైబ్రిడ్ వర్క్‌కి మారే అవకాశం కూడా మేనేజర్ మద్దతుతో లభించింది. ఆమె చేస్తున్న డేటా అనాలిసిస్ పనిలో ప్రతిరోజు కొత్త సవాళ్లు ఎదురవుతాయి, కానీ అమెజాన్ వాతావరణం ఆమెకు ఆత్మవిశ్వాసాన్ని ఇస్తోంది. "ఇక్కడి ఇన్‌క్లూజివ్ కల్చర్, వివిధ్యమైన డొమైన్‌లలో అవకాశాలు, డేటా స్కేల్ అన్నీ నన్ను ఆకట్టుకున్నాయి," అని దీప్తి చెబుతారు.

## నవీ ముంబై విమానాశ్రయం కమలం ఆకారంలో భారత వైభవం



సెప్టెంబర్ చివరిలో ప్రారంభమయ్యే నవీ ముంబై ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ (ఎన్.ఎం.ఐ.ఎ.) భారత్ యొక్క ఆధునికతను, సంప్రదాయాలను సమన్వయంతో మేళవించి నిర్మించబడిన ప్రఖ్యాత విమానాశ్రయంగా నిలవనుంది. దీని ప్రధాన ఆకృతి కమలం ఆధారంగా రూపొందించబడింది %-% ఇది భారతీయ సంస్కృతిలో శుద్ధత, సహనశీలత, ఆధ్యాత్మికతకు ప్రతీకగా పరిగణించబడుతుంది. జహా హదీద్ ఆర్కిటెక్ట్స్ రూపొందించిన ఈ రూపకల్పన శిల్పకళతో పాటు ఖాళీప్రదేశాలను ప్రతిబింబిస్తుంది. టెర్మినల్ రూఫ్‌లో కమలపు రేకులు, అట్రియంలో కమలపు సరస్సు రూపకల్పన, లోపల నీటి తదుల తగలకుండా జాలి పనితనం, పైకప్పులు, ఫ్లోరింగ్‌లో కమలపు డిజైన్లు ప్రయాణికులకు శాంతియుత వాతావరణాన్ని అందించేందుకు ఉపకరిస్తాయి. ఈ నిర్మాణం కేవలం సౌందర్యానికి కాకుండా, ప్యాసివ్ కూలింగ్, ప్రకృతి కాంతి వినియోగం, పునర్వినియోగ జల వనరులు వంటి పర్యావరణ అనుకూలతలతో కూడి ఉంటుంది. ఇది సంవత్సరం తరబడి 90 మిలియన్ల ప్రయాణికులను హ్యాండిల్ చేయగల సామర్థ్యంతో రూపొందించబడింది. ముంబైలోని సిఎస్ఎంఐఎ టెర్మినల్-2 నమూనాను ప్రతిబింబిస్తూ, ఎన్.ఎం.ఐ.ఎ. కమలాన్ని ప్రతినిధ్యంగా ఎంచుకొని %-% ఇది కలసి భారత సంస్కృతిలోని రంగుల ప్రదర్శన (వైబ్రెన్సీ) మరియు శాంతియుత కాంతిని (గ్రేస్) ప్రతినిధ్యం వహిస్తున్నాయి.

## కొత్త డబ్ల్యుటిఐటిసి మహిళా విభాగం ఎన్ఆర్ఐ కార్యదర్శిగా నియామకం



ప్రపంచ తెలుగు ఐటీ మండలి (డబ్ల్యుటిఐటిసి) మహిళా విభాగం ఎన్ఆర్ఐ సంయుక్త కార్యదర్శిగా ప్రణీత కొట్టను సెప్టెంబర్ 13, 2025న నియమించింది. శార్లెట్, నార్త్ కరోలినా కేంద్రంగా పనిచేస్తున్న ప్రణీతకు ఇంటెలిజెంట్ ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో 12 ఏళ్లకు పైగా అనుభవం ఉంది. ఆమె ప్రస్తుతం ఈఆర్వీ స్మార్ట్‌ల్యాబ్స్‌లో లీడ్ ఆర్‌పిఏ డెవలపర్‌గా పనిచేస్తూ, వ్యాపారాల్లో డిజిటల్ మార్పును తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అదే సమయంలో ఐఈఈఈ నార్త్ కరోలినా కౌన్సిల్ వైస్-చైర్‌గా, మరియు కరోలినా ఉమెన్ం ఇన్ టెక్ టెక్ లీడర్‌గా కూడా సేవలందిస్తున్నారు.ప్రపంచవ్యాప్తంగా పది అంతర్జాతీయ సదస్సుల్లో కీలక ప్రసంగాలు ఇచ్చిన ఆమె, అనేక పరిశోధన పత్రాలను రాశారు, గ్లోబల్ ప్లాట్‌ఫాంల ద్వారా యువ టెక్ టాలెంట్‌కు మార్గదర్శకత్వం ఇస్తున్నారు. డబ్ల్యుటిఐటిసి చైర్మన్ సందీప్ కుమార్ మక్తాల ఆమెను అభినందిస్తూ, "ప్రణీత తెలుగువారిలో సాంకేతికతను సేవాభావంతో మిళితం చేసిన నాయకత్వ ప్రతిరూపం," అన్నారు.

## శాంతించిన బంగారం ధరలు లక్షన్నరకు చేరువలో వెండి ధర



గోల్డ్ ధరలు నేడు ఊరటనిచ్చాయి. నేడు తులం గోల్డ్ ధర రూ. 110 తగ్గింది. కిలో సిల్వర్ ధర రూ. 1000 పెరిగింది. రూ. లక్షన్నర దిశగా వెండి పరుగులు తీస్తోంది. హైదరాబాద్ లో ఈరోజు 24 క్యారెట్ల బంగారం ధర (1 గ్రాము) రూ.11,117, 22 క్యారెట్ల బంగారం ధర (1 గ్రాము) రూ.10,190 వద్ద ట్రేడ్ అవుతోంది. హైదరాబాద్ బులియన్ మార్కెట్ లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 100 తగ్గింది. దీంతో రూ.1,01,900 వద్ద అమ్ముడవుతోంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 110 తగ్గింది. దీంతో రూ. 1,11,170 వద్ద ట్రేడ్ అవుతోంది.విజయవాడ, విశాఖ పట్నంలో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,02,050 వద్దకు చేరింది.

# ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ దక్షిణాసియా సమావేశం -2025




హైదరాబాద్ - ప్రాజెక్ట్ నిర్వహణలో ప్రపంచ అధికార సంస్థ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ ( 17వ వార్షిక ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ సౌత్ ఆసియా సమావేశం - 2025 విజయవంతంగా జరిగింది. అన్వయ కన్వెన్షన్స్‌లో నిర్వహించిన సమావేశంలో "ఎయిమ్ హై. ఎచీవ్ మోర్" అనే థీమ్‌తో 1200o మంది ప్రతినిధులు, 20o మంది వక్తలు పాల్గొన్నారు- దక్షిణాసియా అంతటా ఉన్న ప్రాజెక్ట్ నిపుణులు, పరిశ్రమ నాయకులు, విధాన రూపకర్తల విభిన్న సమూహం. అభివృద్ధి చెందుతున్న ప్రాజెక్ట్ నిర్వహణ ల్యాండ్‌స్కేప్, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ప్రాజెక్ట్ విజయాన్ని నడిపించడంలో ఏఐ-ఆధారిత నైపుణ్యాల కీలక పాత్రపై చర్చలు కేంద్రీకృతమై ఉన్నాయి.

సమావేశపు ఎజెండా మరియు థీమ్ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ ప్రాథమిక ఎంఓఆర్ఈ . ఫిలాసఫీలో లోతుగా పాతుకుపోయాయి- అవగాహనలను నిర్వహించండి, స్వంత ప్రాజెక్ట్ విజయం, అవిశ్రాంతంగా తిరిగి అంచనా వేయండి మరియు దృక్పథాన్ని విస్తరించండి. ఒక ఇతివృత్తం కన్నా, ఇది నేటి ప్రాజెక్ట్ నాయకుల మనస్తత్వం.

ఇది వ్యూహాత్మక నాయకులు, విలువ సృష్టికర్తలుగా ప్రాజెక్ట్ నిపుణుల విస్తరిస్తున్న ఆదేశాన్ని ప్రత్యక్షంగా ప్రతిబింబిస్తుంది.

డెలివరీకి మించి శాశ్వత ప్రభావాన్ని సృష్టిస్తుంది. కీనోట్ సెషన్‌లు, కార్యనిర్వాహక చర్చలు, ప్రాక్టీషనర్ నేతృత్వంలోని ఇన్‌సైట్లు డైనమిక్ శ్రేణి ప్రదర్శించారు. రాజేంద్రన్ దండపాణి (జోహో), సందీప్ కుమార్ (క్రైట్స్), మాధవి లతా గాలి (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, బెంగళూరు), మను ప్రసాద్ (శామ్‌సంగ్ ఆర్ %డ% డి బెంగళూరు), అజిత్ చౌహాన్ (చైర్మన్, అమిటీ యూనివర్సిటీ ఆన్‌లైన్) శివకుమార్ ఎస్ (ఐటీసీ లిమిటెడ్), డాక్టర్ బివిఆర్ మోహన్ రెడ్డి (సైయెంట్), సునీల్ దత్ (రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ లిమిటెడ్), హర్షవర్ధన గౌరినేని (అమర రాజా ఎనర్జీ %డ% మొబిలిటీ), ఆశిష్ విద్యార్థి (నటుడు %డ% పరివర్తన నాయకుడు), మరియు కవికృత్ (టి-హబ్) వంటి ప్రముఖ వక్తలు గౌరవనీయమైన వక్తలుగా ఉన్నారు. ముఖ్యంగా ఏఐ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల సందర్భంలో నాయకత్వం, ఆవిష్కరణ, అమలులో శ్రేష్ఠతపై వారు అమూల్యమైన దృక్పథాలను పంచుకున్నారు.

చురుకైన పద్ధతులు, డిజిటల్ పరివర్తన, స్థిరమైన ప్రాజెక్ట్ పద్ధతులు, ప్రాజెక్ట్ ఫలితాలను ఆప్టిమైజ్ చేయడానికి కృత్రిమ మేధస్సు వ్యూహాత్మక ఏకీకరణ వంటి అధిక-విలువ చర్చలలో వారు పాల్గొన్నారు. ఇంటరాక్టివ్ సెషన్‌లు, నెట్‌వర్కింగ్ అవకాశాలు వివిధ రంగాల సహకారాన్ని, కార్యాచరణ ఇన్‌సైట్లు మార్పిడిని పెంపొందించాయి. ఎంటర్‌ప్రైజ్ చురుకుదనం, స్థిరమైన వృద్ధి, సంస్థాగత స్థితిస్థాపకతకు కేంద్ర చోదకునిగా ప్రాజెక్ట్ నిర్వహణను బలోపేతం చేశాయి.

"ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ దక్షిణాసియా సమావేశం-2025 మరోసారి మన సమాజానికి ఒక మైలురాయి కార్యక్రమంగా దాని స్థానాన్ని ధృవీకరించింది" అని ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ దక్షిణాసియా మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ గోయల్ అన్నారు.

# స్మార్ట్‌ఫోన్స్‌పై అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ అదిరిపోయే ఆఫర్స్




ఆన్‌లైన్ షాపింగ్ ప్రియులకు గుడ్ న్యూస్. ఈ నెలలో ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డే, అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్ రాబోతోంది. ఈ సేల్ లో స్మార్ట్‌ఫోన్‌లపై భారీ డిస్కౌంట్స్ అందించనున్నట్లు ఇప్పటికే ఈ రెండు ఈ-కామర్స్ ఫ్లాట్‌ఫామ్స్ ప్రకటించాయి.

ఏటా పండగ సీజన్లలో ఫ్లిప్‌కార్ట్, అమెజాన్‌లు మెగా సేల్స్ ప్రారంభిస్తాయి. ఈ సేల్‌లో వివిధ వస్తువులపై బంపర్ ఆఫర్లు, డిస్కౌంట్లు అందిస్తుంటాయి. అదే విధంగా ఈ ఏడాది కూడా సెప్టెంబర్ 23న ఈ ఈ రెండు ఈ-కామర్స్ ప్లాట్ ఫారమ్స్ ఫెస్టివల్ సేల్‌ను తీసుకొస్తున్నట్లు ప్రకటించాయి.

క్రెడిట్, డెబిట్ కార్డ్ ఆఫర్స్

ఫ్లిప్‌కార్ట్, అమెజాన్‌లు ఈ ఫెస్టివల్ సేల్‌లో స్మార్ట్ ఫోన్ల భారీ డిస్కౌంట్స్ ఇస్తున్నట్లు ప్రకటించాయి. దీని ప్రకారం, ఐసీఐసీఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంక్ కార్డులు ఉపయోగించి కొనుగోలు చేసేవారికి 10 శాతం ఇన్‌స్టాంట్ డిస్కౌంట్ లభిస్తుంది. అంతేకాదు యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డు ఉపయోగించి పేమెంట్ చేసేవారికి 5 శాతం క్యాష్ బ్యాక్ కూడా లభిస్తుంది.

స్మార్ట్ ఫోన్ ఆఫర్స్

ఫ్లిప్‌కార్ట్ ఫెస్టివల్ సేల్‌లో మోటో జీ96 5జీ, ఒప్పో కె13ఎక్స్ 5జీ, సీఎంఎఫ్ ఫోన్ 2 ప్రో, వివో టీ4 ప్రో, మోటరోలా ఎడ్జ్ 60 ఫ్యూజన్, రియల్మీ పీ4 ప్రో 5జీ, శాంసంగ్ గెలాక్సీ ఎస్24 5జీ, పోకో ఎం7 ప్లస్ 5జీ ఫోన్లపై భారీ డిస్కౌంట్లు లభించనున్నాయి.

ఫ్లిప్‌కార్డ్ ప్రకారం, ఈ సేల్‌లో ఒప్పో, రియల్మీ, వివో, మెటరోలా, పోకో, నథింగ్, గూగుల్ పిక్సెల్ ఫోన్లపై కూడా భారీ డిస్కౌంట్స్ లభించనున్నాయి.

ఇంకా ఏ ఫోన్ ఎంతకు లభిస్తుందంటే?

శాంసంగ్ గెలాక్సీ ఎస్24 ఎఫ్ఈ- రూ.35,999
గూగుల్ పిక్సెల్ 9 - రూ.34,999
గూగుల్ పిక్సెల్ 9 ప్రో ఎక్స్ఎల్ - రూ.84,999
గూగుల్ పిక్సెల్ 9 ప్రో ఫోల్డ్ - రూ.99,999
గూగుల్ పిక్సెల్ 10 - రూ.67,999
గూగుల్ పిక్సెల్ 10 ప్రో ఎక్స్ఎల్ - రూ.1,09,999

ఐఫోన్ 17పై ఆఫర్స్?

ఈ మెగా సేల్‌లో ఐఫోన్ 17పై కూడా డిస్కౌంట్ ఇచ్చే అవకాశం ఉంది. అయితే దీనిపై ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన రాలేదు. ఏది ఏమైనప్పటికీ గతేడాది ఐఫోన్ 17 లాంఛ్ అయిన తరువాత ఐఫోన్ 16 ధరలు భారీగా తగ్గాయి. రానున్న ఫ్లిప్‌కార్ట్ ఫెస్టివ్ సేల్‌లో ఇవి మరింత తక్కువ ధరకే లభించనున్నాయి. ఫ్లిప్‌కార్డ్ ఆఫర్స్ ప్రకారం, ఏ ఫోన్ ఎంతకు లభించనుందంటే?

ఐఫోన్ 16 - రూ.51,999
ఐఫోన్ 16ప్రో - రూ.69,999
ఐఫోన్ 16 ప్రో మ్యాక్స్ - రూ.89,999

అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ డీల్స్

అమెజాన్ ఈ ఫెస్టివ్ సేల్‌లో ఎస్‌బీఐ కార్డులపై 10 శాతం ఇన్‌స్టాంట్ డిస్కౌంట్స్, ఈఎంఐ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపింది. దీనితో పాటు కూపన్స్, ఎక్స్‌ఛేంజ్ ఆఫర్స్ అందించనున్నట్లు పేర్కొంది.

అమెజాన్ ఫెస్టివ్ సేల్‌లో, శాంసంగ్, వన్‌ప్లస్, లావా, హానర్, రియల్మీ, పోకో, ఐకూ ఫోన్లపై భారీ డిస్కౌంట్లు అందిస్తోంది. ముఖ్యంగా గెలాక్సీ ఎస్ 24 అల్ట్రా, శాంసంగ్ గెలాక్సీ ఎస్25 అల్ట్రా, శాంసంగ్ గెలాక్సీ జెడ్ ఫోల్డ్6 5జీ, శాంసంగ్ గెలాక్సీ ఏ56 5జీ, శాంసంగ్ గెలాక్సీ ఏ36 5జీలపై భారీ డిస్కౌంట్స్ అందించనున్నట్లు అమెజాన్ పేర్కొంది.

అలాగే ఐఫోన్ 15, వన్‌ప్లస్ 13ఆర్, ఐకూ నియో 10ఆర్, రెడ్‌మీ ఏ4, రియల్మీ నార్జో 80 లైట్ 5జీ, శాంసంగ్ గెలాక్సీ ఎం36 5జీ, వన్‌ప్లస్ నార్డ్ సీఈ 5, ఐకూ జెడ్10ఆర్ 5జీ, రెడ్‌మీ 13 ప్రైమ్, వన్ ప్లస్ 13ఎస్, వివో ఎక్స్200 ఎఫ్ఈ 5జీ, వివో ఎక్స్200 5జీ, టెక్నో ఫాంథమ్ వీ ఫోల్డ్ 2, మోటరోలా రేజర్ 60 అల్ట్రా, రియల్‌మీ జీటీ 7 ప్రో, షావోమీ 15, ఒప్పో రెనో 14 ప్రో 5జీ, వివో వీ50 5జీ లాంటి ఫోన్లపై కూడా మంచి డిస్కౌంట్లు అందిస్తున్నట్లు పేర్కొంది. అయితే వేటిపై ఎంత డిస్కౌంట్ ఇవ్వనుందో ఇంకా ప్రకటించలేదు. బహుశా సెప్టెంబర్ 17న వీటి గురించి ప్రకటన విడుదల చేసే అవకాశం ఉంది.

# 2025 చివరి నాటికి లాంచ్ అయ్యే కొత్త కార్లు



2025 ప్రారంభమై ఇప్పటికే ఎనిమిది నెలలు పూర్తయింది. ఇప్పటికే లెక్కకు మించిన కొత్త కార్లు, అప్డేటెడ్ కార్లు లాంచ్ అయ్యాయి. కాగా ఈ ఏడాది లాంచ్ కావడానికి మరికొన్ని కార్లు సిద్ధంగా ఉన్నాయి. కొత్త కారు కొనాలని ఎదురుచూస్తున్న వాళ్లకు.. అవి బహుశా మంచి ఎంపిక కావొచ్చు. జీఎస్టీ సంస్కరణలు కూడా ధరలను కొంత తగ్గేలా చేస్తాయి.

2025 చివరి నాటికి దేశంలో లాంచ్ అయ్యే కార్లు మహీంద్రా థార్ ఫేస్‌లిఫ్ట్,మారుతి విక్టోరిస్,టాటా పంచ్ ఫేస్‌లిఫ్ట్,కొత్త తరం హ్యుందాయ్ వెన్యూ,టాటా సియెర్రా ఈవీ,స్కోడా ఆక్టేవియా ఆర్ఎస్,వోక్స్‌వ్యాగన్ టేరాన్

మారుతి సుజుకి కొత్త విక్టోరిస్.. ఇప్పటికే షోరూమ్‌లకు రావడం ప్రారంభించింది. కాగా దీని ధరలను ఇంకా అధికారికంగా వెల్లడించలేదు. ఈ కారు లెవెల్ 2 ఏడీఏఎస్ ఫీచర్స్ కూడా పొందుతుంది. విక్టోరిస్ మూడు పవర్‌ట్రెయిన్ (పెట్రోల్ మైల్డ్ హైబ్రిడ్, స్ట్రాంగ్ హైబ్రిడ్, పెట్రోల్-సిఎన్‌జీ ) ఎంపికలలో లభిస్తుంది.

టాటా పంచ్ ఫేస్‌లిఫ్ట్ కూడా అక్టోబర్‌లో లాంచ్ అయ్యే అవకాశం ఉంది. ఇందులో చిన్న డిజైన్ మార్పులు, అప్డేటెడ్ ఫీచర్స్ ఉండనున్నాయి. నవంబర్‌లో టాటా సియెర్రా ఈవీ లాంచ్ అయ్యే అవకాశం ఉంది. ఇది హారియర్ ఈవీ మాదిరిగా ఉండనున్నట్లు సమాచారం. హ్యుందాయ్ కూడా కొత్త తరం వెన్యూ లాంచ్ చేయడానికి సిద్ధమవుతోంది.

మహీంద్రా థార్ కూడా ఫేస్‌లిఫ్ట్ రూపంలో లాంచ్ కానుంది. ఇది థార్ రాక్స్ మాదిరిగానే.. అదే ఇంజిన్, గేర్‌బాక్స్ ఎంపికలను పొందుతుంది. స్కోడా తన పెర్ఫార్మెన్స్ సెడాన్ ఆక్టేవియా ఆర్ఎస్ లాంచ్ చేయనుంది. దీనిని కంపెనీ భారతదేశానికి దిగుమతి చేసుకుంటుంది. కాబట్టి దీని ధర రూ. 50 లక్షలు ఉండే అవకాశం ఉంది. వోక్స్‌వ్యాగన్ 2025 చివరి నాటికి టేరాన్ ప్రీమియం 7-సీటర్ లాంచ్ చేసే యోచనలో ఉంది.

# 25 ఏళ్లు పూర్తి చేసుకున్న రాయల్ సుందరం

## 2000 సంవత్సరంలో లైసెన్స్ పొందిన సంస్థ

మోటార్, ఆరోగ్యం, ప్రయాణం, గృహ , వాణిజ్య రంగాలలో 2 కోట్లకు పైగా కస్టమర్లకు సేవలు

భారతదేశపు మొట్టమొదటి ప్రైవేట్ రంగ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థ రాయల్ సుందరం జనరల్ ఇన్సూరెన్స్ కో. లిమిటెడ్ అరుదైన మైలురాయిని సాధించింది. రక్షణ, సంరక్షణ, ఆవిష్కరణలతో కస్టమర్లకు సేవలందించడంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకుందని కంపెనీ యాజమాన్యం తెలిపింది.

భారతదేశపు మొట్టమొదటి ప్రైవేట్ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థ 25 సంవత్సరాలు పూర్తి చేసుకుందని రాయల్ సుందరం జనరల్ ఇన్సూరెన్స్ సంస్థ ప్రకటించింది. రోషన్ గుప్తా రాసిన వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 2025 11గురువారం రోజున భారత దేశంలోనే మొదటి జనరల్ ఇన్సూరెన్స్ సంస్థగా 25ఏళ్లు పూర్తి చేసుకున్నట్లు రాయల్ సుందరం వెల్లడించింది. 2000 సంవత్సరంలో లైసెన్స్ పొందిన ఈ సంస్థ.. మోటార్, ఆరోగ్యం, ప్రయాణం, గృహ , వాణిజ్య రంగాలలో 2 కోట్లకు పైగా కస్టమర్లకు సేవలందించింది. అత్యధిక క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తులలో ఒకటిగా నిలిచిందని సంస్థ పేర్కొన్నది. ఇండియా పోస్ట్, ఐఆర్‌టిసి మరియు బ్యాంకులతో టై-అప్‌లు మరియు 'కస్టమర్ ఫస్ట్' దృష్టితో, ఈ మైలురాయి నమ్మకం, యాక్సెస్ చేయగల బీమాను ప్రతిబింబిస్తుందని కంపెనీ తెలిపింది.

2000 సంవత్సరంలో లైసెన్స్ పొందిన మొట్టమొదటి ప్రైవేట్ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థ నుండి దేశవ్యాప్తంగా లక్షలాది మందికి విశ్వసనీయ పేరుగా మారడం వరకు, రాయల్ సుందరం ప్రయాణం బీమాను సరళీకృతం చేయడం మరియు దానిని మరింత అందుబాటులోకి తీసుకురావడం పట్ల స్థిరమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. సంవత్సరాలుగా, కంపెనీ అనేక పరిశ్రమ-మొదటి చొరవలను ప్రవేశపెట్టింది, బాంకాస్యూరెన్స్ భాగస్వామ్యాలకు మార్గదర్శకత్వం వహించింది, వేగం మరియు సానుభూతితో క్లెయిమ్ ప్రక్రియలను బలోపేతం చేసింది మరియు ప్రతి కస్టమర్ పరస్పర చర్యను సజావుగా చేయడానికి డిజిటల్-మొదటి ప్లాట్‌ఫామ్‌లను స్వీకరించింది.

ఈ రెండున్నర దశాబ్దాలలో, రాయల్ సుందరం మోటార్, ఆరోగ్యం, ప్రయాణం, గృహ మరియు వాణిజ్య బీమా రంగాలలో 2 కోట్లకు పైగా కస్టమర్లను రక్షించింది.

ఈ సంఖ్యల వెనుక ఒక సాధారణ వాగ్దానం ఉంది: కస్టమర్లకు అత్యంత రక్షణ అవసరమైనప్పుడు వారికి అండగా నిలబడిందని యాజమాన్ం పేర్కొంది.

# క్రెడిట్ స్కోర్‌కు ఏఐ మైలేజ్..




మీ క్రెడిట్ స్కోర్ ఎంత. అవునండీ మీ క్రెడిట్ స్కోర్ ఎంత.. అత్యవసర సమయాల్లో మీరు బ్యాంకులకు వెళ్లి లోన్ తీసుకునే ముందు మీకు వినిపించే మొదటి మాట ఇది. మీ కెడ్రిట్ స్కోర్ ఆధారంగానే మీకు బ్యాంక్ లోన్ మంజూరు చేయాలా వద్దా అనేది చూస్తుంది. సరే ఒకవేళ.. మీ సిబిల్ లేదా క్రెడిట్ స్కోరు తక్కువగా ఉందా.. మీరు దాని గురించి ఆందోళన చెందుతుంటే ఈ స్టోరీ మీకు కచ్చితంగా యూజ్ అవుతుంది. ఏఐ ద్వారా క్రెడిట్ స్కోర్‌ను ఎలా పెంచుకోవచ్చంటే

క్రెడిట్ స్కోరు అంటే..

మీరు అత్యవసర సమయాల్లో తీసుకున్న రుణాలు, క్రెడిట్ కార్డుల బిల్లులను ఎంత బాగా చెల్లించారో చూపించే ఒక సంఖ్య. ఈ స్కోరు సాధారణంగా 300 నుంచి 900 మధ్య ఉంటుంది. మీ స్కోరు 750 లేదా అంతకంటే ఎక్కువ ఉంటే బ్యాంకులు, ఆర్థిక సంస్థలు మీకు రుణాలు, క్రెడిట్ కార్డులను సులభంగా ఇస్తాయి. కానీ మీ స్కోరు 600 %-% 650 మధ్యలో ఉంటే మీరు రుణం పొందడంలో అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసి ఉంటుంది. రుణాల బిల్లులు సకాలంలో చెల్లించడం, క్రెడిట్ వినియోగాన్ని 30% కంటే తక్కువగా ఉంచడం, తరచుగా రుణాలకు దరఖాస్తు చేసుకోకపోవడం చేస్తే క్రెడిట్ స్కోర్ పెరుగుతుందని చాలా మందికి తెలుసు. ఇవన్నీ చేసినప్పటికీ కొన్నిసార్లు స్కోరు మెరుగుపడటం లేదు. అటువంటి పరిస్థితిలో ఏఐ మీకు హెల్ప్ చేస్తుంది. ఇకపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఏఐ హెల్ప్ తీసుకొని మీ క్రెడిట్ స్కోర్‌ను పెంచుకోండి.

## అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్‌కి ముందు ఎర్లీ డీల్స్ ప్రారంభం




అమెజాన్ ఇండియా సెప్టెంబర్ 13 నుండి గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్‌కి ముందు ఎర్లీ డీల్స్‌ను ప్రారంభించింది. ప్రైమ్ సభ్యులకు సెప్టెంబర్ 23 నుంచి ప్రారంభమయ్యే ప్రధాన ఉత్సవానికి ఒక రోజు ముందుగా ప్రాముఖ్యత కలిగిన ఆఫర్లు అందుబాటులో ఉంటాయి. మొబైళ్లపై 40%, ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్, హోం - కిచెన్, బ్యూటీ ఉత్పత్తులపై 80% వరకు డిస్కౌంట్లు ఉన్నాయి. ఎస్‌బీఐ కార్డులపై 10% తక్షణ డిస్కౌంట్, ట్రావెల్ బుకింగ్స్‌పై ఆఫర్లు, బిజినెస్ కొనుగోళ్లపై 65% వరకు డిస్కౌంట్లు ఉన్నాయి. ప్రైమ్ వీడియో, ఎంఎక్స్ ప్లేయర్‌లో వినోదం, రుఫస్ ఏఐ ద్వారా స్మార్ట్ షాపింగ్, అమెజాన్ బజార్‌లో తక్కువ ధరల ఉత్పత్తులు, భారతీయ హస్తకళాకారులను ప్రోత్సహించే కరిగర్ - సహేలి ఉత్పత్తులు వంటి ప్రత్యేకతలతో ఈ సంవత్సరం ఫెస్టివల్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చింది.

## ఆపరేషన్ మహాదేవ్ వీరులను గౌరవించిన కేంద్ర హోంమంత్రి



ఆపరేషన్ మహాదేవ్‌లో పాల్గొన్న భారత సైన్యం, జమ్మూ కాశ్మీర్ పోలీసు, సీఆర్పీఎఫ్ సిబ్బందిని కేంద్ర హోం మంత్రి అమిత్ షా గౌరవించారు. ఇది దేశ భద్రత కోసం వారు చేసిన త్యాగాలకు అంకితంగా ఉన్నతమైన గుర్తింపు. ప్రధాని మోదీ నాయకత్వంలో, అమిత్ షా పర్యవేక్షణలో, దేశం ఉగ్రవాదంపై కఠిన పోరాటాన్ని సాగిస్తోంది. పహల్గాం దాడికి బాధ్యులైన ఉగ్రవాదులను నిర్మూలించడంలో భద్రతా బలగాలు చూపిన ధైర్యం దేశ గౌరవానికి ప్రతీకగా నిలిచింది. అమిత్ షా తీసుకుంటున్న కఠిన నిర్ణయాలు భద్రతా వ్యవస్థను బలోపేతం చేయడంతోపాటు ఉగ్రవాదులకు గట్టి హెచ్చరికగా మారాయి.

## క్లౌడ్నైన్ ఆసుపత్రులు: పుణెలో తొలి సిమ్యులేషన్ వర్క్‌షాపులు



క్లౌడ్నైన్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ పుణే లో జూనియర్ డాక్టర్లను అత్యాధునిక వైద్య నైపుణ్యాలతో శక్తివంతం చేసే 11 సిమ్యులేషన్ ఆధారిత వర్క్‌షాపులను విజయవంతంగా నిర్వహించింది. 150కు పైగా వైద్యులు, నర్సులు, శిక్షణార్థులు పాల్గొని ప్రసిద్ధ నిపుణుల మార్గదర్శకంలో ఆబ్స్టెట్రిక్స్, నీయోనాటాలజీ, పిల్లల వైద్యం, ఫర్టిలిటీ, క్రిటికల్ కేర్ రంగాల్లో ప్రాక్టికల్ నైపుణ్యాలు నేర్చుకున్నారు. క్లౌడ్నైన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఆర్. కిషోర్ కుమార్ ప్రకారం, ఈ శిక్షణలు యువ డాక్టర్లకు సత్వర నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంపొందించి, క్లినికల్ విపత్తులను సజావుగా నిర్వహించడానికి కీలకంగా ఉంటాయి. ఈ ప్రయత్నం భారత వైద్యశిక్షణలో ఉన్న లోటును తీర్చుతూ భవిష్యత్ ఆరోగ్య సంరక్షణను మెరుగుపరుస్తుందని ఆయన తెలిపారు.


క్లౌడ్‌నైన్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ వ్యవస్థాపక ఛైర్మన్ మరియు నియోనాటాలజిస్ట్ డాక్టర్ ఆర్. కిషోర్ కుమార్ ఇలా అన్నారు: "నేటి వైద్య రంగంలో యువ వైద్యులు సిద్ధాంతపరంగానే కాకుండా త్వరిత నిర్ణయం తీసుకోవడంలో మరియు ఆచరణాత్మక సంరక్షణ అందించడంలో కూడా నైపుణ్యం కలిగి ఉండాలి. విమాన ప్రయాణ పరిశ్రమలో సిమ్యులేషన్ శిక్షణ లాగానే - ప్రమాదాలలో మానవ తప్పిదాలు దాదాపు సున్నాకి తగ్గించబడ్డాయి - ఆరోగ్య సంరక్షణ కూడా దాని తదుపరి తరాన్ని సిద్ధం చేయడానికి వినూత్న మార్గాలను అవలంబించాలి. క్లౌడ్‌నైన్‌లో, జూనియర్ వైద్యులు ఈ నైపుణ్యాలను మెరుగుపరచగల మరియు సంక్లిష్టమైన క్లినికల్ దృశ్యాలను ఎదుర్కొనే విశ్వాసాన్ని పెంపొందించగల వేదికలను సృష్టించడం పట్ల మేము గర్విస్తున్నాము. ఇటువంటి శిక్షణ ముఖ్యమైనది మాత్రమే కాదు, భారతదేశ ఆరోగ్య సంరక్షణ భవిష్యత్తును రూపొందించడంలో చాలా ముఖ్యమైనది.

## కోటక్ కన్య స్కాలర్‌షిప్ తో విద్యావంతులైన బాలికలకు అవకాశం



కోటక్ మహీంద్రా గ్రూప్ నిర్వహిస్తున్న కోటక్ కన్య స్కాలర్‌షిప్ కార్యక్రమం ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన బాలికలకు 500 స్కాలర్‌షిప్‌లు అందజేస్తోంది. 2025-26 సంవత్సరానికి ఇది ఐదో సంవత్సరం, భారతదేశంలో 136 అగ్ర సంస్థలలో స్టెమ్, మెడిసిన్, లా, ఆర్కిటెక్చర్, డిజైన్ వంటి రంగాల్లో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులు చేసే విద్యార్థులకు ఆర్థిక మద్దతుగా పనిచేస్తోంది. ప్రతి స్కాలర్‌కు సంవత్సరానికి రూ. 1,50,000 వరకు 4-5 సంవత్సరాలు మద్దతు, మార్గదర్శకత్వం, జీవన నైపుణ్యాలు, మానసిక శ్రేయస్సు సెషన్లు మరియు అదనపు సబ్‌స్క్రిప్షన్లు అందజేస్తోంది. గతంలో 24 రాష్ట్రాల్లో 1,025 మంది విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్ ద్వారా ప్రయోజనం పొందగా, ఈ ఏడాది కొత్తగా 500 మంది స్కాలర్‌లు చేరారు. 12వ తరగతి పరీక్షల్లో కనీసం 75% మార్కులు, కుటుంబ వార్షిక ఆదాయం రూ.6 లక్షలలోపల ఉండటం మరియు గుర్తింపు పొందిన సంస్థల్లో ప్రొఫెషనల్ కోర్సుల్లో ప్రవేశం కలిగి ఉండటం అర్హతలు. కోటక్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ విద్యా నైపుణ్యాలతో పాటు వ్యక్తిత్వాభివృద్ధి, స్థిరత్వం, నాయకత్వం నెంపేందుకు కృషి చేస్తోంది. కోటక్ మహీంద్రా బ్యాంక్ సమాజంలో సమానత్వం, మార్పు సృష్టించడానికి ఈ కార్యక్రమం కీలకంగా ఉందని భావిస్తోంది.


# ఫోన్‌పేకు రూ.21 లక్షల జరిమానా





నియమాలను ఉల్లంఘించిన బ్యాంకులపై కఠిన చర్యలు తీసుకుంటున్న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా .. ఇప్పుడు ఫిన్‌టెక్ కంపెనీ ఫోన్‌పేకు భారీ జరిమానా విధించింది. 'ప్రీపెయిడ్ పేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్స్' కు సంబంధించిన కొన్ని నిబంధనలను పాటించనందుకు ఫోన్‌పే లిమిటెడ్‌కు 21 లక్షల రూపాయల జరిమానా విధించినట్లు ఆర్‌బీఐ స్పష్టం చేసింది. అక్టోబర్ 2023 నుంచి డిసెంబర్ 2024 వరకు కంపెనీ కార్యకలాపాలకు సంబంధించి సెంట్రల్ బ్యాంక్ చట్టబద్ధమైన తనిఖీ నిర్వహించినట్లు ఆర్‌బీఐ ఒక ప్రకటనలో తెలిపింది. రిజర్వ్ బ్యాంక్ ఆదేశాలను పాటించకపోవడం మాత్రమే కాకుండా.. ఈ విషయంలో సంబంధిత ఉత్తర ప్రత్యుత్తరాలను పాటించలేదని ఆర్‌బీఐ వెల్లడించింది. ఈ కారణంగానే ఫోన్‌పేకు నోటీస్ జారీ చేయడం జరిగిందని స్పష్టం చేసింది. జరిమానా విధించినప్పటికీ.. ఇది యూజర్లపై ఎటువంటి ప్రభావం చూడదని పేర్కొంది.ఆర్‌బీఐ మార్గదర్శకాల ప్రకారం.. ఫోన్‌పే వంటి అన్ని నాన్ బ్యాంకింగ్స్, ఎస్క్రో బ్యాలెన్స్‌లలో ఏదైనా లోటు ఉంటే వెంటనే రిజర్వ్ బ్యాంక్ పేమెంట్స్ %డ% సెటిల్‌మెంట్ సిస్టమ్స్ విభాగానికి నివేదించాలి. ఎస్క్రో ఖాతా నిల్వలు.. రోజు చివరిలో వ్యాపారులకు చెల్లించాల్సిన బకాయి ఉన్న పిపిఐ ల విలువ, చెల్లింపుల కంటే తక్కువగా ఉండకూడదని నిబంధనలు పేర్కొంటున్నాయి.పీపీఐ మార్గదర్శకాలను పాటించనందుకు.. రిజర్వ్ బ్యాంక్ ఫోన్‌పేకు 2019లో రూ. కోటి, 2020లో నియంత్రణ నిబంధనలను ఉల్లంఘించినందుకు రూ. 1.39 కోట్ల జరిమానా విధించింది. ఇప్పుడు మరో సారి రూ. 21 లక్షల జరిమానా విధించింది.

## కరీంనగర్ లో బిగ్‌బాస్కెట్ 10 ని. డెలివరీ సేవ ప్రారంభం


కరీంనగర్ : బిగ్‌బాస్కెట్, ఒక టాటా ఎంటర్‌ప్రైజ్, కరీంనగర్ %-% తెలంగాణలో తన క్విక్ డెలివరీ సేవను ప్రారంభించింది. ఇది నగరంలోని షాపింగ్ అనుభవంలో ఒక కీలకమైన మార్పు. బిగ్‌బాస్కెట్ కరీంనగర్ ప్రజలకు 10,000 కంటే ఎక్కువ ఉత్పత్తుల విస్తృత శ్రేణిని అందిస్తోందితాజా పండ్లు, కూరగాయలు, ఎలక్ట్రానిక్స్, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులు మొదలైనమిఇవి అన్నీ కేవలం 10 నిమిషాల్లో కస్టమర్ల ఇంటి వద్దకు చేరతాయి. ఈ సేవ సౌకర్యాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్తుంది, కస్టమర్లు తమ ఇళ్లలోనే కూర్చుని వేగంగా, సులభంగా అవసరమైన వస్తువులు కొనుగోలు చేసే అవకాశం కల్పిస్తుంది.కరీంనగర్ వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా మారుతున్న క్రమంలో, ఇక్కడి ప్రజలు మరింత స్మార్ట్, సమర్థవంతమైన షాపింగ్ పరిష్కారాలను కోరుతున్నారు. వేగం, సౌకర్యం, విశ్వసనీయతల పట్ల పెరుగుతున్న ఆసక్తి బిగ్‌బాస్కెట్ 10 నిమిషాల డెలివరీ సేవ ప్రారంభించడానికి కరీంనగర్‌ను సరైన ప్రదేశంగా మార్చింది. మారుతున్న జీవనశైలిలో, డిజిటల్ వినియోగం పెరుగుతున్న ఈ సమయంలో, ఈ ప్రారంభం కరీంనగర్ వినియోగదారుల అభిరుచులు మరియు పెరుగుతున్న అంచనాలకు సరిపోయే విధంగా ఉంది.ఈ సందర్భంగా బిగ్‌బాస్కెట్ నేషనల్ బిజినెస్ హెడ్ %-% టియర్ 2, శశి శేఖర్,మాట్లాడుతూ, "మేము కరీంనగర్‌లో బిగ్‌బాస్కెట్‌ను ప్రారంభించడంలో చాలా సంతోషంగా ఉన్నాం. మా ఇటీవల విస్తరణలకు కస్టమర్ల నుండి అద్భుతమైన స్పందన వచ్చింది. కరీంనగర్ ప్రజలు కూడా 10 నిమిషాల డెలివరీ సౌకర్యాన్ని ఉపయోగించి దాన్ని మెచ్చుకుంటారని మాకు నమ్మకం ఉంది. ఈ సేవ వేగవంతమైన జీవనశైలిలో కస్టమర్ల అవసరాలను తీర్చడంలో మా కట్టుబాటును ప్రతిబింబిస్తోంది."అన్నారు.అలాగే, వినియోగదారులకు మరింత మెరుగైన అనుభవం ఇచ్చేందుకు బిగ్‌బాస్కెట్ పర్యావరణ అనుకూలమైన ప్యాకేజింగ్, కస్టమర్ సపోర్ట్ వంటి అంశాలపై కూడా కృషి చేయనుంది.ఇవన్నీ కలిసి, కరీంనగర్ ప్రజలకు నిత్యవసరాలు సమయానుగుణంగా, సులభంగా లభించడం కేవలం షాపింగ్ మాత్రమే కాదు, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలకపాత్ర పోషిస్తుంది. బిగ్‌బాస్కెట్ ఈ సేవ ద్వారా నగర ప్రజల జీవితాలను ఒక కొత్త దశకు తీసుకెళ్తుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.



తాను ఏం మాట్లాడాలో తెలిసినవాడు తెలివైనవాడు, తాను ఏం మాట్లాడకూడదో తెలుసుకోగలిగిన వాడు వివేకవంతుడు. -ప్లేటో



నోట జారిన మాట, చేజారిన అవకాశం, గడిచిపోయిన కాలం తిరిగి లభించవు. -డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం



"కష్టాలు తరచుగా సాధారణ ప్రజలను అసాధారణ విధికి సిద్ధం చేస్తాయి." సి.ఎస్. లూయిస్



# నేనున్నా... మీకోసం

- ధైర్యం, ధైర్యసాహసాలకు మణిపూర్ నిలయం
- మణిపుర్ ప్రజలకు ప్రధాని మోడీ భరోసా
- 2 ఏళ్ల తర్వాత మణిపూర్లో మోడీ పర్యటన
- శాంతితో అభివృద్ధి సాధ్యం మవుతుందన్న ప్రధాని
- రూ.7 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు
- దేశంతో అనుసంధానం చేసే ప్రాజెక్టులు చేపడుతున్నామని ఉద్ఘాటన

షిల్లాంగ్ : మణిపుర్ పేరులోనే మణి ఉందని అది దేశానికే మణి వంటిదని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారుధైర్యం, ధైర్యసాహసాలకు మణిపూర్ నిలయం అని ప్రధాని మోడీ అన్నారు. రెండు జాతుల మధ్య జరిగిన హింస తర్వాత రెండేళ్లకు మణిపూర్లో ప్రధాని మోడీ అడుగుపెట్టారు. ఉదయం ఇంఫాల్కు చేరుకున్న ప్రధాని.. అక్కడ నుంచి రోడ్డుమార్గంలో చరాచంద్పూర్ చేరుకున్నారు. అక్కడ నిర్వాసితులతో ముచ్చటించారు. చిన్నారులతో కాలక్షేపం చేశారు. అనంతరం జరిగిన సభలో మోడీ ప్రసగించారు. మణిపూర్ ప్రజల అభిరుచికి సెల్యూట్ చేస్తున్నానన్నారు. ఇంత భారీ వర్షం కురుస్తున్నప్పటికీ మీరందరూ ఇక్కడికి వచ్చారని.. మీ ప్రేమకు ధన్యవాదాలు తెలియజేయాలనుకుంటున్నట్లు చెప్పారు. . ఈశాన్య రాష్ట్రాల్లో దశాబ్దాలుగా అనేక వివాదాలు, ఉద్యమాలున్నాయని, ప్రస్తుతం ఇక్కడ శాంతి నెలకొంటోందని చెప్పారు. శాంతి ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మణిపుర్ ప్రజలకు తాను ఉన్నారని హామీ ఇచ్చారు. ఈ మేరకు మణిపుర్లోని జాతుల మధ్య ఘర్షణలకు కేంద్రమైన చురాచంద్పుర్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. భారీ వర్షాల కారణంగా హెలికాప్టర్లో రాలేకపోయానని.. రోడ్డు మార్గంలో రావాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. రోడ్డుపై చూసిన దృశ్యాల తర్వాత హెలికాప్టర్ పనిచేయకపోవడం పట్ల సర్వశక్తిమంతుడికి కృతజ్ఞతలు చెబుతున్నానన్నారు. మణిపూర్ యువకులు, వృద్ధులు చేతుల్లో తిరంగను తీసుకెళ్తున్న తీరు జీవితంలో ఎప్పటికీ మరిచిపోలేనని మోడీ తెలిపారు. ఇక నిర్వాసితులకు రూ. 500 కోట్ల ప్యాకేజీని ప్రకటించారు. ప్రజలు సంఘర్షణ కంటే శాంతి, పురోగతిని కోరుకుంటున్నారని చెప్పారు. అభివృద్ధికి శాంతి అవసరంఅన్నారు

"మణిపుర్ ప్రజలారా మీ వెంట నేనున్నా. మీ వెంట భారత ప్రభుత్వం ఉంది. ఈ రాష్ట్రంలో 7 వేల కొత్త ఇళ్లు నిర్మిస్తున్నాం. ఇక్కడి ప్రజల మేలు కోసం కేంద్రం అన్ని



చర్యలు తీసుకుంటోంది" అని – ప్రధాని మోడీ అన్నారు.

రాష్ట్రంలో రైల్వే, రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టులకు కేంద్రం బడ్జెట్ కేటాయింపులను పెంచిందని ప్రధాని మోదీ తెలిపారు. 2014 నుంచి మణిపుర్లో కనెక్టివిటీని మెరుగుపరచడంపై తాను ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. భారత్ త్వరలో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని, అభివృద్ధి ఫలాలు దేశంలోని ప్రతి మూలకు చేరేలా చూడాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. మణిపుర్ ధైర్యం, శౌర్యానికి నిలయంగా ఉందని ప్రశంసించిన ప్రధానమంత్రి, ఇంఫాల్ నుంచి రోడ్డు మార్గంలో చురాచంద్పూర్కు వెళ్లేటప్పుడు తనకు లభించిన ప్రేమను ఎప్పటికీ మరచిపోలేనని అన్నారు. తాను నిర్వాసితులతో మాట్లాడాని, ప్రజలు శాంతి మార్గాన్ని ఎంచుకున్నారని చెప్పారు. కొత్త ప్రాజెక్టులు మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సంరక్షణ పరంగా ప్రజల జీవితాలను మెరుగుపరుస్తాయని మోదీ పేర్కొన్నారు.

ఈ వేదికపై రూ. 7,300 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశానని మోదీ వెల్లడించారు. అవి మణిపుర్ ప్రజల జీవితాలను, గిరిజన వర్గాల జీవితాలను మరింత మెరుగుపరుస్తాయని తెలిపారు. అయితే రూ.7,300 కోట్లకు పైగా విలువైన అనేక అభివృద్ధి ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపన చేశారు. సమ్మిళిత, స్థిరమైన వృద్ధిపై తన ప్రభుత్వం దృష్టి సారించడంలో భాగంగా, రూ. 3,600 కోట్లకు పైగా విలువైన మణిపూర్ అర్బన్ రోడ్లు, డ్రైనేజీ, ఆస్తి నిర్వహణ మెరుగుదల ప్రాజెక్టుకు పునాది వేశారు. రూ.2,500 కోట్లకు పైగా విలువైన ఐదు జాతీయ రహదారి ప్రాజెక్టులు, మణిపుర్ ఇన్ఫోటెక్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్, రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది ప్రదేశాలలో వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లకు కూడా ఆయన శంకుస్థాపన చేశారు .

**బాధిత కుటుంబసభ్యులను పరామర్శించిన మోదీ**

అంతకుముందు చురాచంద్పుర్ జిల్లాకు చేరుకుని అక్కడ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు మోదీ. హింసాత్మక ఘటనల వల్ల నిరాశ్రయులైన వారితో మాట్లాడారు. 2023లో ఈ ఘర్షణలు చోటుచేసుకోగా, రెండేళ్ల తర్వాత ఇప్పుడు ప్రధాని మోదీ ఆ రాష్ట్రానికి వెళ్లారు. దీంతో ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి.

అంతకుముందు మిజోరాంలో పర్యటించిన మోదీ, 8వేల70 కోట్లతో నిర్మించిన బైరాబి సైరాంగ్ రైల్వే లైన్ను జెండా ఊపి ప్రారంభించారు. 51 కిలోమీటర్ల పొడవైన ఈ కారిడార్ మిజోరాంను దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానిస్తుంది. 153 వంతెనలు, 45 సొరంగాలు లైన్లో ఉన్నాయి. మోదీ ఉదయం లెంగ్పుయ్ ఎయిర్పోర్ట్ కు చేరుకున్నారు. ఐజ్వాల్లోని లమ్మువల్ గ్రౌండ్లో ఆయన ప్రసంగించాల్సి ఉంది. అయితే ప్రతికూల వాతావరణం కారణంగా ఆయన ఎయిర్పోర్ట్ నుంచే వర్చువల్గా ప్రాజెక్టులను ప్రారంభించారు.

**రెండు రైళ్లు ప్రారంభం**

అంతకుముందు మిజోరాంలో పర్యటించిన మోదీ, 8వేల70 కోట్లతో నిర్మించిన బైరాబి సైరాంగ్ రైల్వే లైన్ను జెండా ఊపి ప్రారంభించారు. 51 కిలోమీటర్ల పొడవైన



ఈ కారిడార్ మిజోరాంను దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానిస్తుంది. 153 వంతెనలు, 45 సొరంగాలు లైన్లో ఉన్నాయి. మోదీ ఉదయం లెంగ్పుయ్ ఎయిర్పోర్ట్ కు చేరుకున్నారు. ఐజ్వాల్లోని లమ్మువల్ గ్రౌండ్లో ఆయన ప్రసంగించాల్సి ఉంది. అయితే ప్రతికూల వాతావరణం కారణంగా ఆయన ఎయిర్పోర్ట్ నుంచే వర్చువల్గా ప్రాజెక్టులను ప్రారంభించారు. మిజోరాం గవర్నర్ వికె సింగ్, సీఎం లాల్దుహోమా, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ లమ్మువల్ గ్రౌండ్లో ఉన్నారు.

ఐజ్వాల్–ఢిల్లీ రాజధాని ఎక్స్ప్రెస్, సైరాంగ్, గువాహటి, కోల్కతా మధ్య మరో 2 రైళ్లను మోదీ ప్రారంభించారు. రోడ్ల విస్తరణ పనులు సహా ఏకలవ్య స్కూళ్లను మోదీ ప్రారంభించారు. రైల్వేలైన్ ప్రజల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తెస్తుందని ఈ సందర్భంగా మోదీ తెలిపారు. విద్యా, సాంస్కృతిక, ఆర్థిక సంబంధాల బలోపేతం, ఉద్యోగాల కల్పన, పర్యాటక వృద్ధికి దోహదపడుతుందని చెప్పారు. ఓటు బ్యాంకు రాజకీయాల వల్ల ఈశాన్య రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోయాయని, కానీ బీజేపీ వల్ల ఈశాన్య రాష్ట్రాలు దేశ అభివృద్ధి ఇంజిన్లుగా మారాయని తెలిపారు.

"2014 కి ముందు టూత్పేస్ట్, సబ్బు, నూనె వంటి నిత్యావసర వస్తువులపై 27 శాతం పన్ను ఉండేది. ఇవాళ వాటిపై కేవలం 5 శాతం జీఎస్టీ మాత్రమే వర్తిస్తుంది. కాంగ్రెస్ పాలనలో మందులు, పరీక్షా కిట్లు, బీమా పాలసీలపై భారీగా పన్ను విధించేవారు. అందుకే ఆరోగ్య సంరక్షణ ఖరీదైందిగా ఉండేది. సాధారణ కుటుంబాలకు బీమా అందుబాటులో లేదు. కానీ ఇప్పుడు ఇవన్నీ అందుబాటులోకి వచ్చాయి. కొత్త జీఎస్టీ రేట్లు క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులకు మందులను మరింత ధరలను తగ్గిస్తాయి. సెప్టెంబర్ 22 తర్వాత, సిమెంట్, నిర్మాణ సామగ్రి చౌకగా మారుతుంది. సంస్కరణల్లో భాగంగా చాలా హోటళ్లపై జివిస్టి కేవలం 5శాతానికి తగ్గించాం" అని మోదీ తెలిపారు.

## స్పీడ్ లో వందే భారత్ ను మించిన "నమో భారత్"

### దేశంలో అత్యంత వేగవంతమైన రైలుగా అవతరణ..


### ఢిల్లీ-మీరట్ మార్గంలో గంటకు 160 కి.మీ వేగంతో ప్రయాణం..



న్యూఢిల్లీ భారతదేశంలో వేగవంతమైన ట్రైన్ ఏదంటే "వందే భారత్" అనే సమాధానం వచ్చేంది. అయితే, ఇప్పుడు అది మారిపోయింది. ఢిల్లీ – మీరట్ కారిడార్లో ప్రయాణించిన "నమో భారత్" గంటకు 160 కిలో మీటర్ల వేగంతో ప్రయాణించి, దేశం లో అత్యంత వేగవంతమైన రైలుగా అవతరించింది. వందే భారత్ రికార్డును బద్దలు కొట్టింది. ఢిల్లీ నుం చి మీరట్ వరకు 84 కి.మీ ఇఆర్ ఆర్ టిఎస్ కారిడార్ను రూ.30,274 కోట్లతో నిర్మిస్తున్నారు. వందేభారత్కు ముందు దేశంలో అత్యంత వేగమైన రైలుగా "గతిమాన్ ఎక్స్ప్రెస్"కు పేరుండేది. దీనిని 2016లో ప్రారంభించారు. దేశంలో తొలి సెమీ–హై స్పీడ్ రైలు ఇదే. ఇది హజరత్ నిజాముద్దీర్–ఆగ్రాల మధ్య ఏర్పాటు చేసిన ట్రాక్పై గంటకు 160 కి.మీ వేగంతో నడిచేది. ఆ తర్వాద వందేభారత్ ట్రైన్ వేగవంతమైన ట్రైన్గా నిలిచింది. అయితే, రైల్వే మంత్రిత్వ శాఖ జూన్ 24, 2024లో ఎలాంటి కారణాలు పేర్కొనకుండా వాటి వేగాన్ని గంటకు 160 నుంచి 130 కి.మీ తగ్గించాలని నిర్ణయించింది. ప్రస్తుతం, భారత్లో అన్ని రైళ్లు గంటకు 130 కి.మీ గరిష్ట వేగ పరిమితితో నడుస్తున్నాయి. తూర్పు ఢిల్లీలోని న్యూ అశోక్ నగర్ మరియు ఉత్తరప్రదేశ్లోని మీరట్ సౌత్ మధ్య సేవలందిస్తున్న నమో భారత్ రైలు ఈ మార్గంలోని 11 స్టేషన్లలో కొన్నింటి మధ్య కొన్ని సెకన్ల పాటు గరిష్టంగా 160 కి.మీ/గంట వేగాన్ని చేరకుంటుంది. ఢిల్లీలోని సారాయ్ కాలే ఖాన్ నుంచి ఉత్తర్ ప్రదేశ్ మోడీపురం వరకు 16 స్టేషన్లతో కూడి మొత్తం 82.15 కిమీ. పొడవైన కారిడార్ త్వరలో ప్రారంభించే అవకాశం ఉందని అని నేషనల్ క్యాపిటల్ రీజినల్ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ లిమిటెడ్ అధికారులు తెలిపారు. భారత ప్రభుత్వం (50 శాతం), ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, హర్యానా, రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వాల (ఒక్కొక్కటి 12.5 శాతం) జాయింట్ వెంచర్ అయిన షనల్ క్యాపిటల్ రీజినల్ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ దేశంలోని మొట్టమొదటి ప్రాంతీయ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ను అమలు చేస్తోంది.

## రాకెట్లకూ 'దుస్తులు' కుట్టాడు

### 'ఇస్రో' మెప్పు పొందాడు!




తిరువనంతపురం: మనుషులకే కాదు.. రాకెట్లకూ 'దుస్తులు' కుట్టారు. టైలరింగ్లో తనదైన పనితీరుతో ఇస్రో శాస్త్రవేత్తల్లో ఆదరణ పొందారు. ఆయనే కేరళ నెడుమంగడ్లోని వాండా జంక్షన్కు చెందిన దర్జీ మోహనన్ (67). అనారోగ్య సమస్యలతో ఇటీవల తుదిశ్వాస విడిచిన ఆయనకు ఇస్రో సిబ్బంది నివాళులర్పించారు. ఓ దర్జీగా దేశ అంతరిక్ష కార్యక్రమాలకు ఆయన అందించిన ప్రత్యేక సేవలను గుర్తుచేసు కున్నారు. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ 1987లో కేరళలోని వలియమాలలో తన కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. అప్పటికే మోహనన్ వాండా జంక్షన్లో ఓ చిన్న టైలర్ దుకాణం నడిపేవారు. 1995 నుంచి ఇస్రో ఉద్యోగులకు దుస్తులు కుట్టడం ప్రారంభించారు. అత్యుత్తమ పనితీరుతో అనతికాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకు న్నారు. కొన్నాళ్లకు అంతరిక్ష పరిశోధనల్లో ఉపయోగించే పరికరాల విడిభా గాలకూ ఆయన సేవలు విస్తరించాయి. రాకెట్ భాగాలు, ఇతర విడిభాగాలను కప్పి ఉంచేం దుకు ఉపయోగించే వస్త్రాలను కుట్టడం ప్రారంభించారు.టైలరింగ్ విషయంలో సాధారణ వాటితో పోలిస్తే ఇస్రో అవసరాలు, ఉపయోగించే మెటీరియల్ ఎంతో భిన్నం. దీనికి అనుగుణంగా ఆయన తనను తాను మెరుగులు దిద్దుకున్నారు. రాకెట్ ప్రయోగాల సమయంలో శాస్త్రవేత్తల కోసం ప్రత్యేకంగా రూపొందించిన యూని ఫాంలు విస్తృత గుర్తింపు పొందాయి. పెద్దగా చదువు లేకపోయినా.. పని విషయం లో తన తండ్రి నిత్య విద్యార్థిగా ఉండేవారని మోహనన్ కుమారుడు రాజేశ్ చెప్పారు.

# ఎస్ఐఆర్ నిర్వహణపై నిర్ణయాధికారం మాదే

- సుప్రీంకోర్టులో ఈసీకౌంటర్ అఫిడవిట్
- మా అధికార పరిధికి విఘాతం కలిగించొద్దని వినతి

న్యూఢిల్లీ : నిర్ణీత కాల వ్యవధుల్లో దేశవ్యాప్తంగా 'ఓటర్ల జాబితా సమగ్ర సవరణ' (ఎస్ఐఆర్) ప్రక్రియను నిర్వహించాలనే ఆదేశాలు జారీ అయితే తమ ప్రత్యేక అధికార పరిధికి విఘాతం కలుగుతుందని సుప్రీంకోర్టుకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) తెలిపింది. 'ఓటర్ల జాబితా సమగ్ర సవరణ'కు సంబంధించిన విధానంపై పూర్తి విచక్షణతో స్వతంత్రంగా నిర్ణయాన్ని తీసుకునే అధికారం తమకు ఉందని పేర్కొంది. ఈవిషయంలో ఇతర సంస్థలతో నిమిత్తం లేకుండా పనిచేసే స్వేచ్ఛ తమకు ఉందని ఈసీ చెప్పింది. ఈ మేరకు వాదనలతో సుప్రీంకోర్టులో కౌంటర్ అఫిడవిట్ను ఎన్నికల సంఘం దాఖలు చేసింది. దేశవ్యాప్తంగా నిర్ణీత కాల వ్యవధుల్లో ఎస్ఐ ఆర్ ప్రక్రియను నిర్వహించాలని ఈసీకి ఆదేశాలు ఇవ్వాలంటూ అడ్వకేట్ అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో ఓ పిటిషన్ దాఖలు చేశారు. ప్రత్యేకించి ఎన్నికలకు ముందు తప్పకుండా దేశమంతటా ఎస్ఐఆర్ ప్రక్రియ జరిగేలా చూడాలన్నారు. ఈ పిటిషన్లోని వాదనలను కౌంటర్ చేస్తూ తాజాగా ఈసీ కౌంటర్ అఫిడవిట్ను దాఖలు చేసింది.

**ఆ టైమింగ్స్ మేమే నిర్ణయిస్తాం :** ఓటరు జాబితాల సవరణ ప్రక్రియతో ముడిపడిన ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు తమకు రాజ్యాంగపరమైన, చట్టపరమైన అధికారాలు ఉన్నాయని అఫిడవిట్లో ఈసీ ప్రస్తావించింది. 'ప్రజాప్రాతినిధ్య చట్టం –1950'లోని సెక్షన్ 21 ప్రకారం ఓటర్ల జాబితాల తయారీ, సవరణ ప్రక్రియ తమ పరిధిలోనే జరుగుతుందని సుప్రీంకోర్టుకు ఎన్నికల సంఘం తెలిపింది. వాటిని ఎప్పుడు నిర్వహించాలనేది నిర్ణయించే అధికారాన్ని సెక్షన్ 21 తమకు కల్పించిందని పేర్కొంది. నిర్ణీత వ్యవధుల్లో ఓటర్ల జాబితాల తయారీ, సవరణ ప్రక్రియలను చేపట్టాలనే నిబంధనేదీ సెక్షన్ 21లో లేదని ఈసీ చెప్పింది. ప్రతీ సార్వత్రిక లేదా అసెంబ్లీ ఎన్నికకు ముందు, ఉప ఎన్నికకు ముందు ఓటరు జాబితాల సవరణ చేపట్టాలనే సాధారణ నిబంధన మాత్రమే అందులో ఉందని గుర్తుచేసింది. రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్ –1960లోని 'రూల్ 25' ప్రకారం ఓటరు జాబితాల సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణపై నిర్ణయం తీసుకునే విచక్షణాధికారం తమకే ఉందని ఈసీ వాదించింది. ఈనేపథ్యంలో అడ్వకేట్ అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ్ దాఖలు చేసిన పిటిషన్ను కొట్టివేయాలని సుప్రీంకోర్టును ఎన్నికల సంఘం కోరింది.

**ఆర్టికల్ 324 ప్రకారం ఆ అధికారాలు మావే! :** "దేశ పార్లమెంటు, అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలను నిర్వహించేందుకు, ఓటరు జాబితాల తయారీకి, వాటి తయారీ ప్రక్రియను పర్యవేక్షించడంతో పాటు నియంత్రించేందుకు ఈసీకి




రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 అధికారాన్ని ఇస్తోంది. ఈ అంశాలపై ఈసీకి ఉన్న అధికారాల గురించి చాలాసార్లు సుప్రీంకోర్టు ఆదేశాలు, తీర్పుల్లోనూ ప్రస్తావించారు. ఎన్నికలకు సంబంధించిన వ్యవహారాల్లో చట్టపరమైన ప్రస్తావనలు లేని అంశాలపైనా ఈసీకే అధికారం దక్కుతుందని గతంలో సుప్రీంకోర్టు చెప్పిన దాఖలాలు ఉన్నాయి. ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ సరిగ్గా జరిగిందా? లేదా? అనేది కూడా ఈసీయే నిర్ణయించగలదు" అని సుప్రీంకోర్టులో ఈసీ వాదనలు వినిపించింది.

## చిన్న విషయాలే అని వదిలేస్తే.. కుర్చీకే ఎసరు

### నేపాల్ సంక్షోభంపై యోగి వ్యాఖ్యలు



లక్నో: జెన్–జడ్ నిరసనకారుల ఆందోళనతో నేపాల్ హింసాత్మక ఘటనలు చవిచూసింది. కేపీశర్మ ఓలీ తన ప్రధాని పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. పలువురు రాజకీయ నేతలు ప్రాణభయంతో పరుగులు తీశారు. ఈ నేపథ్యంలో శనివారం ఉత్తర్ప్రదేశ్ ముఖ్యమంత్రియోగిఆదిత్యనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. చిన్న సమస్యలే కదా అని నిర్లక్ష్యంతో వ్యవహరించొద్దని సూచిం చారు. లఖ్నవూలోని రామ్ మనోహర్ లోహియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఐదవ స్నాతకోత్సవంలో యోగి మాట్లాడారు. "నేపాల్ చవిచూసిన దానిని మనం కచ్చితంగా గమనించాల్సిందే. సోషల్ మీడియాను లెక్కచేయకపోవడం వల్ల ఎలాంటి పరిణామాలు చోటుచేసుకున్నాయో చూడండి. అభివృద్ధికి విఘాతం కలిగించే నిర్లక్ష్యం ఇప్పుడు వారు ఎదుర్కొంటున్న పరిస్థితికి కారణమైంది. చిన్న చిన్న విషయాలే అని వదిలేస్తే.. అవన్నీ పెద్ద సమస్యలుగా మారిపోతాయి. చిన్న విషయాలపైనా దృష్టి సారిస్తూ.. కొత్తగా ఎదురయ్యే పరిస్థితులకు మనల్ని మనం సిద్ధం చేసుకోవాలి" అని సూచించారు.రాజకీయ నేతగా మారిన ఒకప్పుటి రెబల్ అయిన కేపీ శర్మ ఓలి.. నేపాల్లో రాజకీయ స్థిరత్వం సాధించలేకపోయారు. అనేక ప్రభుత్వాల్లో భాగం పంచుకున్న ఆయన.. తన చర్యలతో తొందరగానే పదవి నుంచి దిగిపోవాల్సి వచ్చింది. సామాజిక మాధ్యమాలపై నిషేధం, అవినీతి భూతం ఆయన పదవికి ఎసరు తెచ్చింది. ఆయనతో పాటు పలువురు మంత్రులు రాజీనామా చేశారు. కొందరిపై నిరసనకారులు దాడులకు కూడా పాల్పడ్డారు.హింసాత్మక అల్లర్ల అనంతరం నేపాల్లో తాత్కాలిక ప్రభుత్వానికి ప్రధానిగా మాజీ ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ సుశీలా కార్కి బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే.

# భారత్ రానున్న రష్యా నిపుణుడు!



- రష్యా నుండి భారీగా చమురు కొనుగోలు చేస్తున్న భారత్
- ఉక్రెయిన్ లో పుతిన్ యుద్ధానికి భారతదేశం నిధులు సమకూరుస్తుందని అమెరికా ఆరోపణలు

న్యూఢిల్లీ : అమెరికా విధించిన సుంకాల మధ్య రష్యా ఉప ప్రధానమంత్రి దిమిత్రి పాత్రుషెవ్ ఈ నెలలో న్యూఢిల్లీని సందర్శించే అవకాశం ఉంది. పాత్రుషెవ్ వ్యవసాయ రంగ నిపుణుడు. ఆయన పర్యటన ప్రధాన ఉద్దేశ్యం భారతదేశం నుండి రొయ్యల దిగుమతి, ఎరువుల సరఫరాను పెంచడం. అమెరికాకు రొయ్యలను అత్యధికంగా సరఫరా చేసే దేశం భారతదేశం. అయితే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 50% సుంకం విధించడంతో వ్యాపారంపై పెద్ద ప్రభావం పడింది. భారతీయ రొయ్యల ఎగుమతిదారులకు రష్యా ఒక ఆకర్షణీయమైన మార్కెట్గా మారవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**పాత్రుషెవ్ పర్యటన ఎజెండా :** పర్యటన సందర్భంగా దిమిత్రి పాత్రుషెవ్ ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి భారతీయ మంత్రులతో సమావేశం కానున్నారు. వార్షికంగా బిలియన్ల డాలర్ల వ్యాపారం జరిగే అమెరికా భారతీయ రొయ్యలకు అతిపెద్ద మార్కెట్గా ఉంది. అయితే ట్రంప్ విధించిన సుంకాలు ఈ వాణిజ్యాన్ని ప్రభావితం చేశాయి. ఇప్పుడు భారతీయ రొయ్యల ఎగుమతిదారులు అమెరికా మార్కెట్లో ఈక్వెడార్, ఇండోనేషియా, వియత్నాం, చైనా వంటి దేశాల నుండి తీవ్రమైన పోటీని ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో రష్యా రొయ్యల మార్కెట్ భారతదేశానికి ఉపశమనం కలిగించే మార్గంగా మారవచ్చు.

**అమెరికా నుండి సుంకాలపై ఒత్తిడి :** ట్రంప్ ప్రభుత్వం భారతదేశంపై అనేక సుంకాలు విధించింది. దీని వల్ల భారతీయ రొయ్యల దిగుమతిపై మొత్తం సుంకం రేటు 58% కంటే ఎక్కువగా ఉండవచ్చు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పుడు జీ–7 దేశాల మిత్రదేశాలను కూడా భారతదేశంపై సుంకాలు విధించాల్సిందిగా కోరుతున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం జరిగిన జీ–7 విదేశాంగ మంత్రుల సమావేశంలో అమెరికా భారతదేశం, చైనాపై సుంకాలు విధించాలనే ప్రతిపాదన చేసింది.

**భారతదేశ వైఖరి :** రష్యా నుండి చమురు కొనుగోలు చేయడం ద్వారా భారతదేశం ఉక్రెయిన్లో పుతిన్ యుద్ధానికి నిధులు సమకూరుస్తుందని అమెరికా ఆరోపించింది. అయితే భారతదేశం ఈ ఆరోపణలను తిరస్కరించింది. ఈ ఆరోపణలు అన్యాయమైనవి అని పేర్కొంది. భారతదేశం తన విధానాన్ని జాతీయ ప్రయోజనాలు, ర్కెట్ పరిస్థితులు, ఇంధన భద్రతకు అనుగుణంగా ఉందని సమర్థించుకుంది.

## నేపాల్ దిశగా లండన్..

### ఒక్కడి కోసం వేలాదిగా రోడ్లపైకి జనం



లండన్: ప్రపంచ వ్యాప్తంగా నేపాల్ సంక్షోభం ముగియ ముందుకే పలు దేశాల్లో కొత్త సంక్షోభాలు తెరపైకి వస్తున్నాయి. వాటిల్లో మరో నేపాల్గా ఏ దేశం మారుతుందో అని ప్రపంచ దేశా లు ఆందోళన చెందుతున్నాయి. తాజా గా లండన్ వీధుల్లో శనివారం వేలాది మంది ఒక వ్యక్తికి మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. 'యునైట్ ది కింగ్డమ్' పేరుతో నిర్వహించిన ఈ ర్యాలీతో లండన్లో వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ర్యాలీలో పాల్గొన్న జనసమూహాన్ని నియంత్రించడానికి పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సి వచ్చిందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఈ ర్యాలీ ఏ రాజకీయ పార్టీ కోసమో, ప్రభుత్వానికి మద్దతుగా చేసిందో కాదు. టామీ రాబిన్సన్ అనే వ్యక్తి కోసం చేసింది

**ఇంతకీ టామీ రాబిన్సన్ ఎవరు..** టామీ రాబిన్సన్ అసలు పేరు స్టీఫెన్ క్రిస్టోఫర్ యాక్స్లీ లెన్నాన్. ఆయన బ్రిటన్లో ప్రసిద్ధ మితవాద కార్యకర్తగా గుర్తించు పొందారు. 2009లో రాబిన్సన్ ఇంగ్లీష్ డిఫెన్స్ లీగ్ సంస్థను స్థాపించారు. ఈ సంస్థ ముస్లిం వ్యతిరేక ప్రకటనలు, నిరసనలు చేయడంతో ప్రచారం పొందింది. వలసదారుల గురించి, ముఖ్యంగా ముస్లిం సమాజం గురించి వివాదాస్పద ప్రకటనలు చేస్తూ తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ సంపాదించుకున్నారు. ద్వేషపూరిత ప్రసంగాలు, హింసను ప్రేరేపించడం వంటి ప్రకటనలు చేయడంతో ఆయనపై చాలా కేసులు నమోదు అవ్వడంతో పాటు కోర్టు ధిక్కార కేసులు ఉన్నాయి. దీంతో ఆయన జైలుకు కూడా వెళ్లాల్సి వచ్చింది. సోషల్ మీడియా ప్లాట్ఫామ్లలో ఆయనకు ప్రజాదరణ చాలా ఎక్కువగా ఉంది. కానీ ద్వేషపూరిత కంటెంట్ కారణంగా ఆయన సోషల్ మీడియా ఖాతాలు పదేపదే నిషేధించారు.తాజాగా ఆయన మద్దతుదారులు నిర్వహించిన ర్యాలీ దేశంలో పెద్ద సంచలనం సృష్టించింది. ఆయన మద్దతుదారులు తనను బ్రిటిష్ గుర్తింపు, భద్రత కోసం పోరాడుతున్న నాయకుడిగా పేర్కొంటున్నారు. రాబిన్సన్ వలసలు, తీవ్రవాదం వంటి అంశాలపై బహిరంగంగా మాట్లాడుతారని, అందుకే తాము ఆయనతో నిలబడుతున్నట్లు చెబుతున్నారు.

# 2027 ఏడాది హరిద్వార్ లో అర్ధకుంభ్

- తేదీలు ప్రకటించిన అఖిల భారత అఖార పరిషత్ పుష్కర్ ధామి
- అర్ధకుంభ్ 2027 కోసం 82 కొత్త పదవులను సృష్టించినట్టు ప్రకటన
- జూలై 2024లో పుష్కర్ ధామి కేబినెట్ ప్రతిపాదనలకు ఆమోదం

న్యూఢిల్లీ : ఉత్తరాఖండ్ లోని హరిద్వార్లో 2027లో జరిగే అర్ధకుంభ్ తేదీలను ప్రకటించారు. అఖిల భారత అఖార పరిషత్ పుష్కర్ ధామి ప్రభుత్వ ప్రతిపాదనను ఆమోదించింది. దీంతో పాటు షాహీ స్నానాల తేదీలను కూడా నిర్ణయించింది. అయితే ఉత్తరాఖండ్ ప్రభుత్వం అధికారికంగా తేదీలను కొంతకాలం తర్వాత ప్రకటించి, ఆపై తమ వంతుగా అర్ధ కుంభ్ సన్నాహాలను ప్రారంభిస్తుంది. కానీ అఖార పరిషత్ ఇప్పటికే సన్నాహాలను ప్రారంభించింది.

**3 షాహీ స్నానాలు :** ఈసారి హరిద్వార్ లో జరిగే అర్ధకుంభ్ 2027లో పాత సంప్రదాయంలో ఒక మార్పు కనిపిస్తుంది. అదేంటంటే ఈసారి సాధు–సన్యాసులు, వైరాగులు, అఖారాలతో కలిసి 3 షాహీ స్నానాలు ఉంటాయి. మొదటి షాహీ స్నానం మార్చి 6, 2027న మహాశివరాత్రి పర్వదినాన జరుగుతుంది. రెండవ షాహీ స్నానం మార్చి 8, 2027న సోమవతి అమావాస్య రోజున జరుగుతుంది. మూడవ షాహీ స్నానం ఏప్రిల్ 14, 2027న వైశాఖి పర్వదినాన జరుగుతుంది. వైశాఖి రోజున మేష సంక్రాంతి ఉంటుంది. ఈ రోజున జరిగే స్నానం అత్యంత పవిత్రమైనది. అమృత స్నానంగా పరిగణిస్తారు.

**శతాబ్దాల నాటి అర్ధకుంభ్ సంప్రదాయం :** అఖార పరిషత్ అధ్యక్షుడు, నిరంజని అఖార కార్యదర్శి మహంత్ రవీంద్ర పురి మాట్లాడుతూ.. కుంభ్, అర్ధకుంభ్ సంప్రదాయం శతాబ్దాల నాటిదని అన్నారు. ప్రయాగ్రాజ్, హరిద్వార్లలో కుంభ్, అర్ధకుంభ్ సంప్రదాయం ఉంది. ఇందులో స్నానం చేయడం ద్వారా భక్తులు పుణ్యం పొందుతారని, మోక్షాన్ని కోరుకుంటారని చెప్పారు. ఈ ఏడాది అర్ధకుంభ్ యోగం ఏర్పడుతుంది. అదే ఏడాది త్రయంబకేశ్వర్ నాసిక్ లేదా ఉజ్జయినిలో సింహస్థ పర్వ యోగం కూడా ఉంటుంది. ఇది ఈసారి నాసిక్లో జూలై–ఆగస్టు 2027లో జరుగుతుంది.

**అర్ధకుంభ్ కోసం 82 పదవులు :** హరిద్వార్లో జరిగే అర్ధకుంభ్ 2027 కోసం 82 కొత్త పదవులను సృష్టించనున్నారు. పుష్కర్ ధామి కేబినెట్ జూలై 2024లో ఈ ప్రతిపాదనను ఆమోదించింది. వీరిని అర్ధకుంభ్ మేళా సంస్థలో నియమిస్తారు.



కుంభ్, అర్ధకుంభ్ కోసం 2 సంవత్సరాల ముందే మేళా సంస్థను ఏర్పాటు చేస్తారు. దీని పని సన్నాహాలను పర్యవేక్షించడం. 82 కొత్త పదవుల్లో 9 శాశ్వత, 44 తాత్కాలిక, 29 ఔట్సోర్స్ నియామకాలు ఉంటాయి. శాశ్వత, తాత్కాలిక పదవులకు రెవెన్యూ, లోనివి, నీటిపారుదల, తాగునీరు, పట్టణ అభివృద్ధి, ఆర్థిక, అకౌంటెన్స్ వంటి ఇతర విభాగాల నుండి అధికారులు, ఉద్యోగులను పంపుతారు. ఔట్సోర్స్ ద్వారా కాంట్రాక్టర్లు మొదలైనవారిని నియమిస్తారు.



కొన్నిసార్లు చిన్న చిన్న నిర్ణయాలే మీ జీవితాన్ని శాశ్వతంగా మార్చగలవు.-పండిత రమాబాయి




మీరు వెళ్ళడానికి భయపడే దారి, మీరు వెతుకుతున్న నిధిని కలిగి ఉంటుంది. దయానంద సరస్వతి



జీవితంలో మీరు నేర్చుకోగల ఉత్తమ పాఠాలలో ఒకటి ప్రశాంతంగా ఎలా ఉండాలో నేర్చుకోవడం సావిత్రిబాయి పూలే

# సూపర్ సిక్స్ - సూపర్ హిట్ తోవైసీపీలో వణుకు

● కూటమి పథకాలు ప్రజల గుండెల్లో నిలిచిపోయాయి. ● కూటమి ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలి
● టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేమూరి ఆనంద్ సూర్య



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి సూపర్ సిక్స్ – సూపర్ హిట్తో వైసీపీలో వణుకు పుడుతుందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేమూరి ఆనంద్ సూర్య అన్నారు. ఈ సందర్భంగా మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన వైసీపీ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ "సూపర్ సిక్స్ %-% సూపర్ హిట్" కార్యక్రమం విజయవంతమవడంతో వైసీపీ నేతల్లో వణుకు మొదలైందని వ్యాఖ్యానించారు. "కూటమి ప్రభుత్వం తీసుకున్న పథకాలు ప్రజల గుండెల్లో నిలిచిపోయాయి. అందుకే జగన్ రెడ్డి, వైసీపీ నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు" అని అన్నారు.
సూపర్ సిక్స్ %-% సూపర్ హిట్ విజయోత్సాహం :"సెప్టెంబర్ 10న అనంతపురంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ నేత మాధవ్ పాల్గొన్న మహాసభలో లక్షలాది ప్రజలు హాజరయ్యారు. అక్కడ ప్రజలు కూటమి ప్రభుత్వం చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలపై హర్షం వ్యక్తం చేశారు. అదే సమయానికి వైసీపీకి వెన్నులో వణుకు పుట్టింది. 151 సీట్లు గెలిచి అధికారంలోకి వచ్చిన జగన్ పార్టీ ఇప్పుడు 11కి పడిపోయే స్థితిలో ఉందని స్పష్టమైంది" అని అన్నారు.
**ఎన్టీఆర్ భరోసా పెన్షన్ఆథకం :**"ప్రతి నెల ఒకటవ తేదీకి 64 లక్షల మందికి ఇంటి గుమ్మం వద్దకే పెన్షన్లు అందుతున్నాయి. ఇప్పటివరకు ఈ పథకానికి రూ.45 వేల కోట్లు కూటమి ప్రభుత్వం ఖర్చు చేసింది. ఇదే చంద్రబాబు నాయకత్వంలోని నిబద్ధత" అని ఆయన తెలిపారు.
స్త్రీ శక్తి పథకం :"మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి ఇప్పటివరకు ఐదు కోట్ల ప్రయాణాలు జరిగాయి. దీని వలన కుటుంబాలకు 200 కోట్లు ఆదా అయ్యాయి. ఈ పథకం మహిళల జీవితాల్లో పెద్ద మార్పు తీసుకొచ్చింది" అని వివరించారు.
**దీపం-2 పథకం :**"రూ.1704 కోట్లతో 2.45 కోట్ల సిలిండర్లు రాష్ట్ర ప్రజలకు అందించాం. ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఈ పథకం వల్ల పేదలకు ఊరట లభిస్తోంది" అని చెప్పారు.
అన్నదాత సుఖీభవ :"జగన్ పాలనలో రైతులకు ఇచ్చింది కేవలం 13,500 రూపాయలే. అందులోనూ 38 లక్షల మందికే పరిమితం. కానీ కూటమి ప్రభుత్వం 46 లక్షల మంది రైతులకు రూ.20,000 సాయం అందిస్తోంది. అంతేకాక కౌలు రైతులను కూడా ఈ పథకంలో చేర్చింది. రైతులు నిజమైన భరోసా పొందుతున్నారు" అని ఆనంద్ సూర్య స్పష్టం చేశారు.
**తల్లికి వందనం :**"జగన్ హయాంలో కేవలం 42 లక్షల మందికే వర్తింపజేశారు. కూటమి ప్రభుత్వం అయితే 67 లక్షల మంది తల్లుల ఖాతాల్లో 10 వేల కోట్లు జమ చేసింది. ఒక ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ సాయం అందుతోంది. ఈ స్థాయి నిబద్ధతను చూపినది చంద్రబాబు మాత్రమే" అని గుర్తు చేశారు.
**ఉద్యోగాలు, పెట్టుబడులు :**"మంత్రి నారా లోకేష్ గారి ఆధ్వర్యంలో 16,347 ఉపాధ్యాయ పోస్టులు 15 నెలల్లోనే భర్తీ అయ్యాయి. ఒక్క రూపాయి అవినీతి జరగలేదు. అంతేకాకుండా రాష్ట్రానికి 11 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చి, 10 లక్షల ఉద్యోగ అవకాశాలు సృష్టించే పనిలో కూటమి ప్రభుత్వం ఉంది. యువతకు ఇది ఆశాజ్యోతి" అని ఆయన వివరించారు.
వైసీపీ పాలనపై తీవ్ర విమర్శలు : "జగన్ పాలనలో నిరుద్యోగం 24 శాతానికి చేరి దేశంలోనే ఏపీ ప్రథమస్థానం సంపాదించింది. 4 వేల మంది నిరుద్యోగులు, 400 మంది ఉద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అవినీతి, నిర్లక్ష్యం, నిరుద్యోగం %-% ఇవే వైసీపీ పాలన యొక్క వారసత్వం. తాడేపల్లి ప్యాలెస్కు నిధులు మళ్లించి, పథకాలను లబ్ధిదారులకు అందించకుండా జగన్ దోపిడీ చేశాడు" అని ఆరోపించారు. "రాష్ట్ర ప్రజలు వైసీపీ మోసపూరిత ప్రచారాలకు నమ్మొద్దు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యం. పవన్ కళ్యాణ్, బీజేపీ నేతలు కూడా ఇదే స్పష్టం చేశారు. కాబట్టి ఈ కూటమి ప్రభుత్వాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి కర్తవ్యం" అని వేమూరి ఆనంద్ సూర్య పిలుపునిచ్చారు.

# గండికోటకు 'మోస్ట్ ప్రామిసింగ్ న్యూ డెస్టినేషన్' అవార్డు

**బిజినెస్ లేజర్ ట్రావెల్ అండ్ మైస్ ఎగ్జిబిషన్లో పురస్కారం అందుకున్న ఏపీ పర్యాటక ప్రతినిధి పద్మారాణి**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి దేశంలోని ప్రముఖ ట్రావెల్ ట్రేడ్ షో అయిన బిజినెస్ లేజర్ ట్రావెల్ అండ్ మైస్ ఎగ్జిబిషన్ లో ఆంధ్రప్రదేశ్ టూరిజం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఏపీలోని గండికోటకు 'మోస్ట్ ప్రామిసింగ్ న్యూ డెస్టినేషన్' అవార్డు రావడం రాష్ట్రస్థాయిని పెంచింది. వివరాల్లోకి వెళ్తే సెప్టెంబర్ 11 నుండి 13 వరకు న్యూఢిల్లీలోని యశోభూమిలో ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన బిఎల్ టిఎం లో ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగం సత్తా చాటింది. వ్యాపారం, విశ్రాంతి ప్రయాణం, పర్యాటకంలో రాష్ట్రం తన ఉనికిని ప్రదర్శించింది. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్లో వైవిధ్య ప్రదర్శనతో రాష్ట్రం తన విశాలమైన పర్యాటక అవకాశాలను అందంగా, ఆకర్షణీయంగా ప్రదర్శించి అవార్డు సాధించింది. ఈ అవార్డును ఏపీ టూరిజం అథారిటీకి చెందిన చీఫ్ మార్కెటింగ్ అధికారిణి, కమ్యూనికేషన్ ఆఫీసర్ పద్మారాణి సీలా అందుకున్నారు. అదే విధంగా ఈవెంట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ స్టాల్ వద్ద పర్యాటక ప్రొఫెషనల్స్కు రాష్ట్రంలోని విభిన్న ఆకర్షణలపై అవగాహన కల్పించారు. ప్రధానంగా వారసత్వ ప్రదేశాలు, సముద్రతీర పర్యాటక గమ్యస్థానాలు, గ్రామీణ పర్యాటకం, పర్యావరణ పర్యాటక ఆవిష్కరణల ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శన రాష్ట్రాన్ని ఆఫ్బీట్, సస్టెయినబుల్ మరియు అనుభవాత్మక పర్యాటక గమ్యస్థానంగా స్థిరపరచిందనడంలో అతిశయోక్తి లేదు.
**గండికోటకు జాతీయ స్థాయిలో గుర్తింపు :**"భారతదేశపు గ్రాండ్ కేనియన్"గా గుర్తింపు పొందిన ఏపీ లోని గండికోటకు, మరియు భారత ప్రభుత్వం పర్యాటక మంత్రిత్వ శాఖ మద్దతుతో నిర్వహించిన 'రెస్పాన్సిబుల్ టూరిజం అవార్డ్స్'లో "మోస్ట్ ప్రామిసింగ్ న్యూ డెస్టినేషన్ అవార్డు" లభించింది. ఈ అవార్డు గండికోటకు వరించడం ద్వారా అడ్వెంచర్ టూరిజం ఇష్టపడే పర్యాటకులకు ఉత్సాహం ఇస్తోంది. బీఎల్టీఎమ్ 2025లో, ఆంధ్రప్రదేశ్ టూరిజం ప్రతినిధులు %దీ2దీ% స్పీడ్ నెట్వర్కింగ్ సెషన్లలో పాల్గొన్నారు. తద్వారా శ్రీలంక, ఇజ్రాయెల్, సెయింట్ పీటర్స్బర్గ్, నార్తర్న్ యూరోప్ నుండి వచ్చిన కార్పొరేట్ బయ్యర్లు, మైస్ ప్లానర్లు, టూర్ ఆపరేటర్లు, డెస్టినేషన్ మేనేజ్మెంట్ కంపెనీలు (%ఇవీజం%), హాస్పిటాలిటీ బ్రాండ్స్, అంతర్జాతీయ టూరిజం బోర్డులతో పరస్పర విశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, కొత్త మైత్రీ సంబంధాలను నెలకొల్పారు. మైస్ టూరిజం విస్తరణపై దృష్టి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్నం, గండికోట, సూర్యలంక బీచ్ తదితర ప్రదేశాల ద్వారా ప్రపంచ స్థాయి మైస్ సదుపాయాలను అభివృద్ధి చేయాలని సంకల్పించింది. మొత్తంగా కాన్ఫరెన్సు, కార్పొరేట్ ఈవెంట్లు, ప్రోత్సాహక ప్యాకేజీలు వంటి వాటి ద్వారా మైస్ టూరిజం విభాగంలో అగ్రగామిగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశంలో కేవలం బిజినెస్ మరియు మైస్ పర్యాటకంపై దృష్టి సారించిన ప్రధాన ట్రేడ్ షో అయిన %దీూవీ% ఈవెంట్లో 500కిపైగా ఎగ్జిబిటర్లు, 15,000కిపైగా ప్రీ-క్వాలిఫైడ్ బయ్యర్లు పాల్గొన్నారు. ఫెయిర్ఫెస్ట్ మీడియా లిమిటెడ్ ఈ ఈవెంట్ నిర్వహించింది.. ఈ ట్రేడ్ షోలో పాల్గొనడం ద్వారా ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగ అవకాశాలను ప్రపంచానికి తెలిపినట్లు అయింది

# రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన రహదారుల కల్పనకు కృషి

● రూ.620 కోట్లతో ప్రతిపాదనలు ● సాంవత్సరిక మరమ్మతులకు రూ.167 కోట్లు
● మంత్రి జనార్ధనరెడ్డి వీడియో కాన్ఫరెన్స్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన రహదారుల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం నిర్దిష్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతుందని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. రహదారుల మరమ్మతులు, అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, రాబోయే రోజుల్లో ఆర్ అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికపై ఆ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో మొత్తం 45,433 కి.మీ ఆర్ అండ్ బీ శాఖ పరిధిలో రహదారులు ఉండగా.. అందులో దాదాపు 31,854 కి.మీ రహదారులకు మరమ్మతులు చేయాల్సి అవసరం ఉందన్నారు. వివిధ డివిజన్ల నుంచి రూ. 620 కోట్ల ప్రతిపాదనలు రాగా వాటిలో రూ. 500 కోట్లతో ఆయా మరమ్మతులు పూర్తి చేయడానికి అన్ని విధాలుగా ఏర్పాట్లు చేసుకోవడం జరిగిందన్నారు.. మిగిలిన 19,571 కి.మీ రహదారులను వార్షిక మెయింటెనెన్స్ కింద అభివృద్ధి చేయాల్సి ఉంది.. ప్రస్తుతం వార్షిక మెయింటెన్స్ క్రింద 878 ప్రతిపాదనలతో రూ. 167 కోట్లతో రహదారుల నిర్వహణ పనులు ప్రస్తుతం క్షేత్రస్థాయిలో సాగుతున్నాయి. అదే సమయంలో అడిషనల్ ప్లాన్ (1) కింద ప్రతిపాదించిన రూ. 1000 కోట్లతో 772 కి.మీ మేర స్టేట్ హైవేలు, 1332 కి.మీ మేర జిల్లా ప్రధాన రహదారులు.. మొత్తంగా 2104 కి.మీ రోడ్ల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదన ఆర్థిక శాఖ వద్ద ఉంది... అదనంగా మరో అడిషనల్ ప్లాన్ ద్వారా వార్షికంగా 4,229 కి.మీ రహదారులను రూ. 2000 కోట్లతో రెన్యువల్ చేయాల్సిన అవసరం కూడా ఉంది. ఇక తాజాగా రాష్ట్ర ప్రభుత్వం అదనపు ప్లాన్ లో భాగంగా రూ. 500 కోట్లతో తీవ్రంగా దెబ్బతిన్న స్టేట్ హైవేలు, జిల్లా ప్రధాన రహదారుల అప్ గ్రేడేషన్ కోసం పరిపాలనా అనుమతులు జారీ చేసిన నేపథ్యంలో, వాటిని సాధ్యమైనంత త్వరగా అమలు పరిచే విధంగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని మంత్రి ఆదేశించడం జరిగింది.. అదే సమయంలో



రాష్ట్రంలో ప్రస్తుతం వర్షాలు, వరదలు నేపథ్యంలో తీవ్రంగా దెబ్బతిన్న రహదారులకు త్వరితగతిన పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు.. రాష్ట్రంలో తుఫానులతో దెబ్బ తిన్న రహదారులకు సంబంధించి డ్రోన్ల ద్వారా సర్వే చేసి, సమగ్ర వివరాలను సేకరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఆర్ అండ్ బీ శాఖ ఈఎన్ సీ వివేకానందరెడ్డి, ఏపీఆర్డీసీ ఎండీ శ్రీనివాస్ రెడ్డి, తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అవినీతి లేని విలువలతో కూడిన రాజకీయాలు చేస్తా

● నేను చేస్తున్న అభివృద్ధిని హైజాక్ చేస్తే సహించను ● నన్ను కెలకాలని ప్రయత్నిస్తే అపరిచితుడు బయటికి వస్తాడు
● కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ కీలక వ్యాఖ్యలు



ఏలూరు, ఉమ్మడి ప. గో. జిల్లా బ్యూరో : తాను నిజాయితీగా, అవినీతికి తావులేకుండా విలువలతో కూడిన రాజకీయాలు చేస్తానని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ స్పష్టం చేశారు. గోదావరి జిల్లా కేంద్రమైన భీమవరంలో జిల్లా బిజెపి కార్యాలయంలో ఈ వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ఎవరో చేసిన అభివృద్ధిని తానే చేశానని చెప్పుకునే వ్యక్తిత్వం తనది కాదని, అదే సమయంలో తాను చేసిన అభివృద్ధి గురించి గట్టిగా చెప్పడానికి తాను వెనుకాడబోనని అన్నారు. తాను ఆర్థికంగా సామాన్యుడినే అయినప్పటికీ, నిబద్ధత, ఆత్మవిశ్వాసం, ప్రజలకు అందుబాటులో ఉండటంలో తాను చాలా గట్టివాడినని ఆయన చెప్పారు.
**సామాన్యుడిఆానే పని చేస్తాను :**తనను కొందరు 'సామాన్యుడు' అని అంటున్నారని, తాను రాజకీయాల్లో ఒక్క రూపాయి కూడా సంపాదించాలనే ఆలోచన లేకుండా సామాన్యుడిగానే పని చేస్తున్నానని మంత్రి తెలిపారు. "నేను గానీ, నా చుట్టూ ఉన్న వ్యక్తులు గానీ అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు, అవినీతికి పాల్పడినట్లు మీ దృష్టికి వస్తే, దయచేసి పత్రికా ముఖంగా నాకు తెలియజేయండి. నేను చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను హైజాక్ చేయడానికి ప్రయత్నిస్తే, తగిన సమాధానం చెప్పడానికి వెనకాడను" అని ఆయన హెచ్చరించారు.
**నిబద్ధతతోనే రాజకీయాల్లోకి వచ్చాను :** తాను వారసత్వంగా రాజకీయాల్లోకి రాలేదని, డబ్బు సంపాదించడానికి గానీ, వ్యాపార సామ్రాజ్యాన్ని కాపాడుకోవడానికి గానీ రాజకీయాల్లోకి రాలేదని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ అన్నారు. "బీజేపీకి దేశంలో కేవలం రెండు పార్లమెంట్ స్థానాలు ఉన్నప్పుడు, ఆ పార్టీ సిద్ధాంతాలు, దేశభక్తి తో రాజకీయాల్లోకి వచ్చాను అన్నారు. తన మంచితనాన్ని చేతగానితనంగా చూస్తే సహించను అని పేర్కొన్నారు. విద్యార్థి రాజకీయాల నుంచే డబ్బు, అధికారం ఉన్నవారికి భయపడకుండా వివిధ సమస్యల పరిష్కారానికి పోరాడాను అన్నారు. అహంకారపూరిత రాజకీయాలకు తన వద్ద స్థానం లేదు అని ఆయన స్పష్టం చేశారు.
**అభివృద్ధియే నాఆ బ్రాండ్ఆ:** తాను ఒక సాధారణ కార్యకర్తగా రాజకీయ జీవితం ప్రారంభించి, గత ఎన్నికలలో నర్సాపురం పార్లమెంట్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రెండు లక్షలకు పైగా భారీ మెజారిటీతో గెలిచి కేంద్ర మంత్రి అయ్యానని, ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. తన అభివృద్ధి కార్యక్రమాలకు అందరూ సహకరించాలని ఆయన కోరారు. భీమవరం బైపాస్, ఎన్.హెచ్.-165కు నిధుల మంజూరు, నరసాపురానికి వందే భారత్ రైలు, రోడ్డు నిర్మాణానికి సి.ఐ.ఆర్.ఎఫ్. నిధులు, పార్లమెంట్ పరిధిలోని రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిలు తన బ్రాండ్గా నిలిచాయని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, తనను కలవడానికి మధ్యవర్తులు లేదా అపాయింట్మెంట్లు అవసరం లేదని ఆయన అన్నారు. వివిధ పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలతో నిరంతరం సంప్రదిస్తూ అందరి సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. బాధ్యత లేని వ్యక్తులు తనను కెలికితే తనలోని అపరిచితుడు బయటకు వస్తాడని ఆయన హెచ్చరించారు.

# ఆదివాసీలకు అక్షర జ్ఞానం అందించని ప్రభుత్వం సిగ్గుపడాలి

● ఏజెన్సీ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలు పెంచండి ● ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఏపీసీసీ చీఫ్ షర్మిలారెడ్డి
● మాటలకే పరిమితం అవుతున్న కూటమి నేతల హామీలు

ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ ఆదివాసీ బిడ్డలకు అక్షరజ్ఞానం అందించలేని కూటమి ప్రభుత్వం సిగ్గుపడాలని ఏపీ సి సి చీఫ్ షర్మిలారెడ్డి విమర్శించారు- శనివారం ఆమె మాట్లాడారు గిరిజన విద్యకు మహర్దశ, పెద్దపీట లాంటి ఆర్భాటాలు కేవలం మాటలకే పరిమితమయ్యాయి అని చెప్పారు. పెద్దపీట కాదు. ట్రైబల్ వెల్ఫేర్ పై మీరేసింది కత్తిపీట అన్నారు. మంత్రులుగా మహర్దశ మీకు కానీ.. గిరిజన బిడ్డలకు కాదు. అని ఆమె విమర్శించారు. పాఠశాలలు తెరుచుకొని మూడు నెలలు దాటినా. ఏజెన్సీ ప్రాంతాల్లోని బడుల్లో కనీసం ఒక్క ఉపాధ్యాయుడు లేడంటే రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నట్లా ? లేనట్లా ? అని ఆమె ప్రశ్నించారు. విద్యాశాఖ పని చేస్తున్నట్లా? నిద్రపోతున్నట్లా ? అన్నారు. గిరిపుత్రుల విద్యోన్నతికి కూటమి ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చింది. వెలుగుల పేరుతో గిరిజన విద్యార్థుల జీవితాల్లో చీకట్లు నింపుతోందన్నారు. ఉపాధ్యాయులు లేక, చదువులు సాగక రాష్ట్రంలో గిరిజన విద్య కుంటుపడుతోందని విమర్శించారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ ని విద్యా రంగంలో ఉన్న సమస్యల పూర్తిగా పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని షర్మిలా రెడ్డి చెప్పారు. డీఎస్సీ నియామకాలు పూర్తయ్యే వరకు ఆదివాసీ బిడ్డలకు చదువులు దూరం చెయ్యడం తగదన్నారు. ఖాళీలను భర్తీ చేసే దాకా విద్యా వాలంటీర్లను నియమించి చదువులు సాగేలా చూడాలన్నారు. పాడేరు, అరకు ఏజెన్సీ ప్రాంతాల్లో దాదాపు 70 స్కూళ్ళలో ఇదే పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే తగిన చర్యలు చేపట్టాలని షర్మిలా రెడ్డి డిమాండ్ చేశారు.



# 2026 అక్టోబర్ కల్లా మచిలీపట్నం పోర్టు సిద్ధం

**రాష్ట్ర రవాణా రహదారులు భవనాల శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎంటి కృష్ణబాబు**



మచిలీపట్నం: సెప్టెంబరు 13, 2025లి మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులను వేగవంతం చేసి 2026 అక్టోబర్ లో పోర్టు రవాణ కార్యకలాపాలు ప్రారంభిస్తామని రాష్ట్ర రవాణ రహదారులు భవనాల శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎం టి కృష్ణబాబు పేర్కొన్నారు. శనివారం ఉదయం ఆయన అధికారులతో కలిసి మచిలీపట్నం పోర్టు నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. నార్త్, సౌత్ బ్రేక్ వాటర్, డ్రెడ్జింగ్, బెర్తులు, రహదారులు, పరిపాలన భవనాలు, గిడ్డంగుల నిర్మాణాలు తదితర పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏపీ మారిటైం బోర్డు సీఈవో ప్రవీణ్ ఆదిత్యతో కలిసి పరిపాలన భవనంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఆయన ఇప్పటి వరకు ఆయా పనుల పురోగతి ఎంత వరకు పూర్తయ్యాయనే దానిపై సమీక్షించారు. పెద్ద మొత్తంలో యంత్రాలు, మ్యాన్ పవర్ పెంచి నిర్దేశించిన సమయానికి పోర్టు పనులను పూర్తిచేయాలని ఆయన ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రూ.5,500 కోట్ల వ్యయంతో చేపట్టిన మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులను వేగవంతం చేసి 2026 అక్టోబర్ కల్లా పోర్టు రవాణా కార్యకలాపాలను ప్రారంభించాలనే కృత నిశ్చయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఉన్నారని పేర్కొన్నారు. మచిలీపట్నం పోర్టు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవసరాలను తీర్చడంతో పాటు సమీపంగా ఉన్న తెలంగాణ రాష్ట్ర అవసరాలు కూడా తీరుతాయని అన్నారు. ప్రణాళికలో భాగంగా మొత్తం 16 బెర్తులను ఏర్పాటు చేస్తున్నామని, మొదటి దశగా నాలుగు బెర్తులను అనుకున్న సమయానికి పూర్తి చేసి కార్యకలాపాలను ప్రారంభిస్తామని, మిగిలిన బెర్తుల నిర్మాణ పనులను కొనసాగిస్తామని.

# గుంటూరులో స్ట్రాంగ్ వాటర్ డ్రైన్లకు ప్రతిపాదనలు సిద్ధం

● కేంద్రమంత్రి పెమ్మసాని వెల్లడి ● గుంటూరులో మరో అభివృద్ధి ప్రణాళికలు ● రూ.125 కోట్ల నిధులకు ప్రతిపాదనలు
● అమృత్ పథకం పనులపై సమీక్ష ● మంత్రి నారాయణతో కలిసి పెమ్మసాని ఎమ్మెల్యేల సమావేశం



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ గుంటూరును మరింత అభివృద్ధి పరచేందుకు పెమ్మసాని ప్రణాళికలు రచిస్తున్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డుతో పాటు స్ట్రాంగ్ వాటర్ డ్రైన్ ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్నామని కేంద్ర గ్రామీణ, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ఇందుకుగాను మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ తో స్థానిక ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్ , గల్లా మాధవి , రామాంజనేయులుతో కలిసి ఆయన తన క్యాంపు కార్యాలయంలో శనివారం సమీక్ష నిర్వహించారు ఇందులో భాగంగా రూ 48 కోట్లతో ప్రారంభం కానున్న ఇన్నర్ రింగ్ రోడ్డు పనులను తాత్కాలికంగా ఆపి, ఇన్నర్ రింగ్ రోడ్డు తో పాటు మరో రూ. 70 కోట్ల వ్యయంతో స్ట్రాం వాటర్ డ్రైన్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నిర్ణయించారు. వెరసి రూ. 128 కోట్ల వ్యయంతో ఇన్నర్ రింగ్ రోడ్డుతో పాటు స్ట్రాంగ్ వాటర్ డ్రైన్లను చేపడితే గుంటూరు శివారు ప్రాంతాల్లో రాకపోకల ఇబ్బందులు పూర్తిగా పరిష్కారం అవుతాయని సమీక్షలు చర్చించారు. ఇందుకు మంత్రి నారాయణ కూడా సుముఖత వ్యక్తం చేశారు అలాగే అమృత్ పథకం ద్వారా చేపడుతున్న గోరంట్ల ట్యాంక్ పనులను కూడా వేగవంతం చేయాలని, అమృత్ 2.0 టెండర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా చర్చించారు. ఈ సమావేశంలో జిఎంసి కమిషనర్ పులి శ్రీనివాసులు , సి ఆర్ డి ఏ ఇంజనీరింగ్ చీఫ్ కృష్ణారెడ్డి , పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ ప్రభాకర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# మొండిగేటు నిర్మాణంతో ముంపు సమస్యకు చెక్

● మార్చిలో నిర్మాణ పనులు ప్రారంభిస్తాం ● రూ.7.50 కోట్లు మంజూరు చేసిన రైల్వే శాఖ అధికారులు ● డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేస్తున్నాం
● అసెంబ్లీ మైనారిటీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్,ఎమ్మెల్యే నసీర్ వెల్లడి



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ మొండిగేటు నిర్మాణంతో గుంటూరు నగరంలో ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపబోతున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. శనివారం గుంటూరు కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన ప్రాంతాలను ఎమ్మెల్యే నసీర్ పరిశీలించారు. ఆ ప్రాంత ప్రజలతో మాట్లాడి ధైర్యం చెప్పారు. తాము 24 గంటలు అందుబాటులో ఉంటామని, ఏ సమస్య వచ్చినా తనను సంప్రదించాలని సూచించారు. గుంటూరు నగరంలోని వర్షపు నీరంతా మొండిగేటు ద్వారా గుంటూరు చానల్ లో కలుస్తుందని, అయితే ఇక్కడ కేవలం వెంట్ 5 మీటర్లలోపు మాత్రమే ఉందని చెప్పారు. దీంతో వర్షపు నీరు వేగంగా బయటికి వెళ్లే అవకాశం లేక లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్నాయని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ఈ సమస్యపై దృష్టి సారించానని, రైల్వే అధికారులను అనేక దఫాలుగా సంప్రదించామని వివరించారు. మున్సిపాలిటీతో సంబంధం లేకుండా రైల్వే అధికారులను ఒప్పించి రూ.7.50 కోట్లు మొండిగేటు నిర్మాణానికి మంజూరు చేయించామని వెల్లడించారు. ఈ పనులు రానున్న మార్చిలో ప్రారంభిస్తామని, 11 మీటర్ల మేర వెంట నిర్మించనున్నామని తెలిపారు. అప్పటి వరకు గుంటూరు నగరంలో డ్రెయినేజీ వ్యవస్థను పటిష్టం చేస్తున్నామని, ప్రజలకు సహకరించాలని కోరారు. నగరంలోని వినోభానగర్ ఆర్ అండ్ బీ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, దీని కోసం ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని కలిశామని తెలిపారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని బాధ్యతగా తీసుకుని పని చేస్తున్నామని స్పష్టం చేశారు. అధికారం చేపట్టిన మొదటి రోజు నుంచే ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడుతున్నామని వెల్లడించారు.

# 2025 జాతీయ స్థాయిలో జరిగిన ప్రిజన్ హైజీన్లో మూడో స్థానం

**రాజమహేంద్రవరం కేంద్ర కారాగారం కాంస్య పతకం**




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర జైళ్ల శాఖ ఆధ్వర్యంలో హైదరాబాదులోని అప్పాలో ఇటీవల నిర్వహించిన 7వ ఆల్ ఇండియా ప్రిజన్ డ్యూటీ మీట్-2025లో జాతీయ స్థాయిలో జరిగిన ప్రిజన్ హైజీన్ పోటీలో రాజమహేంద్రవరం కేంద్ర కారాగారానికి కాంస్య పతకం సాధించిందనీ కేంద్ర కారాగార పర్యవేక్షణాధికారి ఎస్. రాహుల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని కేంద్ర కారాగార పర్యవేక్షణాధికారిగా విధులు నిర్వహిస్తున్న తాను స్వీకరించామన్నారు. జైళ్లలో పరిశుభ్రత, ఆరోగ్యకర వాతావరణం కల్పించడంలో కేంద్ర కారాగారం, రాజమహేంద్రవరం సాధించిన ఈ విజయాన్ని సిబ్బంది సమష్టి కృషినీ రాష్ట్ర జైళ్ల శాఖ ఉన్నతాధికారులు అభినందించారని తెలిపారు. ఈ పురస్కారంతో రాష్ట్ర జైళ్ల శాఖకు గౌరవం చేకూరిందని ఆయన తెలిపారు.

# ప్రభుత్వ డాక్టర్లపై దాడులకు పాల్పడినవారిపై చట్టపరమైన చర్యలు

**వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి చిత్తూరు ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్లు, సిబ్బందిపై దాడులకు పాల్పడినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వైద్యారోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. నైట్ డ్యూటీలో ఉన్న డాక్టర్లు, సిబ్బందిపై శుక్రవారం అర్ధ రాత్రి కొందరు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. సిబ్బంది వ్యవహారశైలిలో లోపాలేమైనా ఉంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చెయ్యాలే తప్ప భౌతిక దాడులకు .





# అద్భుతాల నిలయం శ్రీవారి ఆలయం

## భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నపురాతన మండపాలు, శిల్పాలు

## శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల ప్రత్యేక కథనం


**%పచ్చని హరిత తోరణాలు. చుట్టూ ఎత్తైన పర్వతాలు. ఎటు చూసినా ప్రకృతి రమణీయత, దైవ కళ ఉట్టిపడేలా నిత్యం గోవిందా నమః సంకీర్తన. స్వామి వారి వైభవాన్ని చాటే ఆనంద నిలయం తిరుమల. అందుకే మహర్షులు, పురాణ ఇతిహాసాలలో పేర్కొనబడినట్లుగా సకలసృష్టిలో వేంకటాచల పర్వతాన్ని మించిన పర్వతం మరొకటి లేదు. తరతరాల తిరుమలలో తనివితీరని మహిమలు ఎన్నో, మరెన్నో ఇక్కడ నిక్షిప్తం అయ్యాయి. స్వామి వారి వైభవాన్ని తెలుసుకోవాలంటే సామాన్య మానవులకు అర్థం కాదనే చెప్పాలి. మానుష జన్మం సంపూర్ణం కావాలంటే శ్రీవారి పాద పద్మాలను సేవించాలని, ఇదే ముక్తి మార్గానికి బాట వేస్తుందని పురాణాలు చెబుతున్నాయి. ఆపద మొక్కులవాడై, అభయము ప్రసాదించే వాడై అర్చావతార మూర్తిగా కలియుగంలో ఆనంద నిలయంలో కొలువైన స్వామి దుష్టశిక్షణ శిష్ట రక్షణార్థం మానవులను కాపాడేందుకు వెలిశారు స్వామి . మరిన్ని వివరాలలోకి వెళితే...**

### ఆలయం నిర్మాణం ఇలా ...


తిరుమల శేషాచలగిరుల్లో వెలసిన శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయం క్రీ.పూ.12వ శతాబ్దంలో 2.2 ఎకరాల విస్తీర్ణంలో 415 అడుగుల పొడవు, 263 అడుగుల వెడల్పుతో నిర్మితమైంది. శ్రీవారి ఆలయంలో మొత్తం మూడు ప్రాకారాలున్నాయి. ఆలయం గోడలు వెయ్యేళ్ల క్రితం నాటివిగా శాసనాల ద్వారా తెలుస్తోంది. ఆలయంలో ఆభరణాలు, పవిత్రమైన వస్త్రాలు, తాజా పూలమాలలు, చందనం తదితరాలను భద్రపరుచుకోవడానికి వేర్వేరుగా గదులున్నాయి. వీటితో పాటు లడ్డూ ప్రసాదం తయారీకి పోటు, శ్రీవారి నైవేద్యం తయారీకి ప్రత్యేక వంటగదులున్నాయి.

దేవతలు, ఋషులు, మహనీయులైన సాధువులకు స్వామి వారు మరో ఆలయాన్ని నిర్మించుకున్నారట. మానవులకు ఆ ఆలయం కనపడుతుందా? అసలు ఆ ఆలయాన్ని ఎవరు నిర్మించారు. ఆ ఆలయం అసలు ఎక్కడ ఉంది. సప్త గిరులు సకల దేవతల నిలయం. ఆ ఆనంద స్వరూపిణి దర్శనానికి నిత్యం దేవతలు, మహా ఋషులు వస్తుంటారట. ఆ దేవతలు, ఋషులు, శ్రీవారిని ఆనంద నిలయంలో కాకుండా తిరుమలలో మరో శ్రీవారి ఆలయానికి వెళ్తూ ఉంటారట. దీనిపై ఆగమ పండితులు ఆగమ సలహాదారులు ఏం చెబుతున్నారంటే.బ్రహ్మాది దేవతలు, సమస్త గణాలు, సప్త ఋషులు, అష్ట దిక్పాలకులు ఈ కలియుగంలో శ్రీ మహా విష్ణువు ధరించిన శ్రీ శ్రీనివాసుని అవతారాన్ని తరించి, సేవించి స్వామి అనుగ్రహాన్ని పొందుతారట. స్వయంభూ మన్వంతర కాలంలో ఆది కృతయుగంలో వైకుంఠం నుంచి భూలోకానికి శ్రీ శ్రీదేవి, భూదేవి సమేతుడై అవతరించాడట. ఈ వెంకటాచల పర్వతంపై శ్వేతవరాహ కల్పం చివరి వరకు వేంచేసి ఉంటానని బ్రహ్మాది దేవతలకు శ్రీవారు సెలవిచ్చారట. వెయ్యి స్తంభాలతో అనేకమైన గోపురాలు, ప్రాకారాలతో మహత్తరమైన దేవాలయాన్ని నిర్మించాలని సేవ శిల్పి విశ్వకర్మకు సూచించారట. అందులో తాను వేంచేసి ఉంటానని శ్రీశ్రీనివాసుడు చెప్పారట. స్వామి వారు చెప్పినట్లు విశ్వకర్మ దేవాలయాన్ని నిర్మిస్తారట. స్వయంభూ మన్వంతర కాలంలో నిర్మించిన శ్రీవారి ఆలయం ఇప్పటికీ భూమండలంపై వెంకటాచల పర్వతాల్లో అదృశ్యంగా, దివ్యమైన దేవాలయంగా ఉందని స్వామి వారు సజీవంగా సకల పూజల్ని అందుకుంటున్నారని వెంకటాచల మహత్యం చెబుతుంది. భౌతికమైన జీవితాలను అనుభవించే మానవ మాత్రులకు కనిపించదని శ్రీవారి ఆలయ మాజీ ప్రధాన అర్చకులు లు తెలిపారు.తరతరాల తిరుమలలో తనివితీరని మహిమలు ఎన్నో, మరెన్నో ఇక్కడ నిక్షిప్తం అయ్యాయి. స్వామి వారి వైభవాన్ని తెలుసుకోవాలంటే సామాన్య మానవులకు అర్థం కాదనే చెప్పాలి. మానుష జన్మం సంపూర్ణం కావాలంటే శ్రీవారి పాద పద్మాలను సేవించాలని, ఇదే ముక్తి మార్గానికి బాట వేస్తుందని పురాణాలు చెబుతున్నాయి. ఆపద మొక్కులవాడై, అభయము ప్రసాదించే వాడై అర్చావతార మూర్తిగా కలియుగంలో ఆనంద నిలయంలో కొలువైన స్వామి దుష్టశిక్షణ శిష్ట రక్షణార్థం మానవులను కాపాడేందుకు వెలిశారు స్వామి.

### రాజవంశాల విరాళాలు



శ్రీవారి ఆలయం అభివృద్ధికి ఎన్నో రాజవంశాలకు చెందిన రాజులు, రాణులు, సేనాధిపతులు, ఇంకెందరో భక్తులు ఇతోధికంగా విరాళాలు అందించి సహకరించారు. అద్భుత నిర్మాణమైన శ్రీవారి ఆలయంలో పలు ఉప ఆలయాలు, మండపాలు కొలువుదీరాయి. తిరుమల శ్రీవారి ఆలయంలోని మండపాలను ఆనాటి చక్రవర్తులు, రాజులు అద్భుతమైన శిల్ప కళా నైపుణ్యంతో నిర్మిచారు. ఇందులో మహాద్వారం, కృష్ణరాయమండపం, రంగనాయక మండపం, తిరుమలరాయ మండపం, అద్దాల మండపం %-% ఆఇనా మహల్, ధ్వజస్తంభ మండపం, కళ్యాణ మండపం తదితరాలు ఉన్నాయి. ఇక్కడ ఉన్న పైకప్పు, స్థంభాలపై కృష్ణస్వామివారు, లక్ష్మీ నరసింహస్వామి, వరాహస్వామి, శ్రీ వేంకటేశ్వరస్వామి తదితర దేవతా మూర్తులు, లక్ష్మీదేవి అమ్మవారి వివిధ రూపాలు, జంతువులు, లతలు, పుష్పాలతో కూడిన శిల్పాలతో నిర్మించారు. ప్రధాన గోపురం లేదా మహాద్వారమును 13వ శతాబ్ధంలో నిర్మించినట్లు ఆలయంలోని శాసనాల ద్వారా తెలుస్తోంది. ఇక్కడే కుడిగోడపై అనంతాళ్వారులు ఉపయోగించిన గునపం వ్రేలాడదీయబడి ఉంటుంది.



**కృష్ణరాయమండపం :** మహాద్వారానికి ఆనుకొని లోపలి వైపు 16 స్థంభాలపై ముసలిపై ఉన్న సింహం, దానిపై కుర్చుని స్వారి చేస్తున్న వీరుల శిల్పాలతో కూడిన ఎత్తైన మండపమే కృష్ణరాయమండపం. ఈ మండపంలో కుడివైపున తిరుమల దేవి, చిన్నాదేవిలతో కూడిన శ్రీకృష్ణదేవరాయల నిలువెత్తు రాగి ప్రతిమలు, ఎడమవైపు చంద్రగిరి రాజైన వెంకటపతి రాయల రాగిప్రతిమ, ఆ పక్కన విజయనగర ప్రభువైన అచ్యుతరాయలు, ఆయన రాణి వరదాజి అమ్మాణ్ణి వీరి నిలువెత్తు నల్లరాతి ప్రతిమలు నమస్కార భంగిమలో ఉన్నాయి.

**రంగనాయక మండపం : :** శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపాన్ని శ్రీరంగనాథ యాదవ రాయలు క్రీ.శ 1310 %-% 1320 మధ్య కాలంలో నిర్మించారు. ఈ మండమంలో వివిద రకాల శిల్పాలతో సుందరంగా మండప నిర్మాణం జరిగింది. క్రీ.శ 1320 %-% 1360 మధ్య కాలంలో శ్రీరంగంలోని శ్రీరంగనాథుని ఉత్సవమూర్తులు ఈ మండపంలో భద్రపరిచారు. అందువల్లే దీన్ని రంగనాయక మండపమని పిలుస్తున్నారు.

**తిరుమలరాయ మండపం :** రంగనాయక మండపాన్ని అనుకుని పడమర వైపునకు ఉన్న ఎత్తయిన స్తంభాల మండపమే ఊంజల్మండపం లేదా తిరుమలరాయ మండపం అంటారు. ఈ మండపంలోని వేదిక భాగాన్ని క్రీ.శ. 1473లో సాళువ నరసింహరాయలు నిర్మించగా, క్రీ.శ.16వ శతాబ్ధంలో సభాప్రాంగణ మండపాన్ని ఆరవీటి తిరుమలరాయలు నిర్మించాడు. ఇందులోని స్థంభాలపై శ్రీ వైష్ణవ, పశు%-%పక్షాదుల శిల్పాలు ఉన్నాయి. ఈ మండపంలో రాజా తోడరమల్, అతని తల్లి మాతా మోహనా దేవి, భార్య పిటా బీబీ లోహ విగ్రహాలు ఉన్నాయి. బ్రహ్మోత్సవ సమయంలో ధ్వజారోహణం నాడు శ్రీవారు ఈ మండపంలోనికి వేంచేసి పూజలందుకుంటారు.

**అద్దాల మండపం - ఆఇనా మహల్ :** కృష్ణరాయ మండపానికి ఉత్తరం దిక్కున ఉన్నదే అద్దాల మండపం లేదా ఆఇనా మహల్ అంటారు. దీనిని 36 స్థంభాలతో అద్భుతంగా నిర్మిచారు. ఇందులో మందిరం, అంతరాళం, గర్భగృహం ఉన్నాయి. ఇక్కడ ప్రతి రోజు స్వామివారికి డోలోత్సవం నిర్వహిస్తారు.

**ధ్వజస్తంభ మండపం :** రెండవ గోపురమైన వెండి వాకిలిని తాకుతూ ధ్వజస్తంభ మండపాన్ని క్రీ.శ 1470లో విజయనగర చక్రవర్తి సాళువ నరసింహరాయులు నిర్మించారు. 10 రాతి స్థంభాలతో నిర్మిచిన మండపంలో బంగారు ధ్వజస్తంభం, బలిపీఠం ఉంటాయి. ఈ స్థంభాలపై వివిద దేవతామూర్తుల శిల్పాలు, ఇంకా సృష్ఠికి సంబంధించిన స్త్రీ, పురుషుల సంబంధాలను తెలిపే అనేక శిల్పాలు పొందుపరిచారు. ప్రతి ఏటా బ్రహ్మోత్సవంలో తొలిరోజు ఈ ధ్వజస్తంభంపై గరుడకేతనం ఎగురవేస్తారు. దీన్నే ధ్వజారోహణం అంటారు. ధ్వజస్తంభానికి తూర్పు దిక్కున అనుకొని ఉన్న ఎత్తైన పీఠమే బలిపీఠం. శ్రీవారి ఆలయంలో నివేదన అనంతరం అర్చకులు బలిని ఆయా దిక్కుల్లో ఉన్న దేవతలకు మంత్రపూర్వకంగా సమర్పిస్తారు.



**వసంత మండపం:** తిరుమల శ్రీవారి ఆలయానికి మహాప్రదక్షిణ మార్గంలో నైరుతిమూలలో వసంత మండపం ఉంది.

**కళ్యాణ మండపం :** శ్రీవారి గర్భాలయానికి దక్షిణంవైపు క్రీ.శ.1586లో శ్రీ అవసరం చెన్నప్ప అనే నాయకుడు కల్యాణ మండపాన్ని నిర్మించారు. 80 అడుగుల పొడుగు, 30 అడుగుల వెడల్పుతో 27 స్థంబాలతో నిర్మించారు. ఇందులో మధ్య భాగంలో నాలుగు చిన్న స్తంభాలు ఉన్న గ్రానైట్ వేదిక ఉన్నది. పూర్వ కాలంలో ఈ కల్యాణ వేదికపై శ్రీ మలయప్పస్వామి వారికి, శ్రీదేవి భూదేవిలకు కల్యాణోత్సవం నిర్వహించేవారు.



**తిరుమామణి మండపం :** బంగారు వాకిలికి గరుడ సన్నిధికి మధ్యగల ప్రదేశం. సుప్రభాత సేవలో భక్తులు ఇక్కడి నుండే శ్రీవారి సేవలో పాల్గొంటారు.




**స్నపన మండపం :** బంగారువాకిలి దాటి లోపలికి వెళ్లిన వెంటనే ఉండేదే 'స్నపనమండపం'. క్రీ.శ.614లో పల్లవరాణి సామవై ఈ మండపాన్ని నిర్మించి, భోగ శ్రీనివాసమూర్తి వెండి విగ్రహాన్ని సమర్పించింది. ఈ స్నపనమండపాన్నే తిరువిలాన్ కోయిల్ అంటారు. ఆనందనిలయం జీర్ణోర్ధరణ సమయంలో ఈ మండపం నిర్మించబడిందని చెబుతారు.

**రాములవారి మేడ :** స్నపనమండపం దాటగానే కుడివైపు ఎత్తుగా కనిపించేదే "రాములవారిమేడ". తమిళంలో మేడు అంటే ఎత్తయిన ప్రదేశం అని అర్థం. ఇక్కడ రాములవారి పరివారమైన అంగద, హనుమంత, సుగ్రీవుల విగ్రహాలున్నాయి. ప్రస్తుతం ఆనందనిలయంలో ఉన్న శ్రీ సీతారామలక్ష్మణుల విగ్రహాలు ఇక్కడ ఉండేవని, అందువల్లే ఇది రాములవారి మేడ అని పిలువబడుతోంది అని కూడా అంటారు.

**శయనమండపం :** రాములవారి మేడ దాటి లోపల ప్రవేశించిన వెంటనే ఉన్న గదే శయనమండపం. శ్రీవేంకటేశ్వరస్వామివారు వెలసిన గర్భాలయానికి ముందున్న అంతరాళమే శయనమండపం. ప్రతిరోజూ ఏకాంత సేవ ఈ మండపంలో వెండి గొలుసులతో వేలాడదీసిన బంగారు పట్టె మంచంమీద శ్రీ భోగ శ్రీనివాసమూర్తి శయనిస్తారు.


**కుల శేఖరపడి :** శయనమండపానికి, శ్రీవారి గర్భాలయానికి మధ్యన రాతితో నిర్మించిన ద్వారబంధం ఉంది. అదే కులశేఖరపడి. పడి అనగా మెట్టు, గడప అని అర్థం.



**గర్భాలయం :** కులశేఖరపడి అనే బంగారు గడపను దాటితే ఉన్నదే శ్రీవారి గర్భాలయం. శ్రీవేంకటేశ్వర స్వామివారు స్వయంభువుగా సాలగ్రామ శిలామూర్తిగా ఆవిర్భవించి ఉన్నచోటే గర్భాలయం. దీనినే "ఆనంద నిలయం" అంటారు. ఈ ఆనంద నిలయంపై ఒక బంగారు గోపురం నిర్మించబడింది. దీనినే ఆనందనిలయ విమానం అంటారు.

**శ్రీ వేంకటేశ్వరస్వామి (మూలవిరాట్టు) :** గర్భాలయంలో స్వయంవ్యక్తమూర్తిగా నిలిచివున్న దివ్యమూర్తి శ్రీ వేంకటేశ్వరస్వామి. నిలబబడివున్నందున ఈ ఆర్చామూర్తిని "%ొ%.స్థానకమూర్తి%ొ%." అంటారు. అంతేగాక స్థిరంగా ఉన్నందువల్ల "%ొ%.ధ్రువమూర్తి%ొ%." అని, "ధ్రువబేరం" అని కూడా అంటారు.

**ఎన్. లక్ష్మీనారాయణ**
**తిరుపతి బ్యూరో ప్రతినిధి - 6301107116**



# మ్యాచ్‌పైనే ఫోకస్ పెట్టండి

## మిగతావి పట్టించుకోవద్దు'- భారత్Xపాక్ మ్యాచ్ పై టీమ్ఇండియా కోచ్ స్పందన




ఆసియా కప్ లో భాగంగా దుబాయ్ వేదికగా ఆదివారం భారత్- పాకిస్థాన్ మ్యాచ్ జరగనుంది. అయితే ఈ మ్యాచ్ ప్రారంభానికి ముందే వాతావరణం అంతటా వేడెక్కింది. ఈ ఏడాది ఏప్రిల్ లో పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత ఇరుజట్లు తలపడడం ఇదే తొలిసారి. ఇప్పటికీ రెండు దేశాల మధ్య వివాదాలు సద్దుమణగలేదు. ఇలాంటి పరిస్థితిలో పాకిస్థాన్తో భారత్ క్రికెట్ ఆడకూడదని అనేక మంది అభిమానులు, నెటిజన్లు డిమాండ్ చేశారు. బాయ్కాట్ అంటూ ట్రెండ్ కూడా చేస్తున్నారు. మరి ఈ నేపథ్యంలో టీమ్ ఇండియా బ్యాటింగ్ కోచ్ సీతాన్షు కోటక్ ఈ వ్యవహారంపై స్పందించాడు. మరి కోటక్ ఏమన్నాడంటే?

టీమ్ ఇండియా ప్లేయర్లు క్రికెట్ పై మాత్రమే దృష్టి సారించాలని, మిగిలిన ఏ విషయాలను పట్టించుకోకూడదని బ్యాటింగ్ కోచ్ సీతాన్షు కోటక్ స్పష్టం చేశారు. "బిసిసిఐ ప్రభుత్వ నిర్ణయంతో పూర్తిగా ఏకీభవించింది. పాక్తో మ్యాచ్ గురించి బోర్డు క్లారిటీ ఇచ్చినప్పటి నుంచీ మా దృష్టి మ్యాచ్పై మాత్రమే ఉంది. భారత్- పాక్ మ్యాచ్ ఎల్లప్పుడూ ఆసక్తికరమే. ప్లేయర్లు కూడా మైదానంలో ఆటపైనే మొత్తం ఫోకస్ పెట్టాలి. మిగతా విషయాలేవీ పట్టించుకోకూడదు" అని కోటక్ చెప్పారు. అనంతరం ఇరుజట్ల కెప్టెన్లూ దూకుడుగానే ఉంటామని అన్నారు.

**క్రీడా శాఖ మాజీ మంత్రి స్పందన :** ఉగ్రదాడి తర్వాత తొలిసారి మ్యాచ్ ఉన్నందున సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అలాగే దీనిపై భిన్నమైన డిమాండ్లు వినిపిస్తున్నాయి. దీనిపై కేంద్ర క్రీడా శాఖ మాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్ను కూడా మీడియా ప్రశ్నించింది. దీనికి ఆయన, ఆసియా క్రికెట్ కౌన్సిల్, ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ బోర్డులు నిర్వహించే టోర్నమెంట్లను బహిష్కరించలేమని అనురాగ్ ఠాకూర్ వివరించారు.

"ఆసియా క్రికెట్ కౌన్సిల్, ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ బోర్డులు నిర్వహించే మల్టీనేషనల్ టోర్నమెంట్లలో మన మ్యాచుల్లో కచ్చితంగా పాల్గొనాలి. ఒకవేళ అలా ఆడకుండా తప్పుకుంటే, ఆ దేశాల జట్లను ఆ టోర్నీ నుంచి ఎలిమినేట్ చేస్తారు. అంతే కాదు మన ప్రత్యర్థి జట్టుకు పాయింట్లు ఇచ్చేస్తారు. అయితే టీమ్ఇండియా ఎట్టి పరిస్థితుల్లోనూ పాక్తో ద్వైపాక్షిక సిరీస్లో ఆడదు. భారత్పై పాకిస్థాన్ ఉగ్రవాద దాడులు ఆపే వరకు టీమ్ఇండియా ద్వైపాక్షిక సిరీస్లు ఆడకూడదని మేం ఎప్పుడో నిర్ణయం తీసుకున్నాం" అని ఠాకూర్ అన్నారు.

**జోరుమీదున్న భారత్ :** కాగా, ఈ టోర్నీలో తొలి మ్యాచ్లో యూఏఈపై భారీ విజయం సాధించిన యువ భారత్ జోష్మీదుంది. అభిషేక్ శర్మ, శుభ్మన్ గిల్, తిలక్ వర్మ, సంజు శాంసన్, సూర్య కుమార్, దూబే, రింకూ లాంటి ఆటగాళ్లతో టీమ్ఇండియా ఫుల్ స్ట్రాంగ్గా ఉంది. బుమ్రా, కుల్దీప్, అక్షర్, వరుణ్ లాంటి ప్లేయర్లతో బౌలింగ్ లైనప్ కూడా బలంగా ఉంది. అన్ని విభాగాల్లో భారత్ పటిష్ఠంగా ఉంది.

**అదే చివరిసారి :** భారత్- పాక్ చివరిసారిగా 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో తలపడ్డాయి. ఈ మ్యాచ్లో భారత్ 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ 49.4 ఓవర్లలో 241 పరుగులు చేసింది. అనంతరం ఛేదనలో దిగిన భారత్ 42.3 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. ఛేజింగ్లో విరాట్ కోహ్లీ (100లి పరుగులు) సెంచరీతో అలరించగా, శ్రేయస్ అయ్యర్ (56 పరుగులు) రాణించాడు.

# దుబాయ్‌లో ఎవరి 'బంతి' తిరిగేనో..!

## నేడు ఆసియా కప్‌లో భారత్ - పాకిస్థాన్ పోరు

ఆసియా కప్‌లో భారత్ – పాకిస్థాన్ పోరుకు అంతా సిద్ధం. ఇరు జట్లూ ఇప్పటికే తొలి మ్యాచులు ఆడేశాయి. పసికూనలపై ఘన విజయాలను నమోదు చేశాయి. ఇప్పటివరకూ జరిగిన నాలుగు మ్యాచులు రసవత్తరంగా లేవనే చెప్పాలి. ఆదివారం దుబాయ్ వేదికగా భారత్ – పాక్ పోరులో ఎవరిది పైచేయి అవుతుందనేది ఆసక్తికరంగా మారింది. పిచ్‌ను చూస్తే 'స్పిన్'దే కీలక పాత్ర. ఇరుజట్లలోనూ నాణ్యమైన స్పిన్ విభాగం ఉంది.

**మనోళ్లు ఇలా..:** అంతర్జాతీయంగా టీ20 టాప్ స్పిన్నర్ల జాబితాలో వరుణ్ చక్రవర్తి రెండో స్థానం. ఐసీసీ ర్యాంకుల్లో భారత్ తరఫున మెరుగైన బౌలర్ కూడా అతడే. గత ఛాంపి యన్స్ ట్రోఫీలో టీమ్‌ఇండియా విజయంలో కీలక పాత్ర పోషిం చాడు. ఇక అక్షర్ పటేల్ స్పిన్ ఆల్‌రౌండర్‌గా అదరగొట్టేస్తు న్నాడు. మరి వీరిద్దరిని నడిపించే 'చైనామన్' బౌలర్ కుల్‌దీప్ యాదవ్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిందే. ఆరు నెలల తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడే అవకాశం రావడంతో దాన్ని రెండు చేతులతో అందిపుచ్చుకున్నాడు. దుబాయ్ పిచ్ తన సొంతమ నేలా చెలరేగిపోయాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో ఫామ్‌ను కొనసాగిస్తూ.. ఆసియా కప్ తొలి మ్యాచ్‌లోనే యూఏఈపై నాలుగు వికెట్ల ప్రదర్శన చేశాడు. వైవిధ్యమైన అత డి బౌలింగ్ ముందు పసికూన నిలవలేకపోయింది. అయితే, చాన్నాళ్లు బెంచ్‌కే పరిమితమైనా తనలోని సత్తా తగ్గలేదని నిరూపించాడు. స్టంప్స్ లక్ష్యంగా అతడి బౌలింగ్‌ను తట్టుకోవ డం పాక్ యువ బ్యాటింగ్ విభాగానికి కష్టమే. తన 'స్పిన్' ఎటాక్‌తో విరుచుకుపడతాడని అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు.




**నలుగురితో పాక్..** ఇటీవలే అఫ్గాన్‌పై హ్యాట్రిక్ వికెట్లు తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన మహ్మద్ నవాజ్ అత్యంత ప్రమాదకారి. అతడికి తోడుగా అబ్రార్ అహ్మద్ కూడా కీలకమే. ఇక సుఫియాన్ ముకీమ్, సయామ్ అయుబ్ కూడా పార్ట్ స్పిన్‌తో వికెట్లు తీసే బౌలర్లు. అయితే, భారత బ్యాటర్లు వీరిని ఎలా ఎదుర్కొంటారనేది ఆసక్తికరం. సీనియర్లు రోహిత్, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్ వంటి ఆటగాళ్లు లేకుండా తొలిసారి మినీ టోర్నీలో టీమ్‌ఇండియా ఆడుతోంది. స్పిన్‌ను కాచుకొని క్రీజ్‌లో నిలదొక్కుకుంటే దుబాయ్‌లో పరుగులు చేయడం పెద్ద కష్టమేం కాదు.

**'కీ' ప్లేయర్లు వీరే :** భారత్ – పాకిస్థాన్ మ్యాచ్‌లో ఎవరు బాగా ఆడితే ఆ బ్యాటర్ లేదా బౌలర్ హైలైట్ అయిపోవడం ఖాయం. ఇప్పుడు కూడా ఇరుజట్లలోనూ ప్రధాన ప్లేయర్లు తమ సత్తా చాటేందుకు ఆత్రుతగా ఉన్నారు. జస్‌ప్రీత్ బుమ్రాను పాక్ బ్యాటర్లు ఎలా ఎదుర్కొంటారో చూడాలి. టీమ్‌ఇండియాపై చెలరేగిపోయే షహీన్ అఫ్రిదిపై మన బ్యాటర్లు ఆధిపత్యం ప్రదర్శిస్తే తిరుగుండదు. బ్యాటింగ్‌లో అభిషేక్– గిల్ జోడీ.. బౌలింగ్‌లో కుల్‌దీప్–వరుణ్ చక్రవర్తి జోడీ ప్రధాన ఆకర్షణ అనడంలో సందేహం లేదు.

# ఇండియా - పాక్ మ్యాచ్‌పై దేశంలో తీవ్ర వ్యతిరేకత

### బహిష్కరించాలంటూ పిలుపు - ఆపరేషన్ సిందూర్ తర్వాత ఇది మొదటి మ్యాచ్

### ఇప్పటికే. మ్యాచ్‌ను రద్దు చేయాలని సోషల్ మీడియాలో డిమాండ్లు - బీసీసీఐ పై నెటిజన్లు తీవ్ర పదజాలాలతో విమర్శలు




సెప్టెంబర్ 14న దుబాయ్‌లో జరిగే 2025 ఆసియా కప్‌లో భారత్, పాకిస్తాన్ తలపడనున్నాయి . ఆపరేషన్ సిందూర్ తర్వాత ఈ రెండు జట్లు తలపడటం ఇదే తొలిసారి. ఈ మ్యాచ్ గురించి భారతదేశంలో చాలా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ మ్యాచ్‌ను రద్దు చేయాలని సోషల్ మీడియాలో డిమాండ్లు వస్తున్నాయి. దేశం కంటే క్రికెట్ ముఖ్యం కాదని, రక్తపాతం పారించే పాకిస్తాన్ కు గుణపాఠం చెప్పాలంటే ఆ దేశంతో ఆడకూడదని భారతీయులు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా, భారత్, పాకిస్తాన్ మధ్య జరిగే మ్యాచ్‌ను ఎవరూ చూడవద్దని భారతీయులకు నెటిజన్లు పిలుపునిస్తున్నారు. భారతదేశంలో తీవ్ర వ్యతిరేకత..పైన చెప్పినట్లుగా, పాకిస్తాన్‌తో మ్యాచ్ విషయంలో భారత దేశంలో చాలా వ్యతిరేకత ఉంది. పహల్గామ్‌లో ఉగ్రవాద దాడి తర్వాత, భారతదేశం ఆపరే షన్ సిందూర్ నిర్వహించి పాకిస్తాన్‌లోని ఒక ఉగ్రవాద శిబిరాన్ని ధ్వంసం చేసింది. అప్పటి నుంచి, రెండు దేశాల మధ్య ఉద్రిక్తత నెలకొంది.

ఇది క్రీడలను కూడా ప్రభావితం చేసింది. పాకిస్తాన్ హాకీ జట్టు ఆసియా కప్ ఆడటానికి భారతదేశానికి రాలేదు. కానీ, టీమిండియా సెప్టెంబర్ 14న %ఖాజు%లో జరుగుతున్న 2025 ఆసియా కప్‌లో దుబాయ్‌లో పాకిస్తాన్‌తో మ్యాచ్ ఆడనుంది. ఇది భారతీయులకు కోపం తెప్పించింది. మునుపటి లెజెండ్స్ ఛాంపియన్‌షిప్‌లో, భారత జట్టు పాకిస్తాన్‌తో మ్యాచ్ ఆడటానికి నిరాకరించింది. టోర్నమెంట్ నుంచి తన పేరును ఉపసంహరించుకుంది. ఇప్పుడు, టీమిండియా కూడా అదే మార్గాన్ని అనుసరించాలని భారతీయులు డిమాండ్ చేస్తున్నారు.

**బీసీసీఐపై విమర్శలు..** ఒత్తిడిని కూడా లెక్కచేయకుండా పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడేందుకు సిద్ధంగా ఉన్న బీసీసీఐపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వస్తున్నాయి. అయితే, అభిమానుల ఆగ్రహాన్ని దృష్టిలో ఉంచుకుని, క్రీడా మంత్రిత్వ శాఖ పాకిస్తాన్‌కు సంబంధించి కొత్త విధానాన్ని అమలు చేసినట్లు ప్రకటించింది. దీనిలో భారత జట్టు పాకిస్థాన్‌తో ఎలాంటి ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడదు. అలాగే, భారత జట్టు ఏ టోర్నమెంట్ లేదా మ్యాచ్ కోసం పాకిస్థాన్‌కు వెళ్లదు. పాకిస్తాన్ జట్టును భారతదేశంలో ఆడటానికి కూడా అనుమతించరు. కానీ ఆసియా కప్ ఒక బహుళజాతి టోర్నమెంట్ కాబట్టి, భారత క్రికెట్ జట్టు అందులో ఆడకుండా మేం ఆపబోమని మంత్రిత్వ శాఖ స్పష్టంగా పేర్కొంది. దీని కారణంగా, బీసీసీఐ ఆసియా కప్‌లో పాకిస్థాన్‌తో కూడా ఒక జట్టును రంగంలోకి దింపుతోంది.


# పాక్ జట్టులోకి డేంజరస్ బౌలర్?

ఆసియాకప్–2025లో తమ తొలి మ్యాచ్ లో ఒమన్‌ను చిత్తు చేసిన పాకిస్తాన్.. ఇప్పుడు అసలు సిసలైన పోరుకు సిద్ధమైంది. ఈ మెగా టోర్నీలో భాగంగా పాక్ ఆదివారం తమ చిరకాల ప్రత్యర్థి భారత్ తలపడనుంది. పాక్ ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉంది. ఈ ఈవెంట్‌కు ముందు యూఏఈ వేదికగా జరిగిన ట్రైసిరీస్‌ను కూడా మెన్ ఇన్ బ్లూ సొంతం చేసుకుంది. ఒమన్‌తో జరిగిన మ్యాచ్‌లో పాక్ బ్యాటింగ్ పరంగా కాస్త నిరాశపరిచినప్పటికి బౌలింగ్‌లో మాత్రం అదరగొట్టింది. ముఖ్యంగా స్పిన్నర్లు సైమ్ అయూబ్, మహ్మద్ నవాజ్, సోఫియన్ ముఖియమ్, అబ్రార్ ఆహ్మద్ అద్భుతంగా రాణించారు. అయితే భారత్‌తో మ్యాచ్‌కు మాత్రం పాక్ తుది జట్టులో ఓ మార్పు చోటు చేసుకునే అవకాశముంది.

**హ్యారిస్ రౌఫ్ ఇన్..?** తొలి మ్యాచ్‌కు బెంచ్‌కే పరిమితమైన స్పీడ్ స్టార్ హారిస్ రౌఫ్‌ను ప్లేయింగ్ ఎలెవన్‌లోకి తీసుకురావాలని పాక్ టీమ్ మెనెజ్‌మెంట్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. యూఏఈతో మ్యాచ్‌లో ఫ్రంట్ లైన్ పేసర్‌గా షాహీన్ అఫ్రిది ఒక్కడే ఆడాడు. అతడితో ఆల్‌రౌండర్ ఫహీమ్ అష్రఫ్ బంతిని పంచుకున్నాడు. కానీ టీమిండియా వంటి కఠిన ప్రత్యర్థితో ఆడుతున్నప్పుడు కచ్చితంగా పాక్ వ్యూహాలు మారుతాయి. స్పిన్నర్ సోఫియన్ ముఖియమ్‌ను పక్కన పెట్టనున్నట్లు వార్తలు వస్తున్నాయి. అతడి స్థానంలోనే రౌఫ్ ఎంట్రీ ఇవ్వనున్నాడంట. దుబాయ్ వికెట్ స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటుంది. అయితే భారత బ్యాటర్లు స్పిన్నర్లకు ఎలాగో మెరుగ్గానే ఆడుతారు. కాబట్టి అదనపు ఫాస్ట్ బౌలర్‌తో బరిలోకి దిగేందుకు పాక్ సిద్ధమైందంట. ముఖియమ్‌ను పక్కన పెట్టిన అర్బర్ఆహ్మద్,నవాజ్, అయూబ్ రూపంలో ముగ్గురు స్పిన్నర్లు ఉంటారు. ఒకవేళ నాలుగో స్పిన్నర్ అవసరమైతే కెప్టెన్ సల్మాన్ సైతం బంతిని గింగరాలు తిప్పగలడు. ఈ ఒక్క మార్పు మినహా ఒమన్‌తో ఆడిన జట్టునే పాక్ కొనసాగించే అవకాశముంది.

**భారత్‌తో మ్యాచ్‌కు పాక్ జట్టు..**

సాహిబ్జాదా ఫర్హాన్, సైమ్ అయూబ్, ఫఖర్ జమాన్, సల్మాన్ అలీ అఘా (కెప్టెన్), హసన్ నవాజ్, మహ్మద్ హారీస్ (వికెట్ కీపర్),




మహ్మద్ నవాజ్, ఫహీమ్ అష్రఫ్, షాహీన్ అఫ్రిది, అబ్రార్ అహ్మద్, సుఫియాన్ ముఖీమ్

# బీసీసీఐ 'సైలెంట్' బాయ్ కాట్..?




ఆసియా కప్ లో ఆదివారమే భారత్ – పాకిస్థాన్ జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది. ఇప్పటికే పాక్తో ఆడొద్దని అభిమానుల నుంచి పెద్దఎత్తున డిమాండ్లూ వచ్చాయి. దీంతో బీసీసీఐ పెద్దలు కాస్త వెనకడుగు వేసే లాంటి నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఐసీసీ, ఏసీసీ నిబంధనల మేరకు ఆడుతున్నామని చెబుతున్నప్పటికీ అభిమానుల్లో మాత్రం ఆగ్రహం తగ్గలేదు. దీంతో భారత్ – పాకిస్థాన్ మ్యాచ్కు దూరంగా ఉండాలని బీసీసీఐ పెద్దలు భావిస్తున్నట్లు సమాచారం. కేవలం ఒక్కరిని మాత్రమే ప్రతినిధిగా పంపించినట్లూ తెలుస్తోంది. దుబాయ్కు బీసీసీఐ నుంచి ఒకరు మాత్రమే చేరుకున్నారని.. మిగతావారెవరూ రాలేదని జాతీయ మీడియాలో వార్తలు వచ్చాయి. భారత అభిమానుల 'బాయ్కాట్' క్యాంపెయిన్ వల్లే ఇలాంటి నిర్ణయం తీసుకోవాల్సి వచ్చి ఉంటుందని క్రికెట్ వర్గాలు తెలిపాయి.

**అప్పుడు మాత్రం అంతే..** ఇదే ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీ జరిగింది. టీమ్ఇండియా విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. ఆ టోర్నీలోనూ భారత్ – పాక్ మ్యాచ్ జరిగింది. ఆ పోరును చూసేందుకు పెద్ద సంఖ్యలో బీసీసీఐ పెద్దలు హాజరయ్యారు. రాష్ట్ర సంఘాల ప్రతినిధులూ ప్రత్యక్షంగా చూశారు. కానీ, ఈసారి అలాంటి ఊసే లేదు. అంతేకాకుండా, ఈ మ్యాచ్కు ఫ్యాన్స్ నుంచి కూడా పెద్దగా స్పందన లేదు. చాలా టికెట్లు మిగిలిపోయినట్లు వార్తలు వచ్చాయి. ధరలను తగ్గించినా.. ఎవరూ ఆసక్తి చూపించలేదని తెలుస్తోంది.

# బీసీసీఐ అధ్యక్షుడిగా హర్భజన్ సింగ్!?



భారత క్రికెట్ నియంత్రణ మండలి అధ్యక్ష పదవి రేసులో టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ ఉన్నట్లు తెలుస్తోంది. క్రిక్ బజ్ రిపోర్ట్ ప్రకారం.. బీసీసీఐ అత్యున్నత పదవికి పంజాబ్ క్రికెట్ అసోసియేషన్ 45 ఏళ్ల హర్భజన్ను నామినేట్ చేసినట్లు సమాచారం. అయితే నామినేషన్ల అధికారిక జాబితా ఇక వెల్లడించలేదు. కానీ రాష్ట్ర క్రికెట్ సంఘం మద్దతు ఉన్న అభ్యర్థులు మాత్రమే బీసీసీఐ ప్రెసిడెంట్ పదవికి పోటీ చేయడానికి అర్హులు. రోజర్ బిన్నీ పదవి కాలం ముగియడంతో ప్రస్తుతం బీసీసీఐ అధ్యక్షుడి పోస్ట్ ఖాళీగా ఉంది. దీంతో ఈ నెలాఖరులో బీసీసీఐ ప్రెసిడెంట్ తో పాటు ఉపాధ్యక్షుడు, కార్యదర్శి, జాయింట్ సెక్రటరీ, కోశాధికారి పదవులకు ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల అధికారి ఏకే జోటి విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 20, 21 తేదీల్లో నామినేషన్లను స్వీకరిస్తారు.

అభ్యర్థులు సెప్టెంబర్ 23 వరకు నామినేషన్లను ఉపసంహరించుకోవచ్చు. సెప్టెంబర్ 28న ఓటింగ్తో పాటు లెక్కింపు కూడా జరగనుంది. అదే రోజున బీసీసీఐ వార్షిక సర్వసభ్య సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో పంజాబ్ క్రికెట్ బోర్డు ప్రతినిధిగా హర్భజన్ సింగ్ పాల్గొనున్నాడు.అతడితో పాటు బెంగాల్ క్రికెట్ అసోయేషిన్ తరపున భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ సైతం ఈ భేటీకి హాజరుకానున్నారు. వీరిద్దరితో పాటు పలు రాష్ట్ర క్రికెట్ అసోషియేషన్ ప్రతినిధులు పాల్గొనున్నారు. కాగా బీసీసీఐ ప్రెసిడెంట్ రేసులో భజ్జీతో పాటు కిరణ్ మోరే పేరు కూడా వినిపిస్తోంది. ఈసారి బీసీసీఐ బాస్ పదవి వెస్ట్ జోన్ నుంచి దక్కే అవకాశముంది. కిరణ్ మోరే సౌరాష్ట్రకు చెందిన క్రికెటర్. ఇటీవలే సచిన్ టెండూల్కర్ పేరు కూడా అధ్యక్ష పదవికి వినిపించినప్పటికీ, ఆ వార్తలను ఆయన టీమ్ ఖండించింది. కానీ భజ్జీ మాత్రం ఈ వార్తలపై ఇంకా స్పందించలేదు. ఒకవేళ హర్భజన్సింగ్కే బీసీసీఐ అధ్యక్ష పదవి లభిస్తే.. ఈ బాధ్యతలు చేపట్టిన మూడో భారత క్రికెటర్గా నిలవనున్నాడు. ఇంతకుముందు భారత మాజీ క్రికెటర్లు సౌరవ్ గంగూలీ, రోజర్ బిన్నీ బీసీసీఐ బాస్గా పనిచేశారు. ఇక భారత్ తరపున 367 అంతర్జాతీయ మ్యాచ్లు ఆడిన హర్భజన్, అన్ని ఫార్మాట్లలో కలిపి 700కు పైగా వికెట్లు పడగొట్టాడు. భజ్జీ ప్రస్తుతం రాజ్యసభ సభ్యునిగా కొనసాగుతున్నాడు. 2022లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) తరపున నామనేట్ అయ్యారు.

# పాకిస్థాన్ పై ఐదుగురి అరంగేట్రం ఫిక్స్..

### క్యూలో 8 మంది టీమిండియా ఆటగాళ్లు..

### యువ ఆటగాళ్లకు చాలా ప్రత్యేకంగా మారనున్న మ్యాచ్



క్రికెట్ ప్రపంచంలో, భారత్, పాకిస్తాన్ మధ్య జరిగే మ్యాచ్ ఎల్లప్పుడూ ఉత్కంఠగా మారుతుంది. ఆసియా కప్ 2025లో, మళ్ళీ సెప్టెంబర్ 14న, ఈ రెండు జట్లు తలపడేందుక సిద్ధమయ్యాయి. ఈ టోర్నమెంట్లో ఇది టీమిండియాకు రెండవ మ్యాచ్ అవుతుంది. భారత జట్టు సూపర్–4 టికెట్ కోసం చూస్తోంది. రెండు జట్లు దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఒకదానికొకటి తలపడనున్నాయి. ఈ మ్యాచ్లో, టీం ఇండియాకు చెందిన కొంతమంది ఆటగాళ్ల ప్రత్యేక అరంగేట్రం చూడొచ్చు.

**పాకిస్తాన్‌పై 5 అరంగేట్రాలు ఖాయం..! :** ఈసారి భారత జట్టులో పాకిస్తాన్తో ఒక్క టీ20 అంతర్జాతీయ మ్యాచ్ కూడా ఆడని ఎనిమిది మంది ఆటగాళ్ళు ఉన్నారు. ఈ ఆటగాళ్లు శుభ్మాన్ గిల్, సంజు శాంసన్, జితేష్ శర్మ, రింకు సింగ్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా. ఇటువంటి పరిస్థితిలో, ఈసారి భారతదేశంలోని చాలా మంది ఆటగాళ్ళు పాకిస్తాన్తో మొదటిసారి టీ20 మ్యాచ్ ఆడబోతున్నారు. భారత జట్టు చివరి మ్యాచ్లో ప్లేయింగ్ ఎలెవన్తో ఆడితే, అప్పుడు ఐదుగురు ఆటగాళ్ళు పాకిస్తాన్తో టీ20 అరంగేట్రం చేయడం ఖాయం. యూఏఈతో ఆడుతున్న టీమిండియా ప్లేయింగ్ 11 లో, శుభ్మాన్ గిల్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సంజు శాంసన్, కుల్దీప్ యాదవ్ పాకిస్తాన్తో ఒక్క టీ20 మ్యాచ్ కూడా ఆడని ఐదుగురు ఆటగాళ్ళు. అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సంజు శాంసన్ పాకిస్తాన్తో ఏ అంతర్జాతీయ మ్యాచ్ ఆడలేదు. అయితే, శుభ్మాన్ గిల్, కుల్దీప్ యాదవ్ పాకిస్తాన్ జట్టుతో జరిగిన వన్డే మ్యాచ్లలో పాల్గొన్నారు.

**ఏడుగురు తేటగాళ్లకు పాక్తో తేడినే అనుభవం..** పాకిస్థాన్తో టీ20 మ్యాచ్లు ఆడిన టీమిండియా జట్టులో మొత్తం ఏడుగురు ఆటగాళ్లు ఉన్నారు. ఈ ఏడుగురు ఆటగాళ్లు సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, శివం దుబే, అర్ష్దీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి. వీరిలో, అర్ష్దీప్ సింగ్ మాత్రమే టీమిండియా చివరి మ్యాచ్లో ప్లేయింగ్ 11లో భాగం కాలేదు. ఇటువంటి పరిస్థితిలో, అతను ప్లేయింగ్ 11లోకి ప్రవేశిస్తాడా లేదా అనేది ఇప్పటికీ పెద్ద సస్పెన్స్.

suryachitramagazine@gmail.com

# సూర్య సినిమా

## 'ఓజీ' పని మొదలైంది



టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ ఓజీ రిలీజ్ కు రెడీ అవుతోంది. ముంబై బ్యాక్ డ్రాప్ లో గ్యాంగ్ స్టర్ డ్రామాగా రూపొందుతున్న ఆ సినిమాలో పవన్ పవర్ ఫుల్ రోల్ లో సందడి చేయనున్నారు. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ తో ఆయన పాత్ర అండ్ లుక్స్ పై వేరే లెవెల్ అంచనాలు నెలకొన్నాయి. దీంతో పవన్ కచ్చితంగా బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంటారని అటు అభిమానులు.. ఇటు సినీ ప్రియులు ఫిక్స్ అయ్యారు. ఓజీ మూవీ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే దసరా కానుకగా సెప్టెంబర్ 25వ తేదీన ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా సినిమా రిలీజ్ కానుంది. ఇప్పటికే మేకర్స్ షూటింగ్ ను పూర్తి చేసిన విషయం తెలిసిందే. హీరోల బనానా పోస్టర్లు ఫుల్ వైరల్ ఇప్పుడు పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ పూర్తి చేస్తున్నారు. రిలీజ్ కు ఇంకా కొన్ని రోజుల ఉండగా.. ఇప్పుడు కీలక అప్డేట్ బయటకు వచ్చింది. పవన్ కళ్యాణ్ తన రోల్ కు గాను డబ్బింగ్ వర్క్ స్టార్ట్ చేసినట్లు తెలుస్తోంది. తన పొలిటికల్ బిజీ షెడ్యూల్ లో కూడా తన వంతు కర్తవ్యంగా ఓజీ డబ్బింగ్ మొదలు పెట్టినట్లు సమాచారం. హైదరాబాద్ లోని ఓ స్టూడియోలో డబ్బింగ్ పనులు జరుగుతున్నట్లు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ప్రముఖ డబ్బింగ్ ఇంజనీర్ పప్పు పర్యవేక్షణలో పవన్ డబ్బింగ్ చెబుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో సినిమా రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న టైంలో ఆ విషయం న్యూస్ ఫ్యాన్స్ లో జోష్ నింపుతోంది. అయితే పవన్ కళ్యాణ్.. తన గత చిత్రం హరిహర వీరమల్లు డబ్బింగ్ ను నాలుగు గంటల్లో కంప్లీట్ చేశారని అప్పట్లో టాక్ వినిపించింది. ఓజీ షూటింగ్ చేసి వచ్చి, అర్ధరాత్రి రెండు గంటల వరకు ఏకధాటిగా డబ్బింగ్ చెప్పినట్లు సమాచారం. ఇప్పుడు కూడా పొలిటికల్ బిజీ ఉండటంతో తొందరగా కంప్లీట్ చేయనున్నారని వినికిడి. ఇక ఓజీ విషయానికొస్తే.. పవన్ సరసన యంగ్ బ్యూటీ ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్ గా నటిస్తున్నారు. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ విలన్ గా కనిపించనున్నారు. శ్రియా రెడ్డి, అర్జున్ దాస్, సిరి లెళ్ల తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.

## నాగ చైతన్య చేతుల మీదుగా 'బ్యూటీ' ట్రైలర్

ఓ మంచి ప్రేమ కథను, అంతకు మించిన కుటుంబ విలువలు, ఫాదర్ డాటర్ రిలేషన్, ఎమోషనల్ కంటెంట్‌తో వస్తున్న చిత్రం 'బ్యూటీ'. జీ స్టూడియోస్, మారుతీ టీం ప్రొడక్ట్స్, వానర సెల్యూలాయిడ్ సంయుక్తంగా 'బ్యూటీ' సినిమాని నిర్మించారు. అలాంటి 'బ్యూటీ' చిత్రం నుంచి ఇప్పటికే వదిలిన గ్లింప్స్, మోషన్ పోస్టర్, పాటలు, టీజర్ ఇలా అన్నీ హైలెట్ అయ్యాయి. సెప్టెంబర్ 19న మూవీని విడుదల చేస్తున్న క్రమంలో తాజాగా ట్రైలర్ విడుదల చేసి అంచనాలు పెంచేశారు. అంకిత్ కొయ్య, నీలఖి జంటగా నటించిన ఈ మూవీని విజయ్ పాల్ రెడ్డి అడిదల, ఉమేష్ కుమార్ భన్సల్ నిర్మించారు. ఇక ఈ సినిమాకు 'గీతా సుబ్రమణ్యం', 'హలో వరల్డ్', 'భలే ఉన్నాడే' ఫేమ్ జె.ఎస్.ఎస్. వర్ధన్ మాటలు, దర్శకత్వ బాధ్యతల్ని నిర్వ హించారు. ఈ సినిమాకు కథ, స్క్రీన్‌ప్లేని ఆర్.వి. సుబ్రహ్మణ్యం అందించారు. విడుదల తేదీ దగ్గర పడుతున్న సందర్భంగా యువ సామ్రాట్ నాగచైతన్య తాజాగా బ్యూటీ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ట్రైలర్ విడుదల చేసిన అనంతరం చిత్ర యూనిట్‌కి ఆల్ ది బెస్ట్ తెలిపారు. నాగ చైతన్య రిలీజ్ చేసిన ట్రైలర్ ప్రస్తుతం ప్రేక్షకుల మనసుని హత్తుకుంటుంది. 'ఎప్పుడైనా నేను నిన్ను కొప్పడితే నన్ను అలా వదిలి పెట్టి వెళ్ళకు'.., 'నిన్ను వదిలేసి వెళ్ళడం అంటే.. నా ఊపిరి వదిలేయడమే కన్నా' అంటూ హీరో హీరోయిన్లు చెప్పే డైలాగ్‌తో ట్రైలర్ ఓపెన్ చేశారు. స్కూటీ కొనిస్తాను అని తండ్రి మాట ఇవ్వడం, మిడిల్ క్లాస్ ఫాదర్ ఎమోషన్స్, 'క్యాబ్ డ్రైవర్ అయితే క్యాబ్ డ్రైవర్ లా ఉండాలి గానీ కలెక్టర్ లా ప్రామిస్ చేయొద్దు' అనే డైలాగ్ ప్రతీ ఒక్కరిని కదిలించేలా ఉంది.



## సెప్టెంబర్ 19 న

## ఇలాంటి సినిమా మీరెప్పుడు చూసుండరు

రాజ్యశ్రీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న తాజా చిత్రం 'ఇలాంటి సినిమా మీరెప్పుడు చూసుండరు'. తెలుగులోనే కాదు ప్రపంచ సినిమా చరిత్రలోనే ఎవరు చేయని విధంగా ఒకే షాట్లో సినిమా మొత్తాన్ని తెరకెక్కించి అందరిని ఆశ్చర్యశకితులను చేశారు ప్రొడ్యూసర్, డైరెక్టర్, హీరో సూపర్ రాజా. సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా హీరో సూపర్ రాజా మాట్లాడుతూ.. క్రియేటివిటీనే బ్యాగ్రౌండ్, కసినే బలం ఈ రెండు ఆయుధాలతో సినిమా పరిశ్రమలో అద్భుతాలు చేయొచ్చు అంటున్నారు. గివ్ అప్ చేయకుండా ప్రయత్నిస్తే ఒక మనిషి ఏం చేయగలడో సెప్టెంబర్ 19న థియేటర్లో చూస్తారు అన్నారు. సినిమా ఇంత అద్భుతంగా రావడానికి కారణం తన పేరెంట్స్ అని చెప్పారు. అలాగే ట్రైలర్ కు మంచి రెస్పాన్స్ వచ్చిందని తెలిపారు. ఎన్నో రోజులు చీకట్లో ఉండి వెలుగు కోసం ప్రయత్నం చేశాను. ఈ ప్రయత్నం ఎంతో మంది జీవితాల్లో వెలుగు నింపుతుందని చెప్పారు. తనను నమ్మి డబ్బులు పెట్టిన తన పేరెంట్స్ అండ్ అన్నయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఆయను నమ్మి నటించిన నటీనటులకు, డిస్ట్రిబ్యూట్ చేస్తున్న మైత్రి వాళ్లకు, ఈవెంట్ చీఫ్ గెస్ట్ గా వచ్చిన అభిమానులకు స్పెషల్ థ్యాంక్స్ చెప్పారు. ఈ సినిమాలో నటించడం చాలా స్పెషల్ ఫీల్ అవుతు న్నట్లు హీరోయిన్ చందన పాలంకి తెలిపారు. మొదట సినిమా గురించి చెప్పినప్పుడు ఒకే షాట్‌లో ఎలా తీస్తారు అనే భయం ఉండేది కానీ తరువాత సూపర్ రాజా కాన్ఫిడెన్స్ చూసిన తరువాత ఆ భయం పోయిందని, కేవలం సూపర్ రాజాను నమ్మి తన పాత్ర చేసినట్లు చెప్పారు. అలాగే సూపర్ రాజా చాలా స్పాంటేనియస్ యాక్టర్ అని చెప్పారు. ఈ సినిమా కచ్చితంగా ప్రేక్షకులకు నచ్చుతుందని సెప్టెంబర్ 19న థియేటర్లో అందరూ చూడాలని చెప్పారు.



# దసరాకి చిరు బాలయ్య ప్లాన్స్



దసరా వస్తుంది అంటే సినిమాల పండగ అన్నట్లే. ఐతే రిలీజ్ అయ్యే సినిమాలతో పాటు కొత్త సినిమాల అనౌన్స్ మెంట్ కూడా ఫ్యాన్స్ కి కొత్త ఉత్సాహం ఇస్తుంది. దసరా రోజు రెండు క్రేజీ కాంబినేషన్ సినిమాలు ప్రకటన వస్తుందని తెలుస్తుంది. అందులో ఒకటి మెగాస్టార్ చిరంజీవి, బాబీ కాంబినేషన్ కాగా.. మరొకటి నట సింహం బాలకృష్ణ గోపీచంద్ మలినేని కాంబినేషన్. ఆల్రెడీ రెండేళ్ల క్రితం ఈ రెండు కాంబినేషన్స్ లో సినిమాలు వచ్చాయి. అభిమాన హీరోని డైరెక్ట్ చేసే ఛాన్స్.. %ాశ్రీంశీ =ముుం – ా+%: పవన్ పని మొదలైంది! చిరంజీవితో బాబీ వాల్తేరు వీరయ్య సినిమా చేశాడు. గోపీచంద్ మలినేని బాలయ్యతో వీర సింహా రెడ్డి చేశాడు. ఈ రెండు సినిమాలు 2023 సంక్రాంతికి పోటీ పడ్డాయి. రెండు సినిమాలు ఫ్యాన్స్ ని సాటిస్ఫై చేశాయి. ముఖ్యంగా అభిమాన హీరోని డైరెక్ట్ చేసే ఛాన్స్ రావడంతో బాబీ, గోపీచంద్ మలినేని ఇద్దరు కూడా ఎగ్జైట్ అయ్యారు. అందుకే ఆ స్టార్స్ మీద ఉన్న ప్రేమను సినిమా రూపంలో చూపించారు. ఐతే చిరుతో బాబీ, బాలయ్యతో గోపీచంద్ రెండోసారి కలిసి చేస్తున్న సినిమాలు నెక్స్ట్ లెవెల్ ప్లాన్ తో వస్తున్నారట. వీర సింహా రెడ్డితో బాలయ్యని పర్ఫెక్ట్ గా హ్యాండిల్ చేసిన గోపీచంద్ జాట్ తర్వాత చేస్తున్న సినిమా కాబట్టి నేషనల్ లెవెల్ లో సినిమా ఉండేలా చూస్తున్నారట. %ాశ్రీంశీ =ముం% – సోషల్ మీడియాలో నయా ట్రెండ్.. హీరోల బనానా పోస్టర్లు ఫుల్ వైరల్ సీరియస్ యాక్షన్ మూవీగా.. ఇక చిరంజీవి బాబీ కాంబో లో వాల్తేరు వీరయ్య రాగా ఈసారి ఒక సీరియస్ యాక్షన్ మూవీగా ఈ కాంబినేషన్ సినిమా వస్తుంది. ఆల్రెడీ మొన్న చిరంజీవి బర్త్ డే రోజు ఒక మాస్ పోస్టర్ తో ఈ కాంబో అనౌన్స్ మెంట్ జరిగింది. ఐతే దసరాకి ఈ రెండు సినిమాల అనౌన్స్ మెంట్ కుదిరితే పూజా కార్యక్రమాలు కూడా ఉంటాయని తెలుస్తుంది. ప్రస్తుతం బాలయ్య అఖండ 2 పనుల్లో ఉన్నాడు. ఆ సినిమా డిసెంబర్ రిలీజ్ ఉంటుందని టాక్. మరోపక్క చిరంజీవి అనిల్ రావిపూడితో చేస్తున్న మన శంకర ప్రసాద్ ని పూర్తి చేయాలని చూస్తున్నారు. ఆ సినిమా 2026 సంక్రాంతికి వస్తుంది. సో ఈ రెండు కాంబినేషన్ మూవీస్ ఫ్యాన్స్ కి మంచి మాస్ ట్రీట్ ఇస్తాయని చెప్పొచ్చు. చిరంజీవి బాబీతో పాటు శ్రీకాంత్ ఓదెలతో ఒక సినిమా ప్లాన్ చేశాడు. ది ప్యారడైజ్ సినిమా పూర్తైన తర్వాత చిరు సినిమా సెట్స్ మీదకు తీసుకెళ్లాలని చూస్తున్నాడు శ్రీకాంత్.

## ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటిసారిగా భారీ ఎత్తున ఇళయరాజా మ్యూజికల్ లైవ్ కన్సర్ట్

ఇస్త్రైని ఇళయరాజా సంగీత విభావరి (లైవ్ కన్సర్ట్) పెద్ద ఎత్తున మొదటిసారి ఆంధ్రప్రదేశ్ లో జరగనుంది. విజయవాడ ఎంజి రోడ్ లోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నవంబర్ 8వ తేదీ శనివారం నాడు కనీవినీ ఎరుగని రీతిలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. విజయవాడలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ట్రెండ్ సెట్టర్స్ లైవ్ సుధాకర్ ఈ లైవ్ కన్సర్ట్ ను నిర్వహిస్తున్నారు. ఈ సంగీత కచ్చేరికి సంబంధించిన పోస్టర్ ను ఇస్త్రైని ఇళయరాజా తో పాటు, ఏపీ ఇండస్ట్రీస్ మినిస్టర్ టీజీ భరత్ విడుదల చేశారు. ఈవెంట్ కు సంబంధించిన టికెట్లను




ఇప్పటికే బుక్ మై షో లో పొందుపరచగా మంచి రెస్పాన్స్ దక్కుతోంది. అత్యంత వేగంగా టికెట్లు అమ్ముడు అవుతున్నాయి. ఇంకా లిమిటెడ్ టికెట్స్ మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటివరకు కనీ విని ఎరుగని రీతిలో ఈ సంగీత విభావరి కార్యక్రమం కోసం గట్టి భద్రత, సకల సౌకర్యాలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లుగా నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ట్రెండ్ సెట్టర్స్ సుధాకర్ గారు మాట్లాడుతూ.. "సినీ సంగీతానికి జీవనాడిగా ఉన్న ఇళయరాజా గారితో కలిసి ఈ సంగీత విభావరి కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది. ఇళయరాజా గారు మొదటిసారి ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహిస్తున్న లైవ్ కన్సర్ట్ కావడంతో విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో భారీ ఎత్తున సన్నాహాలు చేస్తున్నాం. ఈ ఈవెంట్ కు సంబంధించిన టికెట్లను బుక్ మై షో యాప్ ద్వారా బుక్ చేసుకోవచ్చు. 80 మంది సభ్యుల బృందంతో ఇళయరాజా గారు ఈ లైవ్ కన్సర్ట్ కు హాజరవుతున్నారు. ఏపీలో ఇలాంటి మ్యూజికల్ కన్సర్ట్ ను ఇంత లార్జ్ స్కేల్ లో నిర్వహించడం ఇదే మొదటిసారి" అని చెప్పారు. ఈ ట్రైలర్ లోని డైలాగ్స్, హీరో హీరోయిన్ల లవ్ ట్రాక్, ఫాదర్ డాటర్ ఎమోషన్, మిడిల్ క్లాస్ కష్టాలు ఇలా అన్నీ కూడా ఆకట్టుకున్నాయి. ఇక మ్యూజిక్, ఆర్ ఆర్, విజువల్స్ అయితే టాప్ నాచ్ గా ఉన్నాయి. ఈ చిత్రంలో అంకిత్ కొయ్య, నీలఖి, నరేష్, వాసుకి, నంద గోపాల్, సోనియా చౌదరి, నితిన్ ప్రసన్న, మురళీ గౌడ్, ప్రసాద్ బెహరా వంటి వారు నటించారు.

## రిషబ్ శెట్టి కాంతార చాప్టర్ 1 సాంగ్ రికార్డ్

డైరెక్టర్-హీరో రిషబ్ శెట్టి కాంతారా చాప్టర్ 1 మ్యూజిక్ ఆల్బమ్ కోసం నేషనల్ అవార్డ్ విన్నర్ యాక్టర్ సింగర్ దిల్జిత్ దోసాంజ్ చేతులు కలిపారు. ఈ సందర్భంగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్టర్ షేర్ చేశారు. "బిగ్ బ్రదర్ రిషబ్ శెట్టి %-% మాస్టర్ పీస్ కాంతారను రూపొందించినందుకు సెల్యూట్. ఈ సినిమాతో నాకు వ్యక్తిగత అనుబంధం



వుంది. వరాహ రూపం పాట థియేటర్లలో చూసినప్పుడు, ఆనందంతో ఏడ్చాను. అజనీష్ లోకనాథ్‌కు కృతజ్ఞతలు. ఒక రోజులోనే తన నుంచి చాలా నేర్చుకున్నాను. దిల్జిత్ దోసాంజ్, రిషబ్ శెట్టి పవర్ ఫుల్ కొలాబరేషన్, హొంబాలే ఫిల్మ్స్ నిర్మించిన మోస్ట్ ఎవైటెడ్ కాంతారా చాప్టర్ 1పై అంచనాలు మరింతగా పెంచింది. కాంతారా చాప్టర్ 1 విజువల్ విజువల్ వండర్ గా ఉండబోతోంది. సినిమాటోగ్రఫీని అర్వింద్ ఎస్. కశ్యప్ అందిస్తుండగా, ఫస్ట్ పార్ట్ లో ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసిన బి. అజనీష్ లోక్నాథ్ మ్యూజిక్ ఇస్తున్నారు. హొంబాలే ఫిలిమ్స్ విజయ్ కిరగందూర్ నెక్స్ట్ లెవల్ లో నిర్మిస్తున్నారు. కాంతారా చాప్టర్ 1 కన్నడతో పాటు తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్ లో అక్టోబర్ 2, 2025న గ్రాండ్ గా రిలీజ్ కానుంది.



## "అపర అన్నపూర్ణ డొక్కా సీతమ్మ"

## బయోపిక్ టైటిల్ హక్కులు మాకే సొంతం

అపర అన్నపూర్ణ డొక్కా సీతమ్మ బయోపిక్ టైటిల్ తో వీఎన్ఆర్ ఫిలింస్ సంస్థ సినిమాను నిర్మిస్తోంది. ఈ సినిమా త్వరలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించుకోనుంది. ప్రస్తుతం నటీనటులు, సాంకేతిక నిపుణుల ఎంపిక జరుగుతోంది. అపర అన్నపూర్ణ డొక్కా సీతమ్మ బయోపిక్ చిత్రానికి ఎ.ఆర్.బి. నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అప్పర్ల రాజుబాబు దర్శకత్వం వహిస్తున్నారు. అపర అన్నపూర్ణ డొక్కా సీతమ్మ బయోపిక్ టైటిల్ హక్కులు తమకే సొంతమని, ఈ టైటిల్‌ను ఫిలింఛాంబర్‌లో రిజిస్టర్ చేయించామని వీఎన్ ఆర్ ఫిలింస్ వెల్లడించింది. అయితే ఎలాంటి టైటిల్ రిజిస్ట్రేషన్ లేకుండా ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ టైటిల్ తో ఉషారాణి మూవీస్ బ్యానర్ లో వల్లూరి రాంబాబు నిర్మాతగా, రవి నారాయణ్ దర్శకుడిగా సినిమా రూపొందిస్తున్నారు. ఈ విషయంపై వీఎన్ఆర్ ఫిలింస్ స్పందిస్తూ - అపర అన్నపూర్ణ డొక్కా సీతమ్మ బయోపిక్ టైటిల్ ను మేము ఫిలింఛాంబర్ లో రిజిస్టర్ చేయించాం. అయితే ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ టైటిల్ తో ఉషారాణి మూవీస్ సినిమా రూపొందిస్తోంది. ఈ చిత్ర దర్శకుడు రవి నారాయణ్ మమ్మల్ని గతేడాది టైటిల్ ఇవ్వమని అడిగారు. మేము సినిమా చేస్తున్నాం కాబట్టి టైటిల్ ఇవ్వడం కుదరదు అని తేల్చిచెప్పాం. అయినా కూడా మా అనుమతి లేకుండానే ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ టైటిల్ తో సినిమా షూటింగ్ చేస్తున్నారు. మాకు చెందిన టైటిల్ తో మరో దర్శక నిర్మాత సినిమా రూపొందించినా చట్టపరంగా క్రిమినల్ చర్యలు తీసుకుంటాం. ఉషారాణి మూవీస్ పై చర్యలకు ఉపక్రమిస్తున్నాం. అని తెలిపింది.



ప్రగ్యా నగరా

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044